వాకిలి
గత వారం కొత్త పుస్తకాలపై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం
fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

11-9-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 221 పేజీలు: 10+4 వెల: 6.50

భారత్, చైనాపై 100% సుంకాలు వేయండి: ట్రంప్
ఫ్రాన్స్‌లో వెల్లువెత్తిన నిరసనలు
5

# సంక్షేమం సూపర్‌హిట్



## 14 నెలల్లో హామీలన్నీ నెరవేర్చాం

### 'సూపర్ సిక్స్'ను అవహేళన చేసేవారికి జవాబు చెప్పాం

ప్రజా దీవెనతో భేషుగ్గా కూటమి పాలన

దసరా గిఫ్ట్‌గా పన్నులు తగ్గించిన ప్రధాని

'ఆటో మిత్ర' కింద రూ. 15 వేలు సాయం

**అనంతపురం 'సూపర్‌సిక్స్' సభలో సిఎం చంద్రబాబు**

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 14 నెలల కాలంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాం. కూటమి పాలనలో సంక్షేమం సూపర్‌హిట్ అని, అభివృద్ధి సూపర్‌హిట్ అని మేము ప్రజల కోసమే పని చేస్తున్నామని, అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ప్రజల సహకారం ఇంకా అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభిప్రాయ పడ్డారు. వైకుంఠపాలి వద్దని కంటిన్యూటీ గౌర్నమెంట్‌తో ఆంధ్రప్రదేశ్‌ను అన్నింటా సూపర్‌హిట్ చేద్దామని, దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా చేస్తామని, గత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేనలు కలిసి పోటీ చేశామని, అందరూ కలిసి కట్టుగా రాష్ట్రం కోసం పని చేస్తున్నామని, ప్రజల దీవెనతో ఈ హిట్ కాంబినేషన్ ముందుకు కొనసాగుతుందని రా ష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అనంతపురం శివారులో లక్షలాది మందితో బుధవారం సాయంత్రం జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం చంద్రబాబునాయుడు ప్రజలను ఉద్దేశించి దాదాపు గంటసేపు ప్రసంగించారు. సభలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఇతర కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభలో సీఎం చంద్రబాబునాయుడు >>2

అనంతపురం సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

### ప్రతి పక్ష హోదా లేకపోయినా.. అసెంబ్లీకి వెళ్లాలని ప్రజలు చెప్పాలి

మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని సిఎం సూచన

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి సవాల్ విసిరారు. >>2




కఠ్మాండులో ఆందోళనకారులను అడ్డుకొంటున్న పోలీసులు

## నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వం



### చీఫ్‌గా మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి

**ఇంకా ఆగని హింసాకాండ.. సైన్యం ఆధీనంలోకి నేపాల్**

**ఖాట్మండు, సెప్టెంబరు 10:** నేపాల్‌లో జనరేషన్ జెడ్ విధ్వంసం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో సోషల్ మీడియా ద్వారా ఉద్యమ్యాన్ని ఉసిగొల్పుతున్న ఆ జెన్ జెడ్ గ్రూపుకు చెందిన నేతలు తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌ను ప్రకటించారు. తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి పేరును ప్రకటించారు. ప్రభుత్వాన్ని నడిపేందుకు ఆమెకు పగ్గాలు ఇవ్వాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న జనరేషన్ జెడ్ తాజాగా ఈ ప్రతిపాదన చేసింది. ప్రస్తుతం నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియా బ్యాన్‌ను వ్యతిరేకిస్తూ జెన్ జెడ్ భారీ ఉద్యమాన్ని చేపట్టింది. జెన్ జెడ్‌లో 13 ఏళ్ల నుంచి 28 ఏళ్ల మధ్య ఉన్న యువత పాల్గొన్నది. అయితే తాము చేపట్టిన ఉద్యమాన్ని కొందరు అవకాశవాదులు తప్పుదారి పట్టించినట్లు జెన్ జెడ్ ఆరోపిస్తున్నది. ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా చేసిన తర్వాత పరిస్థితులు మరీ అదుపు తప్పాయి. అధ్యక్ష కార్యాలయాన్ని, పార్లమెంట్ బిల్డింగ్‌ను, సుప్రీంకోర్టు బిల్డింగ్‌ను నిరసనకారులు దగ్ధం చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నేపాల్ ఆర్మీ దేశాన్ని ఆధీనంలోకి తీసుకున్నది. బుధవారం >>2



అనంతపురం సభలో ప్రసంగిస్తున్న డి. సిఎం పవన్

## రాష్ట్రాభివృద్ధికే 'సూపర్‌సిక్స్'

ఆర్థిక ఇబ్బందులు అధిగమించి పథకాల అమలు: డి. సిఎం పవన్

**అనంతపురం, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి కోసమే సూపర్‌సిక్స్ పథకాలను రూపొందించి ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు బుధవారం అనంతపురం నగరంలోని బైపాస్ వద్ద ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో కలసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల సీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ అది కరవు సీజన్ అని దానిని రూపు మాపే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన యువత ఉద్యోగ అన్వేషణ నిమిత్తం ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్న దౌర్భాగ్య పరిస్థితుల నుండి బయటపడాలని దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామికరణ జరిగే లాగా ప్రణాళికల రూపొందిస్తున్నామని తెలిపారు. పార్టీలు వేరైనా, ప్రజలశ్రేయస్సును దృష్టిలో >>2

## నేపాల్ నుంచి తెలుగువారు వెనక్కి


### వారి సమాచారం సేకరణ, భద్రతపై అధికారులకు మంత్రి లోకేష్ దిశానిర్దేశం

అక్కడివారితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పిన మంత్రి

రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువస్తామని భరోసా

నేపాల్ నుంచి బీహార్ మీదుగా 22 మంది ప్రయాణం

**కఠ్మాండు నుంచి విజయవాడ, విశాఖకు ప్రత్యేక విమానాల్లో తరలింపు**



నేపాల్‌లోని తెలుగువారితో విడియో కాల్ మాట్లాడుతున్న మంత్రి లోకేష్



కఠ్మాండు నుంచి బీహార్ మీదుగా ప్రత్యేక బస్సులో వస్తున్న 22 మంది తెలుగువారు

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకరావడమే ఏకైక అజెండా అని,విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. ఈ మేరకు అధికారులు సమన్వయంతో వ్యవహరించి అవసరమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి లోకేష్ ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడి వారిలో భరోసా నింపారు. నేపాల్‌లో చిక్కుకున్న వారిని తిరిగి స్వస్థలానికి తీసుకు వచ్చేందుకు ఏపీ మంత్రి నారా లోకేశ్ అనంతపురం పర్యటన రద్దు చేసుకున్నారు.నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడం పై మంత్రి దృష్టి సారించారు.అనంతపురంలో నేడు నిర్వహించనున్న"సూపర్‌సిక్స్ సూపర్‌హిట్" సభకు ఆయన హాజరుకావాల్సి ఉంది.అయితే లోకేష్ తన పర్యటన రద్దు చేసుకున్నారు. హుటాహుటిన మంత్రి నారాలోకేశ్ సచివాలయానికి చేరుకున్నారు.. అక్కడ రియల్‌టైమ్ గవర్నెన్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్‌రూమ్‌లో సంబంధిత అధికారులతో ఆయన సమన్వయం >>2

## రాధాకృష్ణన్ రేపు పదవీ ప్రమాణం

**రాష్ట్రపతి భవన్‌లో వేడుక**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత ఉప రాష్ట్ర పతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయన ఈ నెల 12న ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నది. రాధాకృష్ణన్‌తో శుక్రవారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయిస్తారని అధికారులు తెలిపారు. పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో జరుగుతుందని పేర్కొన్నారు.



మంగళవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి అయిన రాధాకృష్ణన్ ఇండి కూటమి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. జులై 21న జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉప రాష్ట్రపతికి రాజీనామా చేసిన విషయం తెలి సిందే. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరా ష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతి పక్ష ఇండి కూటమి అభ్యర్థిగా >>2

## శాస్త్రవిజ్ఞానంతో వికసిత్ భారత్

**డా.నాయుడమ్మ పురస్కారం ముద్దిరాల నాగరాజుకు ప్రదానం చేసిన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**సైన్స్‌ను గ్రామాలకు తీసుకువెళ్లిన నాయుడమ్మ అంటూ ప్రశంస**




బుధవారం తెనాలిలో నాయుడమ్మ పురస్కారాన్ని మద్దిరాల నాగరాజుకు ప్రదానం చేస్తున్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 10:** శాస్త్రవిజ్ఞానం ప్రజల పురోభివృద్ధికి తోడ్పడేందుకు డా.యలవర్తి నాయుడమ్మ తపించారనీ, ఆదిశగా జీవితకాలం పనిచేసి ఎన్నో విజయాలను సాధించారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. బుధవారం తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం లో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు యడ్లపాటి రఘునాథబాబు, జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి డాక్టర్ స్వర్ణ వి.కాంత్ పాల్గొన్నారు. సభలో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాలకు ప్రదానం చేశారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞానాన్ని గ్రామీణులకు చేరువచేసిన ప్రజల శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ అవార్డును ఆర్థికరంగంలో పీపుల్స్ అడ్మినిస్ట్రేటర్‌గా >>2

## అపజయాలే విజయాలా?

**'సూపర్ సిక్స్' విజయోత్సవాలను ఎద్దేవా చేసిన మాజీ సిఎం జగన్**

### ప్రభుత్వం యధేచ్ఛగా అప్పులు చేస్తోంది..

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అడ్డుకుంటాం

రైతులను రోడ్డునపడేస్తే సహించం: జగన్



**విజయవాడ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. అపజయాలను విజయాలుగా చెప్పుకుంటూ సూపర్‌హిట్ అంటూ సంబరాలు చేసుకోవడం చోద్యంగా ఉందన్నారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా?" అని వైఎస్.జగన్ ప్రశ్నించారు. బుధవారం వైసిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో జగన్ మాట్లాడుతూ తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా.. ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికి ? అని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్‌మార్కెట్‌లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే >>2



పాట్నాలో బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉపాధ్యాయ నియామక పరీక్ష ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆందోళన చేస్తున్న అభ్యర్థులు

# అసెంబ్లీకి వెళ్లాలని ప్రజలు చెప్పాలి

>> మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం చంద్రబాబునాయుడు వైఎస్.జగన్‌కు, ఆ పార్టీ ఎమ్మెల్యేలను డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల వ్యవహారంపై వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలో బుధవారం ఉదయం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో అనంతపురం వేదికగా బుధవారం మధ్యాహ్నం సూపర్ సిక్స్-సూపర్‌హిట్ విజయోత్సవ సభ అనంతపురంలో జరిగింది. ఆ సభ వేదికపై నుంచి సీఎం చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వంలో తీసుకునే చర్యలను వివరిస్తూనే వైసిపి పాలన గురించి, పరోక్షంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురించి సీఎం చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పించారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉనికే కోల్పోతోందని, ఫేక్ ప్రచారాలకు, ఫేక్ రాజకీయాలకు దిగుతోందని వైసిపి ఆఫీసులు మూసేసి సోషియల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకుంటోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలని మేం కాదని, మీ రందరూ ఆ నాయకునికి బుద్ధి చెప్పండంటూ జనాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు వెల్లడించారు. వైసిపి నేతలకు అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ము ఉందా అని ఇలాంటి వారు రాజకీయాలకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి వారు అసెంబ్లీకి రాకుండా రప్పా..రప్పా అంటూ రంకెలు వేస్తున్నారని, ఇక్కడ ఉన్నది సిబిఎన్, పవన్‌కళ్యాణ్ అని మీ బెదిరింపులకు భయపడమని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఒంటిమిట్ట, పులివెందులలో జరిగిన ఉప ఎన్నికల్లో మీ బెండు తీశారని, హింస రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు.

**ఎమ్మెల్యేలకు క్లాస్ పీకిన సీఎం చంద్రబాబు**

అనంతపురంలో బుధవారం మధ్యాహ్నం అశేష జనవాహిని మధ్య లక్షలాది మంది కార్యకర్తలు, నాయకులు సమక్షంలో సీఎం చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో టీడీపీ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేస్తూ క్లాస్ పీకారు. 47 ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉన్నా.. సీఎంగా నాలుగోసారి పని చేస్తున్నా, నా దృష్టిలో సీఎం అంటే చీఫ్‌మినిస్టర్ కాదు, కామన్ మ్యాన్ అంటూ సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నేనే కామన్ మ్యాన్..మా ఎమ్మెల్యేలు కూడా కామన్ మ్యాన్‌గా ఉండాలి దర్జాలు పనికి రావు, ఆర్భాటాలు పనికిరావు, ఇష్టాను సారంగా వ్యవహరిస్తే కుదరదు అంటూ సీఎం చంద్రబాబునాయుడు ఓ రకంగా ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చినట్లు అయింది. కూటమి ప్రభుత్వంలో నేను, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాధవ్ ఓ కమిట్‌మెంట్‌తో ముందుకెళ్తున్నాం, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నేతలు ఇలా అందరితోనూ మేము ముగ్గురు మాట్లాడుతున్నాం. ఎన్నికల కంటే మనపరపతి పెరిగిందని, ఇది శాశ్వితంగా ఉండాలని కోరుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎంఎ పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# అపజయాలే విజయాలా?

>> కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ.. పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ ? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా ? అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్.జగన్ ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా ? అని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబుకు ఉన్న నైపుణ్యం. కళ్లార్పకుండా పచ్చి అబద్ధాలు చెప్పడమన్నారు.అది ఆయనకు మాత్రమే తెలుసు. ఒకవైపు పథకాల అమలు లేదు. మరోవైపు మోసం. అయినా సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అంటూ వేడుక. ఇది అట్టర్‌ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతంగా విజయోత్సవం చేసినట్లు ఉంది. 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఇచ్చావా?. ఆడబిడ్డ నిధి కింద రెండేళ్లకు రూ.36 వేలు బాకీ. ఈరోజు అనంతపురంలో సూపర్‌హిట్ పేరుతో సభ పెట్టావు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం లేదా నెలకు రూ.3 వేల చొప్పున ఏడాదికి రూ.36 వేలు. రెండేళ్లకు రూ.72 వేలు బాకీ.అవి ఇవ్వనప్పుడు మోసం కాదా? అది నీ సూపర్‌సిక్స్ హామీ కాదా? 50 ఏళ్లకే పెన్షన్ నెలకు రూ.4 వేలు. ఏడాదికి రూ.48 వేలు. రెండేళ్లకు రూ.96 వేలు బాకీ. ఇది మోసం కాదా? పెన్షన్ల సంఖ్య గత ఏడాది మార్చి నాటికి 66,34,742 ఉంటే, ఈనెలలో మీరు ఇచ్చిన పెన్షన్లు 61,92,864. అంటే దాదాపు 5 లక్షలు కోత. ఇది మోసం కాదా? రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి పోవాలన్నా మహిళలకు ఫ్రీ అన్నావు. కానీ పరిమిత బస్సుల్లోనే అనుమతి. ఇది మోసం కాదా? ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ అన్నావు. కానీ గత ఏడాది ఒక్కటే ఇచ్చావు. ఈ ఏడాది ఒక్కటి కూడా లేదు. అంటే 6 సిలిండర్లకు గానూ, కేవలం ఒక్కటే ఇవ్వడం మోసం కాదా? పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు అన్నదాత సుఖీభవ కింద ఇస్తానన్నావు. అలా రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇవ్వడం మోసం కాదా? తల్లికి వందనం కింద రెండేళ్లకు రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా, 30 లక్షల మందికి ఎగ్గొట్టి కేవలం రూ.13 వేలు మాత్రమే, ఇంకా చాలా మందికి రూ.8 వేలు మాత్రమే ఇవ్వడం మోసం కాదా? గత ప్రభుత్వంలో అమలైన పథకాలు రద్దు చేయడం మోసం కాదా? చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, తోడు, చేదోడు, ఉచిత పంటల బీమా, విద్యాదీవెన, వసతిదీవెన, పిల్లలకు ట్యాబ్‌లు రద్దు చేశావు. ఇది మోసం కాదా? చంద్రబాబు చెప్పిన అబద్ధాలు, ఆయన చేసిన మోసంతో ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. ఆయన సూపర్‌హిట్ పేరుతో బలవంతపు వేడుకలు. ఇది దారుణం,ఒక్కటే అడుగుతున్నాను. 15 నెలల్లో దాదాపు రూ.2 లక్షల కోట్ల అప్పు చేశారు. ఎవరి జేబులోకి పోతోంది ఆ మొత్తం. ఇది రాష్ట్ర చరిత్రలోనే లేదు. రాష్ట్రం విభజించిన రోజు, మొత్తం అప్పులు కలిపి రూ.140,717 కోట్లు ఉంటే ఆయన దిగిపోయేనాటికి రూ,3,90,247. అంటే 22.63 శాతం సీఏజీఆర్. అది మా హయాంలో అది 13.57 శాతం మాత్రమే. ఇక మా ప్రభుత్వ హయాంలో అప్పు రూ.3,90,247 కోట్ల నుంచి రూ.7,21,918 కోట్లకు పెరిగింది. అంటే మా ప్రభుత్వం 5 ఏళ్లలో చేసిన మొత్తం అప్పు రూ.3,32,671 కోట్లు కాగా, చంద్రబాబు కేవలం 15 నెలల్లో చేసిన అప్పు ఏకంగా రూ.1,91,361 కోట్లు. మేము 5 ఏళ్లలో చేసిన అప్పులో57.5% ఈ15 నెలల్లోనే చేశారు.

# రాష్ట్రాభివృద్ధికే 'సూపర్ సిక్స్'

>> ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో గత ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని దీనిని ప్రతిపక్షాలు ప్రజలకు తప్పుగా చూపుతోందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని,అలాగే1005 కోట్లతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అని ప్రకటించారు.రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని పునరుద్ఘాటించారు. యువత అత్యుత్సాహం......పవన్ కళ్యాణ్ ప్రసంగం ప్రారంభించడానికి సన్నద్ధం అవుతుండగా జనసేన పార్టీకి చెందిన యువకులు అత్యుత్సాహం ప్రదర్శించి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బారికేట్ స్తంభాలపై ఎక్కి జెండా ప్రదర్శిస్తుండడం గమనించి సున్నితంగా మందలించారు. సభ కు హాజరైన ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రాధాకృష్ణన్ రేపు పదవీ ప్రమాణం

>> సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి.

## వారం - వర్జ్యం

11-09-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
చవితి మ.12.46
అశ్వని మ.1.58
వర్జ్యం : రా.10.47-12.15
దు.ఉ.10.02-10.51, 2)మ.2.57-మ.3.46
శుభసమయం: ఉ.7.30-8.15-సా.6.30-7.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** జాయింట్ ఖాతాలు, ఆర్థిక వినియోగ విషయాలలో శ్రద్ధ వహించండి.

**వృషభం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మిథునం:**దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సోదరుల కలయిక.

**కర్కాటకం :** సంతానపరంగా బాధ్యతగా వ్యవహరిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**సింహం:**పట్టుదలతో ముందుకు సాగి వ్యవహారాలు చక్కదిద్దుతారు. వాహనయోగం.

**కన్య :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి.

**తుల :** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. ధనలాభం.

**వృశ్చికం:** మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తులకు దూరంగా వుండండి. దుష్టులకు దూరంగా ఉండటమే మంచిది.

**ధనుస్సు:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దానధర్మలు చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మకరం:** శుభకార్యాలను విజయవంతంగా పూర్తిచేస్తారు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:**ముఖ్యమైన బరువు బాధ్యతలను దించుకోగలుగుతారు. ప్రయాణాలు.

**మీనం :** ముందస్తు జాగ్రత్తలు తీసుకొన్నిప్పటికి సహచర వర్గముతో చికాకులు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం అనంతపురం సభా వేదికపై సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్

# సూపర్ హిట్

>> ప్రసంగిస్తూ.. ఎన్నికల ముందు ఎంత ఉత్సాహంగా కసిగా ఉన్నారో.. నేడు సభలో కూడా తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు ఉత్సాహం కనిపిస్తోందన్నారు. ఈ సభ రాజకీయాల కోసం కాదు, ఓట్ల కోసం కాదు ఇప్పుడే ఎన్నికలు కూడా లేవు. బాధ్యతలు గల ప్రభుత్వంగా కూటమి ఇచ్చిన మాట నెరవేర్చిందని చెప్పడాకే ఇక్కడికి వచ్చామన్నారు. గత ప్రభుత్వం ప్రజా వేదిక కూల్చి వేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని అఘాదాల్లోకి నెట్టిందని, 10 లక్షల కోట్ల అప్పులు, తప్పులు, పాపాలు, ఆక్రమణలు, వేదింపులతో అంతటా అశాంతి, అభద్రత కల్పించారని ఆయన విమర్శించారు. 93 కేంద్ర ప్రయోజిత పథకాలను నిలిపివేశారని కూడా గత వైసిపి ప్రభుత్వంపై చంద్రబాబు విమర్శ చేశారు. 15 నెలలుగా అనేక సవాళ్లను అధిగమించి ఒక్కో అడుగు వేస్తూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నామని, నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది మాట ఇచ్చినట్లు అన్ని పథకాలు అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. మేము ప్రకటించిన పథకాలపై నాడు హేళన చేశారని అన్ని అమలు చేశామన్నారు. పింఛన్ల పెంపు, మెగా డిఎస్సీ, తల్లికి వందనం, ఫ్రీ బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం-2 పథకాలను అమలు చేశామని ఆయన వివరించారు. ఫ్రీ బస్సు పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించే వెసులుబాటు కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి ఏడాదికి మూడు విడతల్లో 20వేలు ఇస్తామన్నాం, తొలి విడతగా ఇప్పటికే ఏడు వేలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టి సంస్కరణల ద్వారా పన్నులు తగ్గి, నిత్యావసర వస్తువులు తగ్గనున్నాయని తద్వారా పేదల కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ స్కీంను తీసుకొచ్చిందని, పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయన్నారు. అర్చకులు, ఇమామ్, మౌజంలు, పాస్టర్ల గౌరవ వేతనం పెంచాం, ఎస్సీల చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ ఎవరికీ నష్టం లేకుండా పూర్తి చేశామని చంద్రబాబు వెల్లడించారు.

**నాది మిత్రుడు పవన్ కళ్యాణ్ ఆలోచన ఒక్కటే**

ప్రజలకు న్యాయం చేయాలి, రాష్ట్ర పున:నిర్మాణం జరగాలన్నదే మా ఆలోచన అని మాకు ఈ ద్యాస దప్పా వేరే ద్యాసే లేదని ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యమని, నాది మిత్రుడు పవన్ కళ్యాణ్ ఆలోచన ఇదేనని, రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రానికి మంచి చేయాలని, మా సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని, ప్రధాని నరేంద్ర మోదీ అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మ ఊడు పార్టీల కార్యకర్తలు, నేతలకు ఒకే మాట చెబుతున్నా, మీ రంతా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తున్నాం, హామీలు నెరవేరుస్తున్నాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మనం పెత్తందార్లం కాదు, ప్రజల భవిష్యత్తుకోసం పని చేసే వారమని, అహంకారం, అవినీతి, అలసత్వం, అసంతృప్తి అనేది మన దరికి రానివ్వద్దని, ఏ పొరపాటు చేయవద్దని సీఎం చంద్రబాబు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. దేవుడు ఇచ్చిన శక్తి మేరకు పేదరికం లేని సమాజం కోసం శ్రమిస్తానని ఆయన వివరించారు. రాయలసీమలో ఫ్యాక్షన్ ఇజాన్ని అంతం చేసి సాగు నీరు తెచ్చిన ఘనత మనదేనని సీఎం వెల్లడించారు.

సీమ ప్రజల జీవితాలను మార్చేందుకు సాగునీటి ప్రాజెక్టులను ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. డ్రిప్ ఇరిగేషన్, సాగునీటి ప్రాజెక్టులతో ఎంతో అభివృద్ధి చేశామని, సీమ కరువును శాశ్వితంగా దూరం చేస్తామని రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వే లైన్లు, పరిశ్రమలు, హార్టికల్చర్ సాగుతో రతనాల సీమ అవుతుందని, ఎరువు అడ్డు వచ్చినా సీమ అభివృద్ధి ఆగదని ఇది నా భరోసా అంటూ సీఎం చంద్రబాబునాయుడు ఆవేశంగా మాట్లాడారు. సభ ప్రారంభంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, సూపర్‌సిక్స్ పథకాల జెండాలతో వేదికపై తిరగాడుతూ అభివాదం చేశారు. ఈ సభలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ సభకు అధ్యక్షత వహించారు.

# నేపాల్ నుంచి తెలుగువారు వెనక్కి

>> అవుతున్నారు. ఆయనతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహిస్తున్నారు.నేపాల్ లో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో ఆ దేశంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై ఆర్టీజీఎస్ కేంద్రంలో ఏపీ భవన్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష కొనసాగిస్తున్నారు. నేపాల్ లో ఇప్పటివరకు 215 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు సమాచారం ఉందని ఈ సందర్భంగా అధికారులు లోకేష్‌కు వివరించారు. వీరంతా నేపాల్ లోని వివిధ ప్రదేశాల్లో సురక్షితంగా ఉన్నారని, వీరితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. నేపాల్ లోని బఫాల్, సిమిల్ కోట్, పశుపతి నగరం, పింగలస్థాన్ లో వీరంతా ఉన్నారని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని వివిధ మార్గాల ద్వారా సంప్రదించి.. కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి. వారికి ఆహారం, భద్రతకు సంబంధించి ప్రతి రెండు గంటలకు ఒకసారి మానిటరింగ్ చేయాలి. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారు రాష్ట్రంలోని ఏయే ప్రాంతాలకు చెందిన వారు, వారి సమగ్ర వివరాలతో కూడిన సమాచారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సాప్ నెంబర్లను అందుబాటులో ఉంచాలని, కలెక్టర్ల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సప్ నంబర్ ఏర్పాటు చేయించి పరిస్థితిని క్షణ,క్షణంసమీక్షిస్తున్నారు.నేపాల్‌లో చిక్కుకున్న వారి వివరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి తీసుకునే దిశలో చర్యలు చేపట్టారు, ఇప్పటివరకు వచ్చినా అధికారిక సమాచారం ప్రకారం నేపాల్‌లో 187 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వీరంతా నేపాల్ లోని నాలుగు ప్రాంతాల్లో ఉన్నట్లుగా సమాచారం మంత్రి



నేపాల్‌లోని తెలుగువారిని ఏపికి రప్పించేందుకు బుధవారం సచివాలయంలో అధికారులతో చర్చిస్తున్న లోకేష్

లోకేష్‌కు అందించారు.బఫాల్‌లో 27 మంది చిక్కుకున్నారు. వీరు శ్రీధరాచార్యుల పర్యవేక్షణలో ఉన్నారని సమాచారం. అదే విధంగా సిమిల్ కోట్‌లో కారి అప్పారావు వద్ద 12 మంది, పశుపతి నగరంలోని మహదేవ్ హోటల్ వద్ద విజయ పర్యవేక్షణలో 55 మంది ఉన్నారు. అలాగే గౌశాలలోని పింగలస్థాన్‌లో 90 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. నేపాల్‌లోని ఉన్న భారత రాయబారి నవీన్ శ్రీ వాస్తవకు ఇప్పటికే పరిస్థితిని వివరించారు. ఇప్పటికే వారిని ఏపీ ప్రభుత్వం అప్రమత్తం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రజల భద్రతే ప్రాధాన్యంగా మంత్రి నారా లోకేశ్ కేంద్ర ఏజెన్సీలు, భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సమన్వయం చేస్తున్నారు,చిక్కుకున్న వారి కుటుంబాలు అప్ డేట్ సమాచారం పొందడానికి, విళిగి సమన్వయ మద్దతుతో పాటు, ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను మంత్రి ప్రకటించారు. చిక్కుకుపోయిన వ్యక్తుల బంధువులు ఢిల్లీలోని ఏపీ భవన్‌ను 9818395787 నంబర్‌లో కూడా సంప్రదించవచ్చు. నేపాల్ నుండి ప్రతి తెలుగు వ్యక్తిని తిరిగి తీసుకురావడం మా బాధ్యతని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.వస్తువులు పోగొట్టుకుంటే, తాత్కాలిక పాస్‌పోర్ట్‌లను మేము సులభతరం చేస్తాము. ప్రతి వ్యక్తిని వారి సొంత జిల్లాలో సురక్షితంగా దింపాలని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఆదేశించారని వివరించారు.ఈ సాయంత్రం నాటికి ఖాట్మండు విమానాశ్రయం తిరిగి ప్రారంభమవుతుందని, ఆ తర్వాత విజయవాడ విశాఖపట్నంకు తరలింపు విమానాలను ఏర్పాటు చేస్తామని అధికారులు వివరించారు. నేపాల్ లో చిక్కుకున్న విశాఖకు చెందిన సూర్యప్రభతో వీడియో కాల్ మాట్లాడిన మంత్రి లోకేష్.. సమీక్ష సందర్భంగా నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి నారా లోకేష్ ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన సూర్యప్రభతో మాట్లాడిన మంత్రి లోకేష్.. నేపాల్ లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారని, అక్కడ అందబాటులో ఉన్న సౌకర్యాలపై మంత్రి వాకబు చేశారు. తాము ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి నేపాల్ లో చిక్కుకుపోయామని, ప్రస్తుతం ఓ హోటల్ లో సురక్షితంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మీరు ఎక్కడైతే ఉన్నారో అక్కడే ఉండాలని, బయటకు రావొద్దని, ప్రతి రెండు గంటలకు అధికారులు మీతో సంప్రదిస్తారని భరోసా ఇచ్చారు. కేంద్రంతో మాట్లాడి ప్రత్యేక విమానాల ద్వారా రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువస్తామని వారిలో ధైర్యం నింపారు. ఏపీ భవన్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు నేపాల్ పర్యటనకు వెళ్లి ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఆందోళనకర పరిస్థితుల కారణంగా చిక్కుకుపోయిన తెలుగు ప్రజలకు తక్షణ సాయం అందించడానికి ఏపీ ప్రభుత్వం దిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. నేపాల్ లో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న తెలుగు వారు +91 98183 95787 నంబర్‌లో నోడల్ అధికారి సురేష్‌ను సంప్రదించవచ్చునని ఓ ప్రకటనలో పేర్కొంది.

సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అక్కడి తాజా పరిస్థితులపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రితో నిరంతరం సంప్రదిస్తున్నట్లు తెలియజేసింది. అక్కడ తెలుగువారు చిక్కుకుపోయినట్లు తెలిసిన వెంటనే రెసిడెంట్ కమిషనర్ అర్జా శ్రీకాంత్ నేపాల్‌లోని భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవతో మాట్లాడారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారి సహాయార్థం మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన మానిటరింగ్ కోసం విజయవాడ కంట్రోల్ రూమ్ కు మంత్రి దుర్గేష్ రానున్నారు. ప్రారంభించింది నేపాల్ లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో తెలుగువారికి అండగా నిలవాలని మంత్రి దుర్గేష్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.ప్యూటీ సీఎం ఆదేశాల నేపథ్యంలో అనంతపురం పర్యటనను రద్దు చేసుకొని విజయవాడకు తిరుగుప్రయాణమైన మంత్రి దుర్గేష్.. నేపాల్ లో ఇరుక్కుపోయిన తెలుగు విద్యార్థులను ఏపీకి రప్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. నేపాల్‌నుంచి తెలుగువారిని ఏపీ రప్పించేందుకు మంత్రి లోకేష్ నిర్వహించిన దౌత్యం ఫలిచింది.12 ప్రదేశాల్లో చిక్కుకున్న 217మందిని సురక్షితంగా రాష్ట్రానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. తొలివిడతగా నేపాల్ లోని హెటౌడా నుంచి 22మంది తెలుగుపౌరులను సురక్షితంగా బీహార్ బార్డర్ కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. మిలటరీ సాయంతో హెటౌడా నుంచి 58 కి.మీ దూరంలో ఉన్న బీహార్ బోర్డర్ మోతిహరికి తెలుగుపౌరులు బయలుదేరారు. బీహార్ లోని మోతిహరి నుంచి తెలుగుపౌరులను రాష్ట్రానికి తరలించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. నేపాల్ లో చిక్కుకున్న 217మందిలో 118మంది మహిళలు కాగా, 99మంది పురుషులు ఉన్నారు. విశాఖపట్నం వాసులు 42మంది, విజయనగరం 34మంది, కర్నూలుకు చెందిన వారు 22మంది కాగా, మిగిలిన వారు ఇతర జిల్లాలకు చెందిన వారు. తమను క్షేమంగా తరలిస్తున్న మంత్రి లోకేష్ కు తెలుగు ప్రజలు తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న 217మంది పౌరుల్లో 173మంది ఖాట్మాండూ పరిసరాల్లోని హోటళ్లలో తలదాచుకున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత, పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ లోకేష్‌తో పాటు నేపాల్‌లో చిక్కుబడిన తెలుగువారికి ధైర్యం చెప్పి భరోసాను ఇచ్చారు.

# తాత్కాలిక ప్రభుత్వం

>> రోజున నిరసనకారులతో చర్చలు నిర్వహించారు. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరిగాయి. ఆన్‌లైన్ వర్చువల్ మీటింగ్‌లో సుమారు నాలుగువేల మంది పాల్గొన్నారు. ఆ సమయంలో కర్కి పేరు ప్రస్తావనకు వచ్చింది. ఆర్మీతో పాటు తాత్కాలిక ప్రభుత్వాధికారులతో సుశీలా చర్చల్లో పాల్గొనాలని జెన్ జెడ్ అభిప్రాయపడింది. ఇదిలా ఉంటే నేపాల్ లో రాజకీయ సంక్షోభంలో అక్కడ ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వ అవినీతి, అడ్డగోలు నిర్ణయాలపై యువత కదం తొక్కింది. సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించారన్న ఆగ్రహంతో జన్‌జడ్ నిరసనకారులు విధ్వంసం సృష్టించారు. శాంతియుతంగా ప్రారంభమైన నిరసనలు హింసాత్మక రూపం దాల్చాయి. ప్రజాగ్రహానికి జడిసి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీతోపాటు వివిధ శాఖల మంత్రులు కూడా వైదొలిగారు. దేశవ్యాప్తంగా అల్లర్లను కట్టడిచేసేందుకు సైన్యం రంగంలోకి దిగింది. దేశ వ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. ఎవరైనా విధ్వంసానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దేశంలో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించి శాంతిని నెలకొల్పేందుకు చర్చలకు రావాలని నిరసనకారులకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో జన్ జడ్ యువత పలు డిమాండ్ల ను సైన్యం ముందుకు తీసుకొచ్చింది. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని డిమాండ్ చేసింది. అంతేకాదు, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరింది. తాము చేపట్టిన ఈ ఉద్యమం ఏ ఒక్క పార్టీ, వ్యక్తి కోసం కాదని స్పష్టం చేసింది. ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం అని తెలిపింది. దేశంలో నిరుద్యోగం, వలసలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరింది. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే దేశంలో శాంతి నెలకొంటుందని పేర్కొంది. అంతేకాదు, ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. నేపాల్ సైన్యం తమ ప్రతిపాదనలను సానుకూలంగా అమలు చేస్తుందని భావిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు తమ డిమాండ్లను ఓ ప్రకటన రూపంలో విడుదల చేసింది.

# శాస్త్రవిజ్ఞానంతో వికసిత్ భారత్

>> గుర్తింపును పొందిన మద్దిరాల నాగరాజుకు బహూకరించటం సముచితమన్నారు. వికసిత్ భారత్‌కు వెన్నెముక అయిన ఆర్థికరంగంలో నాగరాజు, పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లారని చెప్పారు. త్రిపుర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి /ఫైనాన్స్ మంత్రిగా ఉన్నపుడు ఆ రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శిగా ఉన్న నాగరాజుతో బడ్జెట్ రూపకల్పనలో అనుభవాన్ని ఈ సందర్భంగా గవర్నర్ గుర్తుచేసుకున్నారు. అవార్డు గ్రహీత కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల మాట్లాడుతూ భారతదేశం ఆధునికతను సంతరించుకుంటున్న రోజుల్లో డాక్టర్ నాయుడమ్మ తన పరిశోధనలు, ఆవిష్కరణల ప్రయోజనాలను పరిశ్రమలకే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా చేశారని చెప్పారు. సైన్స్ ను గ్రామాలు, రైతులు, సామాన్యుల వద్దకు తీసుకెళ్లటం ఆయన విశిష్టతగా అన్నారు. ఇటీవలి కాలంలో మన గ్రామీణ భారతదేశం గొప్ప ప్రతిభను చాటిందన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు రూ.23 లక్షల కోట్లకు పైగా, 7 కోట్ల కిసాన్ క్రెడిట్ కార్డులతో రూ.10 లక్షల కోట్ల రుణం అందినట్టు తెలిపారు. 84 లక్షలకు పైగా ఎస్‌హెచ్ గ్రూపులకు రూ.3 లక్షల కోట్ల రుణాలు అందటం గ్రామీణ పారిశ్రామికతకు నిదర్శనంగా చెప్పారు. దేశంలోని ఎంఎస్ఎంఈలు 11 కోట్లమందికి పైగా ఉపాధిని కల్పిస్తూ వికసిత్ భారత్‌కు ఇంజిన్లుగా ఉన్నాయన్నారు. అలాగే డిజిటల్ మౌలిక వసతులు వికసిత్ భారత్‌కు పునాదిగా నాగరాజు చెప్పారు. యూపీఐ ప్రతి నెలా బిలియన్లకొద్దీ లావాదేవీలను చేస్తోందని గుర్తుచేశారు. ఈ డిజిటల్ నిర్మాణం కేవలం జాతీయ విజయం మాత్రమే కాదనీ, ప్రపంచానికి ఒక నమూనాగా వివరించారు. వీటన్నిటికీ భారతీయ వాణిజ్యబ్యాంకులు వికాసా చిగా ఉన్నాయని చెప్పారు. జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి డాక్టర్ స్వర్ణ వి.కాంత్ మాట్లాడుతూ డాక్టర్ నాయుడమ్మను నేషన్ బిల్డర్‌గా అభివర్ణించారు. దేశంలోని 37 జాతీయ పరిశోధనశాలలకు అధిపతిగా చేసిన నాయుడమ్మ తమందరికీ ఎంతో స్ఫూర్తిగా చెప్పారు. విదేశాలు టారిఫ్‌లు పెంచిన నేపథ్యంలో ఎగుమతులు ప్రధానమైన తోలు పరిశ్రమలో 2030 నాటికి 50 బిలియన్ డాలర్ల వృద్ధి నిజంగా మాకు సవాలుగా చెబుతూ నాయుడమ్మ చూపిన బాటలో అధిగమనిస్తామని ధీమావ్యక్తంచేశారు. సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ , కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల బయోగ్రఫీ పై రూపొందించిన వీడియో లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.

# మరింత బాధ్యతను పెంచింది

## - భక్తుల సూచనలతో టిటిడి సేవలు మెరుగుపరుస్తా - సాంకేతికత వినియోగంపై దృష్టి : టిటిడి నూతన ఇఒ ఎకె సింఘాల్



ఆలయంలో ఇఒగా,ఎక్స్అఫిషియోసభ్యుడిగా ఎకె సింగాల్ బాధ్యతలు

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంతోబాటు సాధారణ భక్తులకు మరింత మెరుగ్గా సేవలందించేందుకు సాంకేతికత వినియోగంపై దృష్టి పెడతామని టిటిడి నూతన ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. దేవుని ఆశీర్వాదబలం,తన పూర్వజన్మసుకృతంతోనే రెండవసారి ఇఒగా బాధ్యతలు చేపట్టే అవకాశం కలిగిందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అవకాశం మరింత బాధ్యతను పెంచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. టిటిడి ఇఒగా రెండవసారి నియమితులైన సింఘాల్ బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో బాధ్యతలు చేపట్టారు. భక్తుల నుండి అభిప్రాయసేకరణతో సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసిన సమయంలో మెరుగైన నాణ్యమైన సేవలకు సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. గత సంవత్సరం నుండి స్వామివారి లడ్డూప్రసాదం, అన్నప్రసాదాల నాణ్యత మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. గతంలోనూ మూడు సంవత్సరాలు నాలుగునెలలు ఇఒగా శ్రీవారికి, భక్తులకు సేవలందించే అవకాశం కలిగిందన్నారు. టిటిడి అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్ళు కృషి చేసి స్వామివారి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని,అశేషసంఖ్యలో భక్తులకు సంతృప్తికరంగా సేవలందిస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టిటిడి సేవలు మెరుగుపరుస్తామని చెప్పారు. త్వరలో జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టారని, ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షణలో ఏర్పాట్లు బావున్నాయన్నారు. నూతన ఇఒగా బుధవారం ఉదయం ఆయన ఆలయంలోపల రంగనాయకుల మండపంలో బదిలీఅయిన ఇఒ శ్యామలరావునుండి బాధ్యతలు స్వీకరించారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం సింఘాల్‌తో ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం ఆలయంలోపల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమన్నారాయణ, ప్రశాంతి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ ఉన్నారు. టిటిడి ఇఒగా రెండవసారి నియమితులైన అనిల్‌కుమార్‌సింఘాల్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో బుధవారం ఉదయం తిరుపతి అలిపిరి నుండి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. నడకదారిలో మధ్యమధ్యలో ఆయనను గుర్తుపట్టిన పలువురు భక్తులు పలకరించి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల అనుభవాలను, సూచనలను తీసుకున్నారు. బాధ్యతలు చేపట్టడానికి ముందు నడకదారిలో ఆయన నడచిరావడం విశేషం. గతంలోనూ 1984లో మొదట తిరుమలకు కుటుంబంతో కలసి వచ్చానని, అప్పట్లో స్వామివారి దర్శనం కోసం ఏడుగంటలు ఎదురుచూసి దర్శనం చేసుకున్నానని గుర్తుచేసుకున్నారు. సామాన్యభక్తుడిగా దర్శనం చేసుకున్నపుడు సామాన్యుల బాధలు తెలిశాయని భక్తులతో ముచ్చటించారు.

# తిరుమల సమాచారం

## మంచి నిర్ణయాలతో మెరుగైన సేవలందించాలి

### - టిటిడి ఛైర్మన్ నాయుడును కలిసిన నూతన ఇఒ సింఘాల్




**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు మంచి నిర్ణయాలతో పనిచేయాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ,నూతన ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌కు సూచించారు. సంస్థ ప్రతిష్ట ఇనుమడింపజేసేలాగా పనితీరు ఉండాలని, మంచి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. భక్తుల సేవలకు పునరంకితంకావాలని ఈ సందర్భంగా నూతన ఇఒ సింఘాల్‌కు సూచించారు. ఇఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎకె సింఘాల్ ఛైర్మన్ బిఆర్‌నాయుడును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో ఇఒను ఛైర్మన్ సత్కరించారు. ఈ సందర్భంగా బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, నరేశ్ ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాండంగా ఏర్పాట్లు !

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాండంగా ఏర్పాట్లు పూర్తికావస్తున్నాయి. స్వామివారి వాహనసేవలను విజయవంతం చేయడం, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించే దిశగా పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆలయ మాఢవీధుల్లో, ఆలయుం ముందు, వాహనమండపం ప్రాంతాల్లో రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దడం, బారికేడ్లు, గ్యాలరీలు ఏర్పాటు, బ్రహ్మరథం మరమ్మతులు, గొల్లమండపం వద్ద మలయప్పస్వామి చిత్రమాలికకు రంగులు వేయడం వంటి పనులు చేస్తున్నారు. ఆలయం ముందు భక్తులకు రోజువారీగా సేవలపై సమీక్షించుకునేందుకు వీలుగా టిటిడి, విజిలెన్స్, పోలీసుశాఖల శిబిరాలు ఏర్పాటుచేస్తున్నారు. అన్ని విభాగాలను టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఉత్తేజపరిచి పర్యవేక్షిస్తున్నారు. 24వ తేదీ నుండి మొదలుకానున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొలిఘట్టంగా ధ్వజారోహణం జరిగే రోజు సిఎం చంద్రబాబునాయుడు తిరుమలకు వస్తుండటం, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో అదనపు ఆకర్షణలుగా కటౌట్లు, సెట్టింగ్‌లు సిద్ధమవుతున్నాయి.

## 16న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 24నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో 16వతేదీ మంగళవారం ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు.మంగళవారం ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు పరమపవిత్రంగా, ఒక యజ్ఞంలా నిర్వహిస్తారు. ఆలయంలోపల ఆనందనిలయం నుంచి బంగారువాకిలి, వెండివాకిలి, మహద్వారం వరకు ఆలయంలోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం పూజాసామాగ్రి తదితర వస్తువులను సుగంధద్రవ్యాలు నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర వాటితో కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. ఏడాదిలో నాలుగుదఫాలుగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి ,ఆణివార ఆస్థానం ముందు మంగళవారాలు ఆలయ శుద్ధి జరుగుతుంది. 16వతేదీ మంగళవారం అష్టదళపాదపద్మారాధన సేవరద్దుచేశారు. కాగా 15వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. 16న విఐపి బ్రేక్ రద్దుచేశారు.

## 14నెలల్లో సంస్కరణలతో నాణ్యమైన సేవలు

### - బదలీ అయిన ఇఒ శ్యామలరావు ఉద్వేగం



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో పనిచేసే అవకాశం భాగ్యం కలిగిందని, 14నెలల కాలంలో సంస్కరణలతో అనేక విషయాలపై మెరుగైన సేవలందించేదిశగా చర్యలు తీసుకున్నామని బదిలీ అయిన టిటిడి ఇఒ జె.శ్యామలరావు అన్నారు. తనకు విధి నిర్వహణలో అన్ని విధాలా సహకరించిన అధికారులు, ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో లడ్డూప్రసాదాల నాణ్యతలో, అన్నప్రసాదాల రుచినాణ్యతలో సంస్కరణలు తీసుకువచ్చామని ఉద్వేగభరితంతో తెలిపారు. వచ్చే 25ఏళ్ళపాటు స్వామివారి అన్నప్రసాదం, లడ్డూల నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. చేపట్టిన సంస్కరణలతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తుండటం ఒక అనుభూతిగా మిగిలిపోతుందన్నారు. బదిలీ అయిన శ్యామలరావు బుధవారం ఉదయం కుటుంబంతో కలసి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అందరినీ ఆప్యాయంగా పలకరించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

## గడువులోపు బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పూర్తి కావాలి

### - టిటిడి నూతన ఇఒ ఎకెసింఘాల్



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు కేవలం రెండు వారాలు మాత్రమే సమయం ఉందని, గడువులోపు అన్ని ఏర్పాట్లు పూర్తికావాలని టిటిడి నూతన ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ ఆదేశించారు.. మెరుగైన ఏర్పాట్లు, పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంలో ఎక్కడా రాజీ పడవద్దని సూచించారు.భక్తులకు అందించే సేవలతో బాటు విధానపరమైన నిర్ణయాలలో టిటిడి ఉన్నతాధికారులు, ఉద్యోగులు సమష్టిగా నిర్ణయం తీసుకుని భక్తులకు వేగంగా, నాణ్యమైన సేవలందిద్దామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత విస్తృతపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడుకుంటూ భక్తులకు ఇంకా ఎలాంటి మెరుగైన సేవలందించాలో అందరూ కలసి పనిచేద్దామన్నారు. టిటిడి నూతన ఇఒగా అనిల్‌కుమార్‌సింఘాల్ బుధవారం ఉదయం బాధ్యలు చేపట్టిన తరువాత మధ్యాహ్నం తొలిసారిగా అన్నమయ్యభవనంలో టిటిడిలోని విబాగాధిపతులు అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, అదనపు సివిఎస్ఒ శివకుమార్‌రెడ్డి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, డిప్యూటీ ఇఒలు లోకనాథం,భాస్కర్, ప్రశాంతి, సోమన్నారాయణ, ఓఎస్‌డి సత్రానాయక్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆయన పరిచయ కార్యక్రమం, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఇఒ సింఘాల్ మాట్లాడుతూ కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత సేవా దృక్పథంతో,బాధ్యతగా సేవలందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పనులు వేగవంతం చేసి పూర్తిచేయాలన్నారు. టిటిడి ఛైర్మన్ సూచించే సూచనలు సలహాలు, బోర్డు సభ్యులు, డయల్ యువర్ ఇఒ, ఐవిఆర్ఎస్, వాట్సాప్‌ద్వారా అభిప్రాయసేకరణ,సర్వేలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అభిప్రాయసేకరణలో మార్పులు తీసుకువచ్చి మెరుగైన సేవలందిద్దామన్నారు. వీలైనంతవరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలుచేసే అంశంపై దృష్టిపెట్టాలన్నారు. టిటిడిలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని అధికారులకు ఇఒ స్పష్టం చేశారు. టిటిడిలో గత ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, మార్పులపై అదనపు ఇఒ వెంకయ్యచౌదరి వివరించారు.

# అంతర్జాతీయ తెలుగు లఘు చిత్రోత్సవానికి 44 చిత్రాలు ఎంపిక

## - ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్

### - గుంటూరులో 20న లఘుచిత్రాల ప్రదర్శన

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ తెలుగు లఘు చిత్రోత్సవానికి 44 చిత్రాలు ఎంపిక అయినట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ , సంచాలకులు లోహిత్ కుమార్ తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ , ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ, అభివృద్ధి,విశ్వవ్యాప్తికి అంకితంగా 2026 జనవరి 3 నుండి 5వ తేదీ వరకు అంతర్జాతీయ తెలుగు మహా సభలు నిర్వహిస్తుంది.ఈ క్రమంలో మహాసభల సన్నాహాల్లో భాగంగా తెలుగు భాష వైభవం పై 20 సెప్టెంబర్ 2025 న భారతీయ విద్యా భవన్, గుంటూరు ఆడిటోరియం లో లఘుచిత్ర ప్రదర్శన జరుగుతుంది.ఎంపిక చేసిన లఘుచిత్రాలను ఈ నెల 20 ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శిస్తారు.

తెలుగుతల్లి,సుమధురం,. తెలుగుబాట, విశ్వభాషలందు తెలుగు వెలుగు,తెలుగ వైభవం, తెలుగు మీడియం, తెలుగు లోగిలి, తెలుగు లెస్స, తెలుగు గడ్డ, తప్పిపోయిన తాళం చెవి , పెద్ద బాలశిక్ష , సంపద , మాతృభాషని మరవద్దు, మన తెలుగు భాష,. మళ్ళీ తల్లి ఒళ్ళోకి , మహా ప్రస్థానం, ఆ చంద్ర తారర్కం, వాడుక భాషకు గొడుగు గిడుగు, తెలుగు వెలుగు, ఉనికి, వికటకవి, చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా. మా తెలుగు తల్లికి మల్లెపూదండ, కాసేపు తెలుగులో మాట్లాడుకుందాం, తెలుగు మాట, తెలుగు లెస్స, వెలుగు జిలుగుల తెలుగు, తెలుగు భాష వైభవం, తాతగారి తెలుగు, శ్వాస, ఊట బావి, మ్యూజియంలో తెలుగు తల్లి, మన మాతృభాష,. మళ్ళీపుట్టాలి,. శుభోదయం, మధులిక ,కృతం, .అమ్మ భాష, మహాశయులు మళ్ళీ పుట్టండి, పాడ్ కాస్ట్, అడుగు జాడలు, కనుమరుగు, తెలుగు వారం, తెలుగు మరిమళం, చిత్రాలు ప్రదర్శనకు ఎంపిక అయ్యాయి.

## రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు ఐదుగురు డైరెక్టర్ల నియామకం

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు ప్రభుత్వం ఐదుగురు డైరెక్టర్లను నియమించింది. ఈ సంస్థ ఛైర్మన్‌గా గుంటూరు తూర్పు నియోజకవర్గానికి చెందిన దేగల ప్రభాకర్‌ను ఇంతకు ముందే నియమించారు. తాజాగా కోనసీమ జిల్లా గన్నవరం నియోజకవర్గానికి చెందిన బాలభారతి మట్టపర్తి, విజయవాడ సెంట్రల్‌కు చెందిన జలకం రాజారావు, ఆత్మకూరు నుంచి కటారి రమణయ్య, కర్నూలుకు చెందిన మనోజ్‌కుమార్ భీమిశెట్టి, మైదుకూరు నియోజకవర్గానికి చెందిన పండిటి మల్హోత్రాలను డైరెక్టర్లను నియమిస్తూ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్

### -పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్ అని ఏపీసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని ఆమె అన్నారు. హామీలు అమలు చేశామని అప్పుడే సక్సెస్ సభలు జరపడం హాస్యాస్పదమన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటైనా పూర్తిగా అమలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగ బిడ్డలు ఉంటే ఒక్కరికైనా 3 వేల నిరుద్యోగ భృతి ఇచ్చారా? అని ప్రశ్నించారు. 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ.. స్థాపించని పరిశ్రమలతో అగ్రిమెంట్లు చేసుకున్నంత మాత్రానా ఉద్యోగాలు ఇచ్చినట్లా ? అని అన్నారు. ఒక్కరికి భృతి ఇవ్వకుండా, ఒక్క ఉద్యోగం రాకుండా సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యిందని ధ్వజమెత్తారు.

18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 15 వందలు ఆర్థిక సహాయం అనేది సూపర్ సిక్స్ హామీ అని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లో ఒక్క మహిళకైనా 15 వందలు ఇచ్చారా అని ఆగ్రహించారు.

# చెరువులు.. పల్లె ప్రగతికి ఆధారాలు

## - ట్రిపుల్ ఆర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ లక్ష్మీశ



**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** చెరువులు పల్లెల ప్రగతికి ఆధారాలని.. నీటి నిల్వ సామర్థం పెంపు, భూగర్భ జలాల వృద్ధి, పర్యావరణ ప్రయోజనాలు, వ్యవసాయ ఉత్పాదకత అన్నదాతల ఆదాయాల పెంపు వంటి బహుళ ప్రయోజనాలకు చెరువులు చిరునామా అని, ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్ఆర్ఆర్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్ఆర్ఆర్) పథకానికి సంబంధించి జిల్లాస్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగు, తాగు నీటి అవసరాలను తీర్చే చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా, భూగర్భ జలాల రీఛార్జ్ జరిగేలా ప్రత్యేక పనులు చేపట్టాల్సిన అవసరముందన్నారు. నీటి వనరుల సుస్థిర నిర్వహణకు సామాజిక భాగస్వామ్యంతో పాటు స్వయం సమృద్ధి వ్యవస్థల మద్దతు అవసరమన్నారు. ట్రిపుల్ ఆర్ పథకం కింద తాజాగా మైలవరం, విజయవాడ రూరల్, రెడ్డిగూడెం మండలాల పరిధిలోని ఎనిమిది చెరువుల అభివృద్ధికి సంబంధించి రూ. 14.19 కోట్లతో పనులను ప్రతిపాదించడం జరిగిందని.. తాజా సమావేశంలో నిపుణులు సూచించిన అంశాల మేరకు ట్రిపుల్ ఆర్ పథకం లక్ష్యాలు నెరవేరేలా డీపీ ఆర్‌లు ఉండే లా చూ డాల న్నా రు. చెరు వు కట్టల పటిష్టీకరణ, సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటుతో పర్యాటకంగా కూడా అభి వృద్ధికి వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.మోహన్‌రావు, కమిటీ కన్వీనర్ పి.గంగయ్య, కేంద్ర జల సంఘం నుంచి నామినేట్ అయిన డీడీ కె.శంకర్, సైంటిఫిక్ ఆఫీసర్ టి.వెంకటగిరి,

డ్వామా పీడీ ఎ.రాము, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్, గ్రౌండ్ వాటర్ డీడీ ఎం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హస్త కళల ఉత్సవంలో కొండపల్లి మాదిరి బుట్టబొమ్మను పరిశీలిస్తున్న ఆర్.పి. సిసోడియా

## ప్రతి చేతిపని మన సంస్కృతి, సంప్రదాయాల కథను చెబుతోంది: ఆర్.పి. సిసోడియా

**విజయవాడ, సెప్టెంబర్ 10 ,ప్రభాతవార్త ప్రతినిధి:** లేపాక్షి హస్తకళా రూపకల్పన పోటీలు భారతీయ జీవన వారసత్వానికి ప్రతిబింబం. మన కళాకారుల అసాధారణ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా, వారికి గుర్తింపు, మార్కెట్లు, ఆర్థిక సాధికారతకు కొత్త మార్గాలను అందిస్తాయి," అని హస్తకళలు, జౌళి శాఖ (పరిశ్రమలు, వాణిజ్యం) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా అన్నారు. విజయవాడ మొగల్ రాజపురం అమ్మ కల్యాణ మండపంలో జరుగుతున్న హస్త కళల ఉత్సవాన్ని బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఈ తరహా వేదికలు భారతీయ హస్తకళల అందం, వైవిధ్యాన్ని మాత్రమే కాకుండా కళాకారులను వినియోగదారులు, రూపకర్తలు, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేస్తున్నాయని వివరించారు. "ప్రతి చేతిపని మన సంస్కృతి, సంప్రదాయం, సహనానికి ప్రతీక. ఈ కళలను రాబోయే తరాలకు కాపాడటం, ప్రోత్సహించడం మన అందరి బాధ్యత" అని సిసోడియా పేర్కొన్నారు. లేపాక్షి హస్తకళా రూపకల్పన పోటీ ప్రదర్శన ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నదన్నారు. కొండపల్లి బొమ్మలు, ఎటికొప్పాక బొమ్మలు, చెక్క చిత్తరువులు, తోలుబొమ్మలు, కలంకారి ముద్రణ వంటి ఐదు ప్రధాన కళల్లో పోటీ నిర్వహించామని, బంగారు, వెండి, కాంస్య పతకాలు, రెండు లక్షల యాభై వేల రూపాయల నగదు బహుమతులు అందిస్తున్నామన్నారు.

# మండుటెండలో అనంతపురం సూపర్ సిక్స్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్

## - ఫలించిన అనంత నేతల కృషి - ఆకట్టుకున్న చంద్రబాబు ప్రసంగం - అభిమానులను నిరాశపరిచిన పవన్ కళ్యాణ్, మూడు పార్టీల బలోపేతానికి సభ ప్లస్ పాయింట్



**అనంతపురం, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త బ్యూరో)** భగభగమనే మండుటెండలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పార్టీలు(టిడిపి, జనసేన, బిజెపి) తొలిసారిగా బుధవారం అశేష జనవాహినితో ఉమ్మడిగా అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావడంతో సభ అదరహో అనిపించింది. ఒకవైపు మండుటెండలో ఇబ్బంది పడుతూ మరోవైపు తమ నేతల ప్రసంగాన్ని వినేందుకు పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు ఎంతో ఇక్కట్ల గురయ్యారు. గత వారము, పది రోజుల నుంచి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు సభ విజయవంతం కోసం , జన సమీకరణ కోసం పడిన ప్రయత్నం ఫలించింది. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని ప్రసాద్, రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, నారాయణ తదితర రాష్ట్ర నాయకులు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు వెళ్లి కార్యకర్తలు, నాయకులతో ఆయా ఎమ్మెల్యేలతో కలిసి సభ విజయవంతానికి సమాయత్తం చేశారు . అనంతపురం నగరంలో నేతల ఇళ్లకు మంత్రులు తేనీటి విందు స్వీకరిస్తూ అక్కడే సూపర్ సిక్స్ విజయోత్సవ సభలో విజయవంతం కోసం సమాలోచన చేస్తూ వచ్చారు.. ఆ విధంగా రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర నాయకుల, మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానుల ప్రయత్నం ఫలించింది. సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలకు కార్యకర్తలు, నాయకుల నుంచి సభలో మంచి స్పందన లభించింది. సీఎం చంద్రబాబు నాయుడు దాదాపు సభలో గంటసేపు ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రసంగం పదినిమిషాలు కూడా సాగలేదు. పవన్ కళ్యాణ్ క్లుప్తంగా మాట్లాడడం వల్ల జనసేన అభిమానులను నిరాశపరిచినట్లు అయ్యింది. ఎండ వేడిమి ఎక్కువగా ఉండడం వల్లే తమ నేత పవన్ కళ్యాణ్ తక్కువసేపు మాట్లాడారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ కంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఎక్కువసేపు మాట్లాడారు అని చెప్పొచ్చు.. ఏది ఏమైనా సభ సక్సెస్ అయింది. సభ విజయవంతంతో కూటమ పార్టీల నేతలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని సీఎం చంద్రబాబు సభా వేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్తానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా విజయాలపై ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ బంపర్ హిట్ అయ్యింది. అని చెప్పొచ్చు.ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈ భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మాధవ్ లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్ పైకి వెళ్లి పార్టీ శ్రేణులకు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహ పరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జైసీబీఎన్, పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్సవ సభా ప్రాంగణం మార్మోగింది.

## ఉప రాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ అపూర్వ విజయం :రాష్ట్ర బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్

**విజయవాడ, సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ డి ఎ అభ్యర్థి ఉపరాష్ట్రపతి గా సిపి రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించి అపూర్వమైన విజయం నమోదు చేశారని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. ఈ విజయం బిజెపి మరింత బలపడింది అని మాధవ్ అభిప్రాయపడ్డారు.రాహుల్ అబద్దాల కు చెంపపెట్టు గా మాధవ్ అభివర్ణించారు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఎం పి లు బాసటగా నిలిచి ఉపరాష్ట్రపతి గా సిపి రాధాకృష్ణన్ కు అధ్భుత విజయాన్ని అందించారు. ఇప్పటికైనా అబద్ధాలు మానుకోవాలని రాహుల్ కు మాధవ్ హితవు పలికారు తెలుగు భాషకు జీవం పోసిన మహోన్నత వ్యక్తి విశ్వనాథ సత్యనారాయణ ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసి, శ్రీమద్రామాయణ కల్పవృక్షం ద్వారా జ్ఞానపీఠ అవార్డు అందుకున్న తొలి తెలుగు రచయితగా చరిత్ర సృష్టించిన,

పద్మభూషణ పురస్కార గ్రహీత, కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి జయంతిని పురస్కరించుకొని, తెలుగు భాషకు వారు చేసిన ఎనలేని సేవలను స్మరించుకుంటూ, వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాను.

తమ కాళ్ల మూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు.

-ట్రోయ్‌గార్డెన్

# ఈ చావులను ఆపలేరా?

యుద్ధానికి వెళ్తున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కథనరంగంలో దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. ఇలా యుద్ధంలో అసువులు బాసినా దానికో లక్ష్యం, అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం పోరాటంలో అసువులు బాసిన మన వీరజవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు, అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరో ఇద్దరో కాదు, ఒకరోజో, రెండు రోజులో కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు.నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇరవైయేళ్లలో తొంభైఆరు లక్షలకుపైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవైతొమ్మిదివేల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలినవారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైనప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీ నష్టం జరుగుతున్నది. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. మితిమీరిన వేగంతోపాటు మద్యం మత్తులో కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థులను తరలిస్తున్న పద్నాలుగు మంది స్కూలు బస్సు డ్రైవర్లు మరో ఇరవై ఆరు మంది ఆటోడ్రైవర్లు పూర్తిగా తాకిన మైకంలో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. కేవలం మత్తుపదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం వల్ల దేశవ్యాప్తంగా 2022లో పదివేల ప్రమాదాలు చోటుచేసుకోగా వాటిలో నాలుగువేల రెండువందల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హైదరాబాద్ పరిధిలోనే గత యేడాది దాదాపు ఎనభైవేలకుపైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈ యేడాది తొలి నాలుగు నెలల్లోనే పదిహేడువేల కేసులకుపైగా పోలీసులు గుర్తించారు. ఇక జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు అంతే లేకుండాపోతున్నది. కొన్ని సందర్భాల్లో కార్ల వేగం నూట ఇరవై కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డుల్లో రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. చనిపోయినవారిలో అధికశాతం పద్దెనిమిది నుంచి ముప్పైయేళ్లలోపు వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడినోకోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాద గాధవింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వందో, రెండువందల మందో చనిపోతే భూమి ఆకాశం దద్దరిల్లినట్లు కేకలు వేసే మన నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంత పెద్దఎత్తున మరణించిన, మరణిస్తున్నవారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్న హస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదంలో అసువులు భాస్తుంటే పట్టించుకోకపోవడం మాత్రం క్షంతవ్యంకాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడు, పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటున్నామని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోయింది. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా, గత రెండు,మూడు దశాబ్దాలుగా లక్షలాది మంది అసువులు బాసినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారనేది కాదనలేని వాస్తవం. నామమాత్రపు జరిమానాలతో శిక్షలతో సరిపెడుతున్నారు. అప్పుడప్పుడు లైసెన్సులు రద్దు చేస్తున్నారు. అయినా పరిస్థితుల్లో మార్పురాకపోడం చట్టం లోనే లోపం ఉందేమోననిపిస్తున్నది. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో మద్యం సేవించి వాహనాన్ని నడిపి మరణానికి కారణమైతే ఇరవైయేళ్ల వరకు కఠినకారాగార దండన విధిస్తారు. అమెరికా, జపాన్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో పదిహేనేళ్ల దాకా జైలుశిక్ష వేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణ హోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాన్ని నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

ఎప్పుడూ ఒకరికి ఇవ్వడం నేర్చుకో అంతేకాని తీసుకోవడం కాదు. అలాగే ఒకరికి సేవ చేయడం నేర్చుకో. అంతేకాని ఒకరిపైన పెత్తనం చేయడం కాదు.



రామకృష్ణ పరమహంస

పనిచేసేతత్వమూ, పని పట్ల విశ్వాసమూ విజయానికి మూల కారణాలు.



హెన్రీఫోర్డ్

## ప్రజావాక్కు



### భారత్‌ను దూరం చేసుకుంటోంది

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై చేసిన విరుద్ధ వ్యాఖ్యలు మరోసారి ఆయన అవిశ్వసనీయతను స్పష్టంచేశాయి. ఒక రోజు భారతదేశాన్ని అమెరికా కోల్పోయింది అని చెప్పి, మరుసటి రోజు తిరిగి మనం భారత్‌ను కోల్పోలేదు అని చెప్పడం ఆయన రాజకీయ అయోమయానికి నిదర్శనం.మాటల్లో ఒకటి,పనుల్లో ఇంకొకటి ఉండడం అంతర్జాతీయ సంబంధాల్ని గందరగోళానికి గురిచేస్తుంది. భారత్‌పై విధించిన అధిక సుంకాలు, రష్యా చమురు దిగుమతులపై ఒత్తిడి, పాకిస్థాన్‌తో మధ్యవర్తిత్వం చేశానన్న అనవసర వ్యాఖ్యలు ఇవి అన్నీ అంతర్జాతీయ దౌత్యవైఫల్యాలే తప్పవేరేమీ కావు.నోబెల్ శాంతి బహుమతికి మద్దతుఇవ్వలేదన్న అసంతృప్తితో ప్రతీకారం తీర్చుకోవడం ఒకఅగ్రరాజ్యనాయకుడికితగని వ్యవహారం.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### తిన్నింటి వాసాలు లెక్కించేవారు..

వ్యాపారస్థులు భాగస్వాములని తమవద్ద పని చేసేవారిని రాజకీయ పదవుల్లో ఉన్నవారు తమ సహచర మంత్రులని, మిత్రులని చివరికి రక్తసంబంధీకులని ఒక కంటకనిపెడుతూ పరిస్థితులని ఎప్పటికప్పుడు గమనిస్తూ చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈ రంగాల్లో నమ్మించి మోసం చేసే వంచకులు, వెన్నుపోటు దారులు ఎక్కువగా ఉంటారు. పైకి మంచి వారిలాగా నమ్మకస్తుల్లాగా నటిస్తారు.సమయం, అవకాశం చక్కగానే తమ కపట బుద్ధిని బయటపెట్టుకుంటారు.ఇలాంటివారి మూలంగా వ్యాపారస్తులుమోసపోతారు.వ్యాపారంలోనష్టపోతారు. రాజకీయ నాయకులు వెన్నుపోట్లకు గురై పదవులను కోల్పోతారు.

- మిథునం, హైదరాబాద్

### కూలీ డబ్బులు చెల్లించాలి

గత మూడు నెలలుగా ఉపాధి హామీకూలీలా డబ్బులు రాక పల్లెల్లో పనిస్తంభించిపోయే పరిస్థితిఉంది. పారదర్శకత పేరుతో రోజుకు రెండు సార్లు ఫోటో కొట్టాలి అని నిబంధన పెట్టిన ప్రభుత్వం పైసలు 15 రోజుల్లో అందించాలి అని చట్టంలో పేర్కొన్న విషయాన్ని మాత్రం మరిచిపోయింది.డబ్బులు 2లేదా 3నెలలకు వేస్తూ కూలీలా పనికి రావాలన్న ఆసక్తికోల్పోయేలా చేస్తుంది. ఉమ్మడి ఆస్తుల కన్నా వ్యక్తిగత ఆస్తుల సృష్టి జరగడం ముఖ్యం.

- భారత అవినాష్, జనగామ

### ఇ.సి నిజాయితీగా పని చేస్తోందా!

మహారాష్ట్ర శాసన సభఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. అదే ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి ఇందుకు పూర్తి విరుద్ధమైన ఫలితాలను చవిచూసింది. ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఎన్నికలు జరిగే సమయానికి మహాయుతి కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత పెల్లుబికింది. ఫిరాయింపు దారులతో ఏర్పడిన మహాయుతి ప్రభుత్వం మంచి పాలన పారదర్శక పాలన అందించటంలో పూర్తిగా విఫలమై విమర్శల పాలయింది. ఓటమి ఖాయమనుకున్నారు. అలాగే పరిస్థితులన్నీ అనుకూలంగా దండి అధికారంలోకి వస్తుందనుకున్న ప్రతిపక్ష కూటమి ఘోర పరాజయం పాలైంది.అలానే 2023 మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో కూడా ఇలానే జరిగింది.

-శాస్త్రి, హైదరాబాద్

### ఇదంతా దేనికోసం..

నాటి రాచరిక రాజకీయంలో రాజు తల తీసినవాడే రాజు. నేటి రాజకీయంలో పరోక్షంగా అల్లర్లు సృష్టించినవాడే నాయకుడు. విధానం మారినా! విధులు ఒకటే.పల్లెల్లో,పట్టణాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కడ చూసినా రాజకీయమే. తమ ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ చట్టాన్ని చుట్టంలాచేసుకొని మంచివారి ముసుగులో తమకనుకూల నిర్ణయాలతో రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేవారున్నారు.బయటకుమామూలుగా కనబడినా మంచి పనులు చేసిన మంచిమనుషులూ ఉన్నారు. అంతర్జాతీయంలో అల్లర్లు అరాచకాలతో నేపాల్ పార్లమెంటు దహనం.గతంలో బంగ్లాదేశ్‌లో విద్యార్థుల సమ్మెగా మొదలై ఆదేశ ప్రధానినే తరిమారు.ఇక్కడ కూడా అదేవిధానం వాడారు. రష్యా ఉక్రెయిన్‌లు యుద్ధాలతో దద్దరిల్లుతున్నాయి.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### సానుకూల నిర్ణయం అవసరం

ఏపి రాష్ట్రంలో అధికారిక ప్రభుత్వం ఇస్తున్న వివిధ పెన్షన్లలో పిహెచ్ కు చెందిన వారికి ప్రభుత్వం నోటీసులు పంపారు. దానికి సంజాయిషీతో పాటు సదరం విభాగం వారు ఇచ్చిన శాతం సరైనదని వైద్యాధికార్ల ద్వారా ధ్రువపత్రం పంపవచ్చు. పింఛను ఆగిపోవడంవల్ల ప్రతిజిల్లాలో నోటీసులకు బాధ పడి, వారి అనర్హతకుకారణం తెలుసుకునేందుకు జిల్లా కార్యాలకు తరలివచ్చారు. పింఛను మంజూరుకు 40 శాతం కనిష్టం ఐతే వారుఅర్హులే.వీటినిపరిశీలనకువిభాగంద్వారారూఢి పరచవచ్చు.

- బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# అవినీతి రహిత సమాజం స్వప్నమా! సాధ్యమా?

*నిజాయితీ, బాధ్యత, పౌర ధర్మం వంటి నైతిక బీజాలను విద్యాలయంలో నాటితే, అవి భవిష్యత్తులో సమగ్ర వ్యక్తిత్వంగా వికసిస్తాయి. అలాతీర్చిదిద్ద బడిన విద్యార్థులే రేపటి సమాజాన్ని నడిపించే నిజాయితీగల పౌరులుగానూ, నిబద్ధత కలిగిన అధికారులుగానూ, దేశానికి సేవచేసే నాయకులుగానూ అవతరిస్తారు. అవినీతి రహిత సమాజం ఒక కలలా కనిపించినా,ఆ కలను నిజం చేయడం అసాధ్యం కాదు. ఈమార్పు ఒకరి కృషితో కాదు, కోట్లాది ప్రజల చైతన్యంతోనే సాధ్యం అవుతుంది. ప్రతి ఓటరులో నిజాయితీ, ప్రతి పౌరుడిలో బాధ్యత ప్రతిఫలించిన క్షణం నుంచే ఆమార్పు ప్రారంభమవుతుంది.అందరం సమైక్యంగా సంకల్పించి ముందడుగు వేసినప్పుడే అవినీతిరహిత భారతం దూరపు కలలా కాకుండా సాకారమైన వాస్తవంలా నిలుస్తుంది. ప్రతిఒక్కరూ తమ పరిధిలో చిన్నచిన్న అడుగులు వేస్తూ అవినీతిరహిత ఆలోచనతో ముందుకుసాగితే, ఆ చిన్నచిన్న అడుగులే ఒక మహా విప్లవానికి నాందిఅవుతాయి. రాబోయే తరాలకు నైతికతతో కూడిన సమాజాన్ని, సుపరిపాలనను అందించగలిగితే, వారు ప్రశాంతంగా గర్వంగా జీవించే అవకాశాన్ని పొందుతారు.*

ననుబోలు రాజశేఖర్

భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా గుర్తింపు పొందింది. కానీ ప్రజాస్వామ్యం అంటే కేవలం ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓటు వేసుకోవడమే కాదు. పారదర్శకత్వం, న్యాయబద్ధత, అవినీతి రాహిత్యం, ప్రజా సంక్షేమం, సమాజ అభివృద్ధి వంటి లక్ష్యాలతో ప్రభుత్వాలు పరిపాలన జరపడం అనే లోతైన అర్థం ప్రజాస్వామ్యంలో దాగి ఉంది. ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వంలోని అన్ని వ్యవస్థలు నియమ నిబంధనలకు కట్టుబడి నిజాయితీతో విధులు నిర్వహించినప్పుడే ప్రజాస్వామ్యం మూల సిద్ధాంతాన్ని ప్రభుత్వాలు పాటించినట్లు అవుతుంది. అయితే, దశాబ్దాలుగా మారుతూ వస్తున్న ప్రభుత్వాలు, వాటికి అనుబంధంగా పనిచేస్తున్న వ్యవస్థలు ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయన్న వార్తలను వింటున్నాం, దృశ్యాలను కూడా చూస్తున్నాం. ఇది ఒక కఠినమైన వాస్తవం. అందుకే ఈ రాజకీయ సామాజిక పరిస్థితులను పరిశీలిస్తుంటే, దశాబ్దాలుగా ఒక ప్రశ్న మాత్రం మనసును తాకకుండా ఉండదు. అదేమిటంటే, అవినీతిరహిత పరిపాలన నిజంగా ఎప్పటికైనా సాధ్యమవుతుందా? లేక అది ప్రజాస్వామ్యపు శాశ్వత కలగానే మిగిలిపోతుందా? ఎన్నికలు జరిగే తీరే అవినీతికి మూలమా? ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ముఖ్యమైన భాగం. కానీ నేటి వాస్తవంలో, ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసే రాజకీయ నాయకులకు ఆ వందల కోట్ల డబ్బు ఎక్కడి నుండి వస్తుంది? ఆ డబ్బు వారు అవినీతిరహిత మార్గంలో సంపాదించిందేనా?, గెలిచిన తర్వాత ఆ డబ్బును తిరిగి సంపాదించుకునేందుకు అవినీతి మార్గాలను ఆశ్రయించకుండా ఉంటారా?అనేప్రశ్నలు మన ముందుకు వస్తూనే ఉంటాయి. ఈ ప్రశ్నలన్నింటికీ నిష్పక్షపాతంగా సమాధానాలు వెతికితే, అవినీతికి మూలం ఎక్కడుందో మనకు స్పష్టమవుతుంది. వందల కోట్లను ఖర్చు పెడితే గాని గెలవని పరిస్థితులు ఏర్పడుతున్న ఈ రాజకీయ వ్యవస్థలో, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా ఒక విధంగా బాధితులే అని చెప్పవచ్చు. అవినీతి సంపదకి పునాది ఎన్నికల ఖర్చేనా? ఒక వ్యక్తి తన వృత్తిలో నిజాయితీగా కష్టపడి సంపాదించగలిగేది పరిమిత సంఖ్యలో లక్షలు, లేదా కోట్లు మాత్రమే. కానీ రాజకీయాల్లో మాత్రం ఐదు సంవత్సరాల పరిమిత కాలంలోనే వందల, వేల కోట్లను సంపాదించడం సాధారణ విషయం అయిపోయింది. జీవితాంతం కష్టపడినా ఒక మనిషి సంపాదించలేనన్ని కోట్లు,రాజకీయాల్లో ఐదేళ్లలో ఎలా సాధ్యం? దానికి ప్రధాన కారణం ఎన్నికల వ్యవస్థ. మళ్లీ గెలవాలంటే వందల కోట్లు ఖర్చు పెట్టాల్సిందే. ఆ ఖర్చును తిరిగి సంపాదించాలనే రాజకీయనాయకుల లక్ష్యం వలన, ప్రభుత్వ వ్యవస్థలతో పాటు అనేక ప్రైవేటు వ్యవస్థలు కూడా ఈ అవినీతిచక్రంలో భాగస్వాములు అవుతున్నాయి. అంతేకాదు, వందల కోట్ల సంపాదనకు అనేక అవినీతి పరుల, సంఘవిద్రోహశక్తుల సహకారం అవసరం అవుతుంది. అందుకే వారిని పెంచిపోషించే పరిస్థితి రాజకీయ నేతలకు తప్పనిసరి అవుతోంది. ఈ విధంగా ఎన్నికల్లో



ఖర్చు చేసిన వందల కోట్లు తిరిగి సంపాదించాలనే రాజకీయ నాయకుల కోరికే, అన్ని వ్యవస్థలు అవినీతి మయం కావడానికి అసలు మూలకారణం. కొనడానికి అమ్మడానికి ఓటు ఆట వస్తువా? ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలే పరిపాలించే ప్రభుత్వమని అంటారు. కానీ నేటి పరిస్థితుల్లో ఎన్నికల గెలుపుకు వందల కోట్ల రూపాయల స్థూల పెట్టుబడి అవసరమవుతున్నది. ఫలితంగా ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఓట్లు కొనుగోలు చేసే రాజకీయ నాయకులకూ, ఆ డబ్బులు ఆశించి అమ్మేప్రజలకూ మధ్య ఒక ఆటవస్తువుగా మారిపోయింది. ఎన్నికల ముందు రోజు డబ్బు, మద్యం, బహుమతులు పంచడం, వాటిని స్వీకరించడం ఒక వింత సంప్రదాయ పండుగగా మారింది. ఈ అపసంప్రదాయం ఒకవైపు నైతిక విలువలను, సమాజ అభివృద్ధిని దెబ్బతీస్తే, మరోవైపు విద్యావంతులైన నిజాయితీ గల నాయకులు ఎన్నికల రంగంలోకి రావడానికి అడ్డంకిగా మారుతోంది. పారదర్శక పరిపాలన అందించవలసిన నాయకులే అవినీతి సంపదకు ఆశపడితే, సామాన్యుల నుంచి ఉన్నతాధికారుల వరకు వారిని అనుసరించడం సహజం. ప్రజలకు మార్గదర్శకులై చైతన్య పరచాల్సిన నాయకులే అవినీతి చేస్తే, సమాజం-దేశం అవినీతి రహితంగా ఎలా ఉంటుంది? అవినీతి సర్వసాధారణ భావనగా మారుతుందా? మెల్లిగా అవినీతి పెద్ద నేరం కాదులే, మనమే కాదు అందరూ చేస్తున్నారు అనే అభిప్రాయం సమాజంలో బలపడుతున్న తరుణంలో, అవినీతి రహిత సమాజం సాధ్యమా? అనే సందేహం కలుగుతుంది. ఇది పూర్తిగా అసాధ్యం కాదు, కానీ చాలా కష్టసాధ్యమైనలక్ష్యం. అవినీతి రహిత పాలన సాధించాలంటే ముందుగాప్రజల్లో డబ్బుకు ఓటు వేయకూడదనే అవగాహన పెరగాలి. అలాగే ప్రజలందరూ మేము ఓటుకు నోటుతీసుకోము అనేస్వచ్ఛంద ప్రతిజ్ఞ చేసుకోవాలి. రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ఖర్చుల లెక్కల్లో పారదర్శకత చూపాలి. అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే న్యాయవ్యవస్థ ఉండాలి. ఈ విధానాలు ఇప్పటికే ఉన్నప్పటికీ వాటిని కఠినంగా అమలు చేసే నిబద్ధతను ఎన్నికల నిర్వహణ సంస్థలు, అవినీతిని అరికట్టే సంస్థలు, న్యాయస్థానాలు తీసుకోవాలి. అవినీతి రహిత సమాజ నిర్మాణంలో విద్యావ్యవస్థ పాత్ర ఏమిటి? అవినీతి రహిత సమాజ నిర్మాణంలో విద్యావ్యవస్థే మూల స్తంభం అని చెప్పడం అతిశయోక్తి కాదు. చిన్ననాటి నుంచే విద్యార్థుల మనసుల్లో సత్యం-అసత్యం, నీతి-అవినీతి మధ్య తేడాను బోధించినప్పుడు, వారు విలువలతో నిండిన వ్యక్తులుగా ఎదుగుతారు. నిజాయితీ, బాధ్యత, పౌర ధర్మం వంటి నైతిక బీజాలను విద్యాలయంలో నాటితే, అవి భవిష్యత్తులో సమగ్ర వ్యక్తిత్వంగా వికసిస్తాయి. అలాతీర్చిదిద్ద బడిన విద్యార్థులే రేపటి సమాజాన్ని నడిపించే నిజాయితీ గల పౌరులుగానూ, నిబద్ధత కలిగిన అధికారులుగానూ, దేశానికి సేవచేసే నాయకులుగానూ అవతరిస్తారు. అవినీతి రహిత సమాజం ఒక కలలా కనిపించినా, ఆ కలను నిజం చేయడం అసాధ్యం కాదు. ఈమార్పు ఒకరి కృషితో కాదు, కోట్లాది ప్రజల చైతన్యంతోనే సాధ్యం అవుతుంది. ప్రతి ఓటరులో నిజాయితీ, ప్రతి పౌరుడిలో బాధ్యత ప్రతిఫలించిన క్షణం నుంచే ఆ మార్పు ప్రారంభమవుతుంది.అందరం సమైక్యంగా సంకల్పించి ముందడుగు వేసినప్పుడే అవినీతి రహిత భారతం దూరపు కలలా కాకుండా సాకారమైనవాస్తవంలా నిలుస్తుంది. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో చిన్న చిన్న అడుగులు వేస్తూ అవినీతిరహిత ఆలోచనతో ముందుకు సాగితే, ఆ చిన్నచిన్న అడుగులే ఒక మహా విప్లవానికి నాంది అవుతాయి. రాబోయే తరాలకు నైతికతతో కూడిన సమాజాన్ని,సుపరిపాలనను అందించగలిగితే, వారు ప్రశాంతంగా గర్వంగా జీవించే అవకాశాన్ని పొందుతారు. అదే మనం కలిసికట్టుగా నిర్మించాల్సిన నిజమైన భవిష్యత్తు. ●

# శ్లాబ్‌ల కుదింపు మధ్యతరగతికి ఉపశమనమేనా!



డాక్టర్ తిరునహరి శేషు

పరోక్ష పన్నుల వ్యవస్థలో పారదర్శకతను పెంచటానికి, పన్నుఎగవేతదారులను నియంత్రించడానికి వస్తువులు, సేవలు, అమ్మకాలు, వినియోగంపై విధించే ఒక సమగ్రమైన ఏకీకృత అమ్మకం పన్నుని 101 వ రాజ్యాంగ సవరణ ద్వారా జూలై 1, 2015 నుండి భారత ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. జి ఎస్ టి లాంటి పన్నుల వ్యవస్థ అమలులోకి వచ్చిన తర్వాత దేశంలో పన్నుల విస్తృతి పెరగటంతో పాటు ప్రభుత్వ ఆదాయం వేల కోట్ల రూపాయల నుండి లక్షల కోట్ల రూపాయలకి పెరిగినది. ప్రస్తుతం ప్రతినెల జిఎస్‌టి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి రెండు లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనే విషయాన్ని గమనించాలి. జిఎస్‌టి లాంటి ఏకీకృత పన్నుల వ్యవస్థ అమలలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజల కంటే లక్షల కోట్ల రూపాయల ఆదాయం పెంచుకోవటం ద్వారా ప్రభుత్వాలకే ఎక్కువ మేలు జరిగిందనే విమర్శలు కూడా వినపడినాయి. 5, 12, 18, 28 స్లాబ్‌లతో ప్రారంభమైన జిఎస్‌టి పన్నుల వ్యవస్థని 5,18 స్లాబ్‌లకే పరిమితం చేసి 12, 28 స్లాబ్‌లను ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిఎస్‌టిని రెండు స్లాబ్‌లకే కుదించాలనే నిర్ణయం వలన సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలకి మేలు జరుగుతుందని, 175 రకాల వస్తు, సేవల ధరలు తగ్గుతాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెబుతున్నారు. చపాతి, పిజ్జా బ్రెడ్, చనా, పరోటా, పన్నీరు లాంటి నిత్యావసర వస్తువుల పైన నోట్‌బుక్స్, పెన్సిల్స్ జీవిత బీమా, వ్యక్తిగత ఆరోగ్య భీమా లాంటి వస్తువులు, సేవలపై జీరో జిఎస్‌టి వలన సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకి ఉపశమనం కలుగుతుంది. వెన్న, నెయ్యి, చెప్పులు,సైకిళ్ళు, కాఫీ, హ్యాండీ క్రాఫ్ట్స్, కార్పెట్స్, డయాబెటిక్ ఫుడ్, డయాగ్నస్టిక్ కిట్స్ లాంటి 99 శాతం వస్తువులను 12 శాతం స్లాబ్ నుండి ఐదు శాతం స్లాబ్‌కి మార్చటం వలన అనేక రకాల వస్తువుల ధరలు తగ్గుముఖం పడతాయి. హెయిర్ ఆయిల్, టూత్‌పేస్ట్, టూత్ బ్రష్, షాంపూ, చాక్లెట్స్, ఐస్ క్రీమ్స్, సేవింగ్ క్రీమ్, లాంటి వస్తువుల ధరలు డీజిల్



కార్లు, త్రీ వీలర్స్, మోటార్ సైకిళ్ల లాంటి వాహనాల ధరలు టీవీలు, ఏసీలు,వాషింగ్ మిషన్ లాంటి గృహోపకరణాల ధరలు ట్రాక్టర్ విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, సాగు యంత్రాలు లాంటి రైతాంగం ఉపయోగించే పరికరాల ధరలు కూడా తగ్గనున్నాయి. జిఎస్‌టి స్లాబ్‌ల కుదింపు వలన ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడకుండా జాగ్రత్తలు తీసుకునే క్రమంలో ప్రత్యేక వస్తువులు, లాప్ సైడెడ్ ప్రొడక్షన్, విలాస వస్తువులైన ఖరీదైన వాహనాలు, సిగరెట్స్, సిగార్, కూల్ డ్రింక్స్, టొబాకో, పాన్ మసాలా, కేఫినేటెడ్ బివరేజస్ లాంటి వస్తువులపై 40శాతం జిఎస్‌టి పన్నుని ప్రతిపాదించారు. అన్ని రకాల వస్తు, సేవల పైన జిఎస్‌టి వేయటం వలన ఉత్పన్నమైన పన్నుల భారం నుండి ఉపశమనం కలిగించాలని గతంలో వినియోగదారులు ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోని ప్రభుత్వం వినియోగదారులపై మరింత పన్ను భారాన్ని మోపిందే కానీ ఎప్పుడూ తగ్గించలేదు. కానీ హఠాత్తుగా ప్రభుత్వం ఇప్పుడే ఎందుకు జిఎస్‌టి స్లాబ్‌లను తగ్గించింది అనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. భారతదేశ ఎగుమతులపై ట్రంప్50శాతం సుంకాలు విధించటం వలన విదేశీ ఎగుమతులు, వినియోగం తగ్గే ప్రమాదం ఏర్పడింది. కాబట్టి ఈసమస్య నుండి బయటపడటానికి స్వదేశీ వినియోగాన్ని, డిమాండ్‌ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి స్లాబ్‌లను కుదించడమే కాదు కొన్ని వస్తువులను జిఎస్‌టి పరిధి నుండి కూడా మినహాయించిందని చెప్పాలి. జిఎస్‌టి లోని రెండు స్లాబ్‌లను రద్దు చేయటం వలన దరిదాపు కేంద్ర ప్రభుత్వానికి నెలకి 48 వేల కోట్ల రూపాయల పన్ను ఆదాయం తగ్గుతుంది. అంటే వినియోగదారుల వద్ద ప్రోగు పడిపోయిన ఆ ఆదాయంతో వినియోగం పెంచాలని ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తుంది. మారిన అభివృద్ధి వ్యూహంలో భాగంగా ఒకనాడు పొదుపులను ప్రోత్సహించిన ప్రభుత్వాలు నేడువినియోగాన్నిప్రోత్సహిస్తున్నాయి కాబట్టి ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాల వలన ఎదురయ్యే సమస్యలను అధిగమించటం దేశీయ వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం జిఎస్‌టి స్లాబ్‌లను కుదించిందనే అభిప్రాయాలు కలుగుతున్నాయి. ఏది ఏమైనా జిఎస్‌టిస్లాబ్‌లను కుదించాలనే ప్రభుత్వ నిర్ణయం వలన వినియోగదారులపై పన్ను భారం తగ్గటమే కాదు ధరలు తగ్గి ప్రజల కొనుగోలు శక్తి పెరిగి వస్తు, సేవల డిమాండ్ కూడా పెరిగి తద్వారా పెట్టుబడులు పెరుగుతాయని ట్రంప్ ప్రతీకార సుంకాల వలన ఉత్పన్నమయ్యే సమస్యలను అధిగమించవచ్చని ప్రభుత్వం ఆశిస్తుంది. ●

# హైడ్రోజన్ రైలుకు గ్రీన్ సిగ్నల్ వచ్చేనా?


డి జె మోహన రావు

భారత రైల్వే వ్యవస్థలో త్వరలో ఒక విప్లవాత్మక మార్పు రాబోతోంది. మొదట బొగ్గుతో నడిచే ఆవిరి ఇంజిన్ల స్థానంలో డీజిల్ లోకోమోటివ్‌లు వచ్చాయి. ఆపై పెరుగుతున్న ఇంధన ఖర్చుల వల్ల విద్యుదీకరణకు ప్రాధాన్యత పెరిగింది. ఇప్పుడు, గ్రీన్ ఎనర్జీ వైపు దృష్టి సారించి హైడ్రోజన్ రైళ్ల శకానికి నాంది పలకబోతోంది. ఈమార్పు కేవలం సాంకేతిక పురోగతిని మాత్రమే కాకుండా, దేశస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను కూడా ప్రతిబింబిస్తుంది. ఈ దిశగా మన దేశం తన మొదటి హైడ్రోజన్ రైలును ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. దేశ మొదటి హైడ్రోజన్ శక్తితో నడిచే కోచ్ (డ్రైవింగ్ పవర్ కార్) చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో విజయవంతంగా పరీక్షించబడింది. ఈ రైళ్లు దేశవ్యాప్తంగా విద్యుత్ సౌకర్యం లేని కొండమార్గాల్లో నడపడానికి ఉద్దేశించబడ్డాయి. పర్యావరణ అనుకూల రవాణా దిశగా ఇది ఒక చరిత్రాత్మక అడుగు. 2030నాటికి నికర సున్నా కార్బన్ ఉద్గారాలను సాధించాలనే దేశ లక్ష్యంలో ఇది ఒక ముఖ్యమైన భాగం. ఇది కేవలం ఒక సాంకేతిక పురోగతి మాత్రమే కాదు, భవిష్యత్తుకు శక్తినిచ్చే భారత విధానంలో ఓ మౌలిక మార్పు. 'రైల్వేస్ కోసం హైడ్రోజన్' అనే పేరుతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ దేశంలో విస్తారమైన రైల్వే వ్యవస్థను మార్చడానికి సిద్ధంగా ఉంది. హర్యానాలో జరిపిన ఒక పైలట్ ప్రాజెక్ట్‌తో ప్రారంభించి, పర్యావరణ అనుకూల ప్రయాణానికి ఇది కొత్త మార్గాన్ని వేసింది. ఈ క్రమంలో హైడ్రోజన్ శక్తితో నడిచే రైళ్లను ఉపయోగించే ఐదవ దేశంగా భారతదేశం జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాల సరసన చేరనుంది. హైడ్రోజన్ రైలు ఆధునిక ఇంజనీరింగ్ అద్భుతం. 'కొరాడియా ఐలింట్' అనేది హైడ్రోజన్ ఇంధనంతో నడిచే ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రయాణీకుల రైలు. సాంప్రదాయ రైళ్లకు పూర్తిగా భిన్నంగా ఉంటుంది. డీజిల్ ఇంజిన్లు ఇంధనం మండించి శక్తిని ఉత్పత్తి చేస్తే, హైడ్రోజన్ రైళ్లు ఫ్యూయల్ సెల్‌లో జరిగే విద్యుత్ రసాయన చర్య ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రక్రియలో హైడ్రోజన్ వాయువు, గాలిలోని ఆమ్లానితో కలిసి విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్ రైలు మోటార్లను నడిపిస్తుంది. ఫలితంగా కేవలం నీరు, వేడి మాత్రమే బయటకు వెలువడుతాయి. ఇందులో వాయు కాలుష్యం లేకపోవడం వల్ల ఇది పర్యావరణానికి అత్యంత అనుకూలం. కార్బన్ డై ఆక్సైడ్‌కు బదులుగా నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తుంది. ఇది మొదట జర్మనీలో సెప్టెంబర్ 2022లో




ప్రవేశపెట్టబడింది. నేడు జపాన్, ఫ్రాన్స్ వంటి అనేక దేశాలు ఈ సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నాయి. ఇప్పుడు భారత్ కూడా ఆ జాబితాలో తన ముద్ర వేసుకోబోతోంది. మన దేశం రూపొందిస్తున్న రైలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు. 1200 హార్స్‌పవర్ శక్తితో గంటకు 110 కి.మీ వేగంతో 2,600మందికిపైగా ప్రయాణికులను తీసుకెళ్ళగలదు. యూరప్‌లో నడుస్తున్న రైళ్ల శక్తి 600 నుండి 800 హార్స్‌పవర్ వరకు మాత్రమే ఉండగా మన రైలు వాటిని మించి నిలుస్తోంది. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, రీసెర్చ్ డిజైన్ అండ్‌స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ సహకారంతో స్వదేశంలోనే అభివృద్ధి చేస్తున్నారు. 'హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్' చొరవ కింద 35 హైడ్రోజన్ శక్తితో నడిచే రైళ్లను మోహరించాలనే భారతీయ రైల్వేల విస్తృత లక్ష్యంలో ఈ హైడ్రోజన్ కోచ్ భాగం. ఒక రైలుకు సుమారు 80 కోట్లు. అలాగే ఒక్కో రూట్‌కు గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అదనంగా 70 కోట్లు ఖర్చవుతాయి. ఈ ప్రాజెక్ట్ ఆధునిక తయారీలో భారతదేశ స్వావలంబనను స్పష్టంగా చూపిస్తూ మన ఇంజినీరింగ్ సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. భారతీయ రైల్వేలు ఇప్పటికే ఉన్న డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్‌ను హైడ్రోజన్ ఇంధన సెల్‌తో తిరిగి అమర్చడానికి ఒక పైలట్‌ప్రాజెక్ట్‌ను కూడా ప్రారంభించాయి. గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుతో సహా ఈ ప్రాజెక్ట్ 111.83 కోట్ల వ్యయంతో అమలు చేయబడుతోంది. ఉత్తర రైల్వేలోని జింద్ సోనిపట్ విభాగంలో నడపడానికి ప్రణాళిక కూడా చేయబడింది. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా సామాజికంగా, ఆర్థికంగా కూడా ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, ఇంధన కేంద్రాల ఏర్పాటు వంటి రంగాల్లో కొత్త ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణతో స్థానిక ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తుంది. పరిశుభ్రమైన రవాణా వలన నగరాల్లో గాలికాలుష్యం తగ్గి, ప్రజా ఆరోగ్యం మెరుగవుతుంది.ఇది దీర్ఘకాలంలో వైద్యఖర్చులను కూడా తగ్గిస్తుంది. అంతేకాకుండా హైడ్రోజన్ రైళ్లు నిశ్శబ్దంగా ఉంటాయి. ఇది ప్రయాణికులకు సున్నితమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది. పర్యావరణ ప్రయోజనాలు స్పష్టంగా ఉన్నప్పటికీ హైడ్రోజన్ రైళ్ల భద్రతపై చర్చలు కొనసాగుతున్నాయి.హైడ్రోజన్ అత్యంత మండే స్వభావం కలది. కానీ, ఆధునిక ఇంజినీరింగ్ దాని ప్రమాదాలను తగ్గించడానికి అనేకభద్రతా లక్షణాలను అనుసంధానించింది. మండే ప్రక్రియకు బదులుగా ఎలక్ట్రోకెమికల్ రియాక్షన్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఫ్యూయల్ సెల్స్ వాడకం ఒక ముఖ్యమైన భద్రతా చర్య. అయినప్పటికీ వివిధ వాతావరణాలలో పూర్తి భద్రతను నిర్ధారించడానికి మరింత పరిశోధన జరుగుతోంది. హైడ్రోజన్ రైళ్ల అతిపెద్ద ప్రతికూలత వాటి అధిక ఉత్పత్తి ఖర్చు.అలాగే హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ,ఇంధనం నింపడానికి భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడి అవసరం. ●

# నేపాల్ హింసలో చిక్కుకున్న భారత్ వాలీబాల్ క్రీడాకారిణి



**ఖాట్మండు, సెప్టెంబరు 10:** నేపాల్‌లో జెన్‌జడ్ నిరసనలు హింసకు దారితీశాయి. పొఖారా ప్రాంతంలోని ఓ హోటల్‌పై కూడా నిరసనకారులు దాడి చేశారు. దాంతో ఆ హోటల్‌లో బస చేస్తున్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ సాయం కోసం అర్థించారు. భారత ప్రభుత్వం తనకు సాయం చేయాలని ఓ వీడియోలో మొరపెట్టుకున్నారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'నా పేరు ఉపాసన గిల్. వాలీబాల్ లీగ్ కోసం నేపాల్‌కు వచ్చాను. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెంట పడ్డారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవు. రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తు న్నాయి. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగల బెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు చాలామంది సాయం కోసం ఎదురుచూస్తున్నారు' అని గిల్ ఆ వీడియోలో ఆవేదనచెందారు. ఇప్పటికే నేపాల్‌లో ఉన్న భారతీ యులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. కాగా నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు.

# డెంగ్యూ కేసులు 76% పెరిగే ముప్పు




## ఎన్.పినాస్ అధ్యయన వేదిక వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మానవాళి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని తాజా అధ్యయనం హెచ్చరించింది. వాతావరణ మార్పుల కారణంగా 2050 నాటికి ఆసియా, అమెరికా ఖండాల్లోని అనేక దేశాల్లో డెంగీ కేసుల సంఖ్య ఏకంగా 76 శాతం వరకు పెరిగే ప్రమాదం ఉందని అమెరికా శాస్త్రవేత్తలు తేల్చారు. వాతావరణ మార్పులకూ, డెంగీ వ్యాప్తికీ మధ్య ఉన్న ప్రత్యక్ష సంబంధాన్ని ఈ అధ్యయనం స్పష్టంగా చెప్పింది. వాషింగ్టన్, స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాలతో పాటు అమెరికా జాతీయ ఆర్థిక పరిశోధన బ్యూరోకు చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేపట్టారు. వారి విశ్లేషణ ప్రకారం, ఇది కేవలం భవిష్యత్తు ముప్పు మాత్రమే కాదు. ఇప్పటికే 1995 నుంచి 2014 మధ్యకాలంలో నమోదైన డెంగీ కేసుల్లో 18 శాతం పెరుగుదలకు వాతావరణ మార్పులే కారణమని తేలింది. దీనివల్ల ఏటా సగటున 46 లక్షల మంది అదనంగా డెంగీ బారిన పడుతున్నారని అంచనా వేశారు. డెంగీ వైరస్‌ను వ్యాపింపజేసే దోమలు వృద్ధి చెందడానికి, వ్యాధి వ్యాప్తికి సుమారు 27.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అత్యంత అనుకూలంగా ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. ప్రస్తుతం చల్లగా ఉన్న ప్రాంతాలు వేడెక్కుతున్న కొద్దీ అక్కడ డెంగీ వ్యాప్తి ఒక్కసారిగా పెరిగే ప్రమాదం ఉంది. మెక్సికో, పెరూ, బ్రెజిల్ వంటి దేశాల్లోని అధిక జనాభా కలిగిన చల్లని ప్రాంతాల్లో కేసుల సంఖ్య భారీగా పెరగవచ్చని అంచనా వేశారు. ఉష్ణోగ్రత ప్రభావం మేం ఊహించిన దానికంటే చాలా ఎక్కువగా ఉంది. ఉష్ణోగ్రతలో చిన్న మార్పు కూడా డెంగీ వ్యాప్తిపై పెద్ద ప్రభావాన్ని చూపుతుంది. వాతావరణ మార్పుల ప్రభావాన్ని మనం ఇప్పటికే చూస్తున్నామని శాస్త్రవేత్తల బృందానికి నేతృత్వం వహించిన వాషింగ్టన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరిస్సా చైల్డ్స్ తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల స్థాయిని బట్టి 2050 నాటికి డెంగీ కేసులు 49 నుంచి 76 శాతం వరకు పెరగవచ్చని ఈ అధ్యయనం హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో కేసుల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం కూడా ఉందని, దీనివల్ల దాదాపు 26 కోట్ల మంది ప్రజలు ప్రమాదంలో పడతారని పేర్కొంది. వాతావరణ మార్పులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం, దోమల నియంత్రణ, ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, కొత్త డెంగీ వ్యాక్సిన్లను అందుబాటులోకి తేవడం వంటి చర్యల ద్వారా ఈ ముప్పును తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ అధ్యయన వివరాలు ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.



## విశ్రాంతి లేకుండా ఎన్నికల కోసం పనిచేయాలి

### పార్టీ కేడర్‌తో సిఎం స్టాలిన్

**చెన్నై, సెప్టెంబరు 10:** అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యేవరకూ 'విశ్రాంతి' అనే మాట మరిచి, పార్టీ కోసం ముమ్మరంగా ప్రచారం చేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కార్యదర్శులకు డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన పిలుపునిచ్చారు. తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కార్యదర్శులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ పదేళ్ల అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో పాతాళానికి చేరుకున్న ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో ద్రావిడ తరహా డీఎంకే ప్రభుత్వం విజయం సాధించిందని, గడిచిన నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 11.19 శాతానికి పెరిగిందని, రాష్ట్రాన్ని పారిశ్రామికపరంగా అభివృద్ధి చేసే దిశగా ఇటీవల తాను జరిపిన జర్మనీ, ఇంగ్లండ్ దేశాల పర్యటలో భారీగా పారిశ్రామిక పెట్టుబడులను సమీకరించానని చెప్పారు. విదేశీ పర్యటనలో రూ.15,516 కోట్ల పెట్టుబడులు సమీకరించడంతో పర్యటన 'సూపర్ హిట్' అయ్యిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ట్రిలియన్ డాలర్లకు పెంచాలన్న లక్ష్యాన్ని త్వరగా చేరుకోవాలంటే పెట్టుబడుల సమీకరణ, విదేశీ పర్యటనలు చాలవని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగానే జూలై 3న 'ఏకతాటిపై తమిళనాడు' అనే ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ జిల్లా కార్యదర్శులు, నగర, పట్టణ శాఖ కార్యదర్శులే కాకుండా పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ ఇన్‌ఛార్జులు 'విశ్రాంతి' అనే మాటే మరచిపోవాలని, నిద్రాహారాలు కూడా పట్టించుకోకుండా పార్టీ అభ్యర్థులు, కూటమి అభ్యర్థుల విజయం కోసం తీవ్రంగా శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 15న అన్నాదురై జయంతి సందర్భంగా 68 వేల పోలింగ్ కేంద్రాల ఇన్‌ఛార్జులు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే, కూటమి అభ్యర్థుల విజయానికి పాటుపడతామని శపథం చేయాలన్నారు. అన్నాదురై జయంతి వేడుకలు తర్వాత సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.

# మీడియా మీట్‌లోనే కుప్పకూలిన ఆరోగ్యమంత్రి

**స్టాక్‌హోమ్, సెప్టెంబరు 10:** స్వీడన్ కొత్త ఆరోగ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎలిసబెత్ లాన్ ఆ పదవిలో చేరిన కొద్ది గంటల్లోనే అనారోగ్యానికి గురయ్యారు. ముఖ్యంగా మీడియా సమావేశంలో స్టేజ్ మీదే కుప్పకూలిపోయారు. 48 ఏళ్ల వయస్సు కలిగిన ఆమె స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్, క్రిస్టియన్ డెమోక్రాట్స్ పార్టీ నాయకురాలు ఎబ్బా బుష్‌తో కలిసి పాత్రికేయుల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ముఖ్యంగా ఆ వీడియోల్లో లాన్ ఒక అధికారి మాట్లాడుతున్న మాటలను శ్రద్ధగా వింటూ ఒక్కసారిగా ముందుకు పడిపోయారు. తన ముందుకు మైక్ స్టాండ్ ఉండగా దాని మీద నుంచే కింద పడ్డారు. ఈ విషయం గుర్తించిన ఎబ్బా బుష్ వెంటనే లాన్ వద్దకు పరుగెత్తి ఆమెను వెనక్కి తిప్పడానికి సహాయం చేశారు. ఆలోపే ఇతర అధికారులు, పాత్రికేయులు ఆమె చుట్టూ చేరి సహాయం అందించడానికి ప్రయత్నించారు. కానీ అప్పటికే లాన్ స్పృహ కోల్పోయి ఉండగా వెంటనే సిబ్బంది ఆమె ముఖంపై నీళ్లు చల్లారు. ఆ తర్వాత కాసేపటికే ఆమెకు స్పృహ రాగా తనకేమీ కాలేదని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా ఘటన జరిగిన కాసేపటికే ఎలిసబెత్ లాన్ తిరిగి మీడియా సమావేశానికి వచ్చారు. తనకేమీ కాలేదని, రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గినప్పుడు తనకిలా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే కళ్లు తిరిగి పడిపోవడం వల్ల తనకు ఎలాంటి గాయాలు కూడా కాలేదని ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నాని స్పష్టం చేశారు. ప్రశ్నలుసమాధానాల సెషన్‌ను కూడా రద్దు చేశారు. మాజీ మంత్రి అక్కో అంకర్‌బెర్గ్ జోహాన్సన్ రాజీనామా చేయగా లాన్ ఆరోగ్య మంత్రిగా నియమితులు అయ్యారు. జోహాన్సన్ మూడు సంవత్సరాలు ఈ పదవిలో పనిచేశారు. 1986లో స్వీడిష్ క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీతో తన వృత్తిని ప్రారంభించారు. ఎలిసబెత్ లాన్ క్రిస్టియన్ డెమోక్రాట్స్ పార్టీలో చాలా కాలం నుంచి సభ్యురాలిగా ఉన్నారు. ఆమె ఇంతకు ముందు 2019 నుంచి గోటెన్‌బర్గ్‌లో మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశారు. అలాగే ఆమె శాంతి, అభివృద్ధి అధ్యయనాలు, రాజకీయ శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ చేశారు. అంతేకాకుండా ఆమె



క్యాబినెట్ ఆఫీస్‌లో డిప్యూటీ డైరెక్టర్‌గా కూడా పని చేసి..ఆరోగ్య సంరక్షణ బాధ్యత విచారణలో పాల్గొన్నారు. ఈ సంఘటనలు ప్రజారోగ్య సంరక్షణపై, అలాగే ప్రజా నాయకుల ఒత్తిడితో కూడిన పని వాతావరణంపై చర్చకు దారితీస్తున్నాయి.

ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజా నాయకులకు పని ఒత్తిడి తగ్గించడానికి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రభుత్వాలు మరింత శ్రద్ధ వహించాలని అంటున్నారు.

# భారత్, చైనాలపై 100% సుంకాలు వేయండి

## ఇయూ దేశాలపై ట్రంప్ ఒత్తిడి



**వాషింగ్టన్, సెప్టెంబరు 10:** భారత్,చైనాలపై నూరుశాతంసుంకాలు విధించాలని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ యూరోపియన్ కూటమి దేశాలను డిమాండ్‌చేస్తున్నారు. దీనివల్ల రష్యా ఉక్రెన్‌పై చేస్తున్న యుద్ధాన్ని నివారించగలుగుతామని చెపుతున్నారు. ఈ రెండుదేశాల దిగుమతులపై 100శాతం సుంకాలు వేయాలని ఈయూను కోరారు. రష్యాపై ఆంక్షలు విధించే అంశానికి సంబంధించి సీనియర్ అమెరికన్ ఈయూ అధికారులు వాషింగ్టన్‌లో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఈయూ అధికారులతో ట్రంప్ కాన్ఫరెన్స్ కాల్‌లో మాట్లాడి రష్యాపై ఆర్థిక ఒత్తిడి తెచ్చేందుకు భారత్, రష్యాలపై 100శాతం సుంకాలు వేయాలని కోరారు. చమురు కొనుగోలు చేయడం నిలిపివేస్తామనేవరకూ ఈ ట్యారిఫ్‌లను కొనసాగించాలన్నారు. మేం ఇలాచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ యూరోపియన్ భాగస్వాములతోకలిసి ముందుకు వస్తేనే దీన్ని అమలుచేయగలుగుతామని యుఎస్ అధికారి ఒకరు అన్నారు. అమెరికా సూచనలు అమలుచేసేందుకు తాము సిద్ధమేనని ఈయూ అధికారులు చెప్పినట్లు అమెరికా అధికారులు ప్రస్తావిస్తున్నారు. ఉక్రెయిన్‌లో సత్వరమే శాంతిని నెలకొల్పాలనిఈయూ కూడా భావిస్తోందని, ఈక్రమంలో రష్యాపై ఒత్తిడి అనివార్యమని ట్రంప్ అన్నారు. అయితే భారత్ చైనాలపై ఆంక్షలు విధిస్తే ఎదురయ్యే పరిణామాలపై వారు చర్చలుజరుపుతూన్నారు. రష్యానుంచి చమురు కొనుగోలుచేస్తుండటంపై భారత్,చైనాలపై ట్రంప్ కొన్నిరోజులుగా గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత్‌పై 50శాతం సుంకాలు విధించారు. ఎస్సీఓ సదస్సుకు భారత ప్రధానిమోడీచైనాలోపర్యటించిన సందర్భంగా చైనా, రష్యా, భారత్ అగ్రనేతల ముచ్చట్లు ట్రంప్‌తో పాటు అమెరికన్లను కూడా కలవరపరిచాయి. భారత్‌తో నెలకొన్న వాణిజ్య అడ్డంకులు తొలగించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియాలో పోస్టుపెట్టారు. ప్రధానిమోడీతో చర్చించేందుకు తాను ఎదురుచూస్తున్నానని ఆ పోస్టులో పేర్కొన్నారు.

# ఫ్రాన్స్‌లో వెల్లువెత్తిన నిరసనలు

## బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రజల్లో పెల్లుబికిన ఆగ్రహం




**ప్యారిస్,సెప్టెంబరు 10:** రాజకీయ అనిశ్చితి నెలకొన్న ఫ్రాన్స్‌లో తాజాగా భారీ ఎత్తున నిరసనలు చెలరేగాయి. ఫ్రాన్స్ ప్రభుత్వం తెచ్చిన బడ్జెట్ ప్రతిపాదనలను వ్యతిరేకంగా వేలాది మంది నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. బ్లాక్ ఎవ్రీథింగ్ పేరుతో పెద్ద ఎత్తున వీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆర్థిక, రాజకీయ సంక్షోభం, సమాజంలో నెలకొన్న అశాంతి కారణంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా లక్షలాది మంది స్థానికులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. పారిస్ సహా ప్రధాన నగరాల్లో నిరసనకారులు రోడ్లను దిగ్బంధించారు. వాహనాలకు నిప్పు పెట్టారు. పశ్చిమ నగరమైన రెన్నెస్‌లో నిరసనకారులు ఓ బస్సును తగలబెట్టారు. రంగంలోకి దిగిన అధికారులు ఆందోళనకారులను అడ్డుకునేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఇప్పటి వరకూ దాదాపు 200 మందిని అరెస్ట్ చేసినట్లు అంతర్గత మంత్రి బ్రూనో రిటైల్లో ప్రకటించారు. అంతేకాదు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలను మోహరించినట్లు చెప్పారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మరోవైపు ఫ్రాన్స్ నూతన ప్రధానిగా సెబాస్టియన్ లెకోర్నూ నియమితులైన విషయం తెలిసిందే. విశ్వాసపరీక్షలో ప్రధాని బేరో ఓటమిపాలవటంతో రక్షణమంత్రిని కొత్త ప్రధానిగా ఎంపికచేశారు. ఏడాది వ్యవధిలో ఫ్రాన్స్‌లో ప్రధానిగా బాధ్యత చేపట్టిన నాలుగో వ్యక్తిగా లెకోర్నూ నిలిచారు. అంతకుముందు బేరో ప్రతిపాదించిన విశ్వాస పరీక్షలో ఆయనకు వ్యతిరేకంగా 364 ఓట్లు, అనుకూలంగా 194 ఓట్లు వచ్చాయి.

# సహస్ర సీమాదళ్ భద్రతలో నేపాల్ సరిహద్దులు

**డెహ్రాడూన్, సెప్టెంబరు 10:** నేపాల్‌లో చెలరేగుతున్న జన్‌జడ్ నిరసనలను నిశితంగా పరిశీలిస్తున్న భారత్ అప్రమత్తమైంది నేపాల్‌లోని అశాంతిని ఆసరాగా చేసుకుని సంఘ విద్రోహ శక్తులు భారత భూభాగంలోకి ప్రవేశించి, సరిహద్దు రాష్ట్రాల్లో హింసను ప్రేరేపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. నేపాల్ సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల పోలీసులతో పాటు సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) బలగాలను అప్రమత్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలోని గౌరిఫంటా సరిహద్దు వద్ద భద్రతా దళాలు పోలీసు పోర్టును ఏర్పాటు చేశారు. నేపాలీ పౌరులను భారత భూభాగంలోకి అనుమ తించడం లేదు. అయితే, పొరుగు దేశంలోని భారతీయుల్ని మాత్రం స్వదేశంలోకి అనుమతిస్తున్నారు. అదేవిధంగా నేపాల్ కూడా భారతీయుల్ని తమ భూభాగంలోకి అనుమతించడం లేదు. సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు మూగబోయాయి.

# కెనడాకంటే జర్మనీ వైపు ఫోకస్ పెంచిన భారతీయ విద్యార్థులు

## వీసా నిబంధనలు కఠినతరం కావడమే కారణం

**టొరంటో, సెప్టెంబరు 10:** దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధమైన అత్యంత నిర్బంధ వీసా విధానాలను కెనడా ప్రస్తుతం అమలు చేస్తోంది. దీంతో 2025 విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు దాదాపు 80 శాతం మంది భారతీయ విద్యార్థుల దరఖాస్తులను తిరస్కరించింది. కెనడా తిరస్కరణలతో ప్రధానంగా ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని దేశాల విద్యార్థులపై ప్రభావం పడింది. దీంతో వారు ఇతర దేశాల్లోని ప్రముఖ యూనివర్సిటీలు, కాలేజీల్లో చేరడం మొదలుపెట్టారు. అక్కడ విదేశీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిగత భద్రత లభిస్తుంది. 2023 నుంచి కెనడా ప్రభుత్వం కఠినమైన స్టూడెంట్ వీసా నిబంధనలు, అడ్మిషన్ విధి విధానాలను అమల్లోకి తెచ్చింది. అయినప్పటికీ ఏటా ఎంతోమంది భారతీయ విద్యార్థులు కెనడా వీసాల కోసం అప్లై చేస్తున్నారు. అక్కడి యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందాలనే లక్ష్యంతో భాషా పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. ఇందుకోసం వివిధ ప్రిపరేషన్ కోర్సులు చేస్తున్నారు. ఈక్రమంలో ఎంతో డబ్బును ఖర్చు చేస్తున్నారు. అయినా కెనడా విద్యాసంస్థల్లో ప్రవేశాలు రాకపోవడంతో ఎంతోమంది భారతీయ విద్యార్థులు ఇతర దేశాల విద్యాసంస్థలను అన్వేషిస్తున్నారు. కెనడా యూనివర్సిటీల్లో చేరాలని భావించే విదేశీ విద్యార్థులు చూపించాల్సిన బ్యాంకు బ్యాలెన్స్ మొత్తాన్ని పెంచారు. ఇప్పుడు భారతీయ విద్యార్థులు ఇందుకోసం ఏకంగా రూ.12.73 లక్షలు చూపించాల్సి వస్తోంది. కఠినమైన భాషా పరీక్షలను సైతం రాయాల్సి వస్తోంది. భారతీయ విద్యార్థులు చదువుకుంటూ, పార్ట్ టైం ఉద్యోగాలు చేసుకునే మార్గాలపైనా పరిమితులను విధించారు. భారత్, చైనా వంటి దేశాల విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే 'స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్' వ్యవస్థను సైతం కెనడా మూసివేసింది. 2024లో ఉన్నత విద్య కోసం భారతీయ విద్యార్థులు ఆసక్తి చూపిన గమ్యస్థానంగా జర్మనీనిలుస్తోంది. భారతీయ విద్యార్థుల్లో 31శాతం మంది జర్మనీలో ఉన్నత విద్యను అభ్యసించడానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. కెనడాలో చదవాలని కోరుకునే మనదేశ స్టూడెంట్స్ సంఖ్య రెండేళ్ల వ్యవధిలో 18 శాతం నుంచి 9 శాతానికి తగ్గిపోయింది విదేశీ విద్యార్థుల ట్యూషన్ ఫీజులపైనే ఆధారపడి నడుస్తున్న కెనడాలోని విశ్వవిద్యాలయాలు, కాలేజీల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. కొన్నింటిని పెద్ద యూనివర్సిటీల్లో విలీనం చేస్తున్నారు. ఇంకొన్ని మూసివేత ముప్పును ఎదుర్కొంటున్నాయి. అక్కడి ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది. జర్మనీ యూనివర్సిటీలు, కాలేజీలకు సరిపడా ప్రభుత్వ నిధులు అందుతున్నాయి. విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను జర్మనీ సర్కారు ప్రోత్సహిస్తోంది. ఆంగ్ల భాష వచ్చిన భారతీయ విద్యార్థులకు సులభంగా ప్రవేశాలు కల్పిస్తున్నారు.



# 'పిండ ప్రదానం'పైనా బీహార్ ఎన్నికల రాజకీయాలు!

**గయా, సెప్టెంబర్ 10 :** బీహార్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పితృదేవతలకి సమర్పించే పిండ ప్రదానం మీద కూడా రాజకీయాలు నడుస్తున్నాయి. ఇదే అంశాన్ని విమర్శనాస్త్రంగా చేసుకుని బీహార్‌లోని రాష్ట్రీయ జనతా దళ్ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలకు దిగారు. ప్రధాని మోదీ గయాలో తన మాతృమూర్తికి చేయదల్చిన 'పిండ ప్రదానం' కార్యక్రమం మీద లాలూ యాదవ్ విమర్శలు గుప్పించారు. జనతా దళ్‌యునైటెడ్ అధ్యక్షుడు నీతీష్ కుమార్ రాజకీయ జీవితానికి 'పిండ ప్రదానం' చేయడానికి ఉద్దేశించిందంటూ లాలూ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు బీహార్ రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి. కాగా, ప్రధాని నరేంద్రమోదీ తన పుట్టిన రోజైన సెప్టెంబర్ 17వ తేదీన తల్లి దివంగత మీరాబెన్‌కి గయాలో పిండప్రదానం చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే లాలూ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక వీడియో షేర్ చేస్తూ, మోదీపై ఓట్ చోరీ ఆరోపణలు చేశారు. గయాలో మోదీ 13,000 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, రెండు రైళ్లను జెండా ఊపి ప్రారంభించడం ఓట్ చోరీలో భాగమేనని లాలూ యాదవ్ ఆరోపించారు. మోదీ రాష్ట్రంలో ఎన్నికల ముందు రాజకీయ లబ్ధి పొందేందుకు పలు రకాలుగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తల్లికి గయాలో పిండ ప్రదానం కూడా ఇలాంటిదేనన్నారు.

పిండ ప్రదానం అనే హిందూ సంప్రదాయాన్ని రాజకీయ కోణంలో ఉపయోగించడం ద్వారా మోదీ, బీహార్ లో కొత్త రాజకీయాలు చేస్తున్నారని లాలూ ప్రసాద్ యాదవ్ ఎద్దేవా చేశారు. నితీష్ కుమార్‌ను బీజేపీ, తన నీడలోకి లాగేసుకుందని కూడా లాలూ యాదవ్ అన్నారు.

# సంక్షిప్తంగా..

## సంవత్సరంలో 15 రోజులు మాత్రమే పనిచేసే రైల్వేస్టేషన్



**పాట్నా, సెప్టెంబర్ 10:** భారత్‌లో దాదాపు 7,500 రైల్వే స్టేషన్లు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. వీటిలో బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాలో అనుగ్రహ నారాయణ్‌రోడ్ ఘాట్ స్టేషన్ మాత్రం చాలా ప్రత్యేకం. ఎందుకంటే ఇది సంవత్సరంలో 15 రోజులే పని చేస్తుంది. అది కూడా పితృపక్షంలో ప్రజలు తమ పితృదేవతలను పూజించుకోవడానికి కావడం విశేషం. ఈ ఏడాది పితృపక్షం సెప్టెంబర్7న మొదలైంది. దీంతో అనుగ్రహ నారాయణ్‌రోడ్ ఘాట్‌స్టేషన్ సమీపంలోని పున్‌పున్ నదీ తీరంలో రెండు వారాలపాటు పిండ ప్రదానాలు జరగనున్నాయి. పున్‌పున్ నదికి ఆదిగంగ పున్‌పున్ అనే పేరు కూడా ఉంది. ఇది గంగా నది కంటే ప్రాచీనమైందని భావిస్తారు. ఈ 15 రోజులు ఈ ప్రాంతానికి దేశంలోని ప్రజలే కాకుండా విదేశాల నుంచి కూడా తరలివస్తారు. అందుకే ఇక్కడ ఈ నెల 21 వరకు రైళ్లు ఆగుతాయని అధికారులు తెలిపారు.

## పోలెండ్ ఎయిర్‌స్పేస్‌లోకి రష్యా డ్రోన్లు

**వార్సా,సెప్టెంబరు 10:** తమ వైమానిక క్షేత్రంలోకి ఎంటర్ అయిన రష్యా డ్రోన్లను కూల్చివేసినట్లు పోలాండ్ ప్రకటించింది. మంగళవారం రాత్రి సుమారు 19 రష్యా డ్రోన్లు పోలాండ్ ఎయిర్‌స్పేస్‌లోకి ప్రవేశించాయి. అయితే దాంట్లో నాలుగు డ్రోన్లను పోలాండ్ కూల్చినట్లు స్పష్టం అవుతున్నది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత మళ్లీ యుద్ధం చేసేందుకు పోలాండ్‌ను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని ఆ దేశ ప్రధాని డోనాల్డ్ టస్క్ తెలిపారు. పోలాండ్, నాటోకు చెందిన విమానం ద్వారా ఆ డ్రోన్లను కూల్చివేశారు. ఓ నాటో దేశం వైమానిక క్షేత్రంలో రష్యా డ్రోన్లను కూల్చడం ఇదే తొలిసారి. ఏడు డ్రోన్ల శకలాలు, గుర్తు తెలియని వస్తువులను పసికట్టామని పోలాండ్ హోంశాఖ మంత్రి వెల్లడించారు. అయితే నాటో దేశంలోకి కావాలనే డ్రోన్లను ఎంటర్ చేయించారేమో అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పోలాండ్ ఎయిర్‌స్పేస్‌లోకి డ్రోన్లు వెళ్లినట్లు వచ్చిన వార్తలను రష్యా దౌత్యవేత్త ఖండించారు. పోలాండ్‌లోని వార్సాకు రావాల్సిన విమానాలను ఆలస్యం చేశారు.

## ఆప్ ఎమ్మెల్యే అరెస్టుపై వెల్లువెత్తిన నిరసన



**శ్రీనగర్, సెప్టెంబరు 10:** దోడాకు చెందిన ఏకైక ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్ ఆ జిల్లా మేజిస్ట్రేట్ హర్విందర్ సింగ్ మధ్య వివాదం తలెత్తింది. గ్రామస్తుడికి అద్దె చెల్లించని ఆ ఎమ్మెల్యే ప్రజా దుర్వినియోగానికి పాల్పడ్డారని, అన్‌పార్లమెంటరీ భాష ఉపయోగించారని మేజిస్ట్రేట్ ఆరోపించారు. ఆప్ ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్‌పై కఠినమైన ప్రజా భద్రతా చట్టం (పీఎస్ఏ) కింద కేసు నమోదుకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఈ చట్టం కింద విచారణ లేదా ప్రాసిక్యూషన్ లేకుండా ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రెండేళ్లపాటు జైలులో ఉంచవచ్చు. కాగా, ఆప్ ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్ అరెస్ట్‌పై దోడా జిల్లాలో నిరసనలు వెల్లువెత్తాయి. ఆయనను విడుదల చేయాలంటూ ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. జనాన్ని చెదరగొట్టేందుకు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ ఘర్షణల్లో ఒక పోలీసు అధికారితో సహా పలువురు గాయపడ్డారు. నిరసనలు మరిన్ని ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో దోడా జిల్లాలో కర్ఫ్యూ వంటి ఆంక్షలు విధించారు.

## సుప్రీంను ఆశ్రయించిన ఉమర్ ఖలీద్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** దేశ రాజధాని ఢిల్లీ లో 2020లో చోటుచేసుకున్న అల్లర్ల కేసు లో నిందితుడిగా ఉన్న ఉమర్ ఖలీద్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఢిల్లీ హైకోర్టు తనకు బెయిల్ నిరాకరించడాన్ని అతను సుప్రీంకోర్టు లో ఛాలెంజ్ చేశాడు. ఢిల్లీ హైకోర్టు ఈ నెల 2న ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితులుగా ఉన్న ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్ సహా 9 మంది బెయిల్ పిటిషన్‌లను తోసిపుచ్చింది. బెయిల్ పిటిషన్‌లు తిరస్కరణకు గురైన వారిలో ఖలీద్, షర్జీల్‌తోపాటు మహ్మద్ సలీమ్ ఖాన్, షిఫా ఉర్ రెహ్మాన్, అథర్ ఖాన్, మీరన్ హైదర్, అబ్దుల్ ఖాలిద్ సైఫీ, గుల్ఫిషా ఫాతిమా, షాదాబ్ అహ్మద్ ఉన్నారు. వారిలో షర్జీల్ ఇమామ్, ఫాతిమా గత వారమే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇప్పుడు ఉమర్ ఖలీద్ సుప్రీంకు వెళ్లాడు. ఢిల్లీ హైకోర్టు తన బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చడాన్ని సవాల్ చేశాడు. 2020 ఫిబ్రవరిలో ఈశాన్య ఢిల్లీలో సీఏఏ వ్యతిరేక నిరసనలు హింసాత్మకంగా మారిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ ఘటనలో దాదాపు 53 మంది దుర్మరణం పాలయ్యారు.

## మహిళా సాధికారత సదస్సు- నరసాపురం ప్రాంతం మహిళల ఉపాధికి కృషి చేస్తాం

## రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ



**ప్రభాతవార్త నరసాపురం** : నరసాపురం ప్రాంతంలో ఉన్న వేలాది మంది మహిళలకు ఎటువంటి ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఏళ్ల తరబడి ఆర్థికంగా వెనకబడి ఉన్నారు. కష్టపడే తత్వం ఉన్న లఘు పరిశ్రమల స్వయం ఉపాధితో నడిపే సత్తా ఉన్న ఈ ప్రాంతంలో ఎప్పటి నుంచో వారికి తగిన అవకాశాలు రావడం లేదు. ఈ అంశాన్ని గుర్తించి మహిళా మోర్చా నరసాపురం అధ్యక్షురాలు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గన్నాబత్తుల సత్యవతి మహిళా సాధికారిక సదస్సును భారీ స్థాయిలో నిర్వహించారు. పట్టణంలోని అన్ని వార్డుల నుండి దాదాపు 700 మంది హాజరయ్యారు. నరసాపురంలో మహిళలకు ఉపాధి కల్పించాలి అన్న ఉద్దేశంతో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ తో మాట్లా డారు. ఆయన మహిళలను దృష్టిలో పెట్టుకుని సాధికార సదస్సుకు వచ్చి ఈ ప్రోగ్రామ్ని విజయవంతం చేశారు. నరసాపురం మహిళలకు ఉపాధి కల్పించే దిశగా మార్గాలు చూపుతామని తగిన చర్యలు వెంటనే చేబడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వాహకులు తీసుకున్న ముందడుగుకు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ సత్యవతిని



ఎంపీ అభినందించారు. మహిళ తరపున రాజ్యసభ సభ్యుదు పాక వెంకట సత్యనారాయణను సత్కరించారు కొత్తపల్లి జానకి రామ్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు ఆర్డీవో దాసి రాజు మహిళా మోర్చా జిల్లా ప్రెసిడెంట్ అల్లూరి పద్మ వర్మ బిజెపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు డాక్టర్ ప్రకాష్ రావూరి ప్రసాద్ జోషుల విశ్వ ప్రతాప్ సత్య భరత్ కోమట రవి మాధవి లత కిరణమయ్ లక్ష్మీపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ఈ వాహనాలకు మరమ్మతులు చేయించరా

**ప్రభాతవార్త చాట్రాయి** : గ్రామాల్లో చెత్తను తీసుకువెళ్లేందుకు లక్షల ఖర్చు చేసి వాహనాలు ఏర్పాటు చేసినప్పటికీ అవి పాడైపోతే పట్టించుకునే నాధుడే కరువైన వైనమిది. గ్రామాల్లోని చెత్తను తీసుకెళ్లి సంపద తయారీ కేంద్రాలకు తరలించేందుకు కొన్ని గ్రామాలకు ఆటోలను ప్రభుత్వం సరఫరా చేసింది. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఆటోలను కొనుగోలు చేశారు కానీ అవి మరమ్మతులకు గురైతే పట్టించుకునే నాధుడే కరువు అవటంపై పలువురు విమర్శలు చేస్తున్నారు. ఆటోలను పంచాయతీలకు అప్పగించారు కానీ దాని నిర్వహణకు కేటాయించకపోవడంతో వాహనాలు తుప్పు పట్టి పోతున్నాయి. లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనం ఈ విధంగా వృధాగా పోతున్నా అధికారులు గానీ పాలకులు గాని పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఈ విధంగా ఆటోలు



శిధిలమై గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద దర్శనమిస్తున్నాయి. కొత్తగూడెం, చిత్తపూరు గ్రామాలతో పాటు చాట్రాయి ఎం. డి. ఓ కార్యాలయం వద్ద తుప్పు పట్టి ఉన్నాయి. దీనిపై ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి పాడైపోయిన వాహనాలను మరమ్మతులకు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

## వయో వృద్ధుల చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలి..

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**ఏలూరు, సెప్టెంబరు, 10:** వయో వృద్ధులను ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో వయో వృద్ధుల చట్టం 2007, 2011 నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, మరియు సంక్షేమ చట్టం 2007,2011, సంక్షేమ నియమావళిపై ముద్రించిన అవగాహన కరదీపికను కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులతోపాటు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సబ్-కలెక్టర్, నూజివీడు రెవెన్యూ డివిజనల్ అధికారి, జంగారెడ్డిగూడెం వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణ ఉద్దేశించిన చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో వయో వృద్ధుల సంక్షేమంతోపాటు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చేదోడు వాదోడుగా నిలుస్తుందని కలెక్టర్ వెట్రిసెల్వి భరోసానిచ్చారు. దీనిపై ప్రముఖులైన వయో వృద్ధుల అసోసియేషన్, వయో వృద్ధుల జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేశారు. వయో వృద్ధుల హక్కులను ప్రోత్సహించడం, వారిని రక్షించేందుకు లక్ష్యంగా చట్టాలు రూపొందించబడ్డాయన్నారు. వయో వృద్ధుల సంక్షేమ చట్టం 2007,2011 లపై విస్తృతంగా ప్రజలకు ముఖ్యంగా వయో వృద్ధులకు అవగాహన కల్పించాలన్నారు. వృద్ధుల సమస్యలను పరిష్కరించే దిశగా వృద్ధులకు రక్షణ కల్పించేందుకు పోలీస్ శాఖలో ఒక నోడల్ అధికారిని నియమించేందుకు, ప్రతి పోలీస్ స్టేషన్ లో వాలంటరీ కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్.టి.సి. బస్సు ల్లో వృద్ధులకు కేటాయించిన సీట్లలో వారు కూర్చొనే అవకాశాన్ని కల్పించేందుకు బస్ కండక్టర్ లకు ఓరియంటేషన్ నిర్వహించాలన్నారు. ఆసుపత్రులు, బ్యాంకులు, వివిధ పుణ్యక్షేత్రాల్లో ఎక్కువసేపు వేచివుండకుండా వృద్ధులకు ప్రాధాన్యతనిచ్చివారి పని ముగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా సీనియర్ సిటిజన్లు ఇబ్బందులకు గురైనపుడు సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నెంబరును ఏర్పాటు చేయాలని వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు.

## స్వయం సహాయక సంఘాల మహిళలకు మెరుగైన ఉపాధి చూపించాలి.

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం సెప్టెంబర్ 10(ప్రభాతవార్త)** :గుర్రపు డెక్క నుండి వర్మి కంపోస్ట్ తయారీ, ఎస్ జి హెచ్ సి మహిళల ఉపాధి అంశంపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. గుర్రపు డెక్క నుండి వర్మి కంపోస్ట్ రూపొందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రతి మండలంలో మూడు యూనిట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్మీ కంపోస్ట్ సాగు పొలాలకు, ఉద్యానవన క్షేత్రాలకు ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీ వలన యూరియా వినియోగం కూడా తగ్గుతుందన్నారు. భీమవరం మండలం గొల్లవాని తిప్ప, పాలకోడేరు మండలం గొల్లలకోడేరు, ఆకువీడు మండలం సిద్దాపురం గ్రామాలలో గుర్రపు డెక్క ద్వారా కంపోస్ట్ ఎరువు తయారీ కేంద్రాలను ప్రారంభించి వినియోగంలోనికి తీసుకురావడం జరిగిందన్నారు.



త్వరలో ఆకువీడు మండలం దుంపగడప, పాలకోడేరు మండలం పాలకోడేరు, కాళ్ల మండలం ఏలూరుపాడులో యూనిట్లు ప్రారంభానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎస్ హెచ్ జి లకు ఉపాధి అవకాశం ఏర్పాటుకు ఇది ఒక చక్కని అవకాశం అన్నారు.

## సంప్రదాయ సాహిత్యపు దివిటీ విశ్వనాథ సత్యనారాయణ

- తెలుగున తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత
- అవిశ్రాంత అక్షర శ్రామికుడు విశ్వనాథ...

**ప్రభాతవార్త పాలకొల్లు నరసాపురం** : స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం విశ్వనాథ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం తెలుగు విభాగాధిపతి డా బూసి వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అజరామంగా వెలుగొందిన కవివరేణ్యుడన్నారు. ఆధునిక సాహిత్యం కొత్త పుంతలు త్రొక్కుతున్నవేళ సంప్రదాయ కవిత్వాన్ని పెద్ద దిక్కయ్యి దివిటిగా మారి ప్రాచీన సాహిత్యపు సువాసనలను గుబాళింపజేసి కవితా వ్యవసాయ కావ్యవారాశిని పండించి రామాయణ కల్పవృక్షం వంటి ఉత్తమోత్తమ సాహిత్యాన్ని అందించి తెలుగులో మొట్టమొదట్ట జ్ఞానపీఠ్ అవార్డ్ అందుకున్న కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అని కొనియాడారు.ఆయన తెలుగు సాహిత్యంలో సృజించని సాహితీ ప్రక్రియలు లేవంటే అతిశయోక్తి కాదు.కావ్యాలు, కవితలు, నవలలు, నాటకలు, పద్యకావ్యాలు, ప్రయోగాలు, విమర్శలు, వ్యాసాలు, కథలు, చరిత్రలు వంటి ప్రక్రియల ద్వారా తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసారు– అతని ప్రతిభా పాటవాలకు ఏన్నో అవార్డులతో భారత ప్రభుత్వం సత్కరించింది. విశ్వనాథ రచనల్లో ఆయన వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది. వాక్కులో, వాక్యంలో, శబ్దంలో, సమాసంలో, భావంలో, భావనలో, దర్శనంలో, విమర్శనంలో, భాషణంలో, భూషణంలో ఒక విలక్షణమైన శైలి విన్యాసం కన్పిస్తుందని తెలియజేసారు. దాదాపు లక్షపుటల కావ్యాలను రాసిన అలుపెరుగని అవిశ్రాంత కవి శ్రామికుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ యామిని, ఐ



క్యు ఏ సి కొఆర్డినేటర్ భద్రాచలం,జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం రామకృష్ణ, అర్థశాస్త్ర విభాగాధిపతి డా సిహెచ్ ఉషారాణి, అధ్యాపకులు వంశీ సుబ్బరాయన్ ,వి శ్రీనివాసరావు,డా వి విజయలక్ష్మి,జి డి శ్రీనివాసరావు,రవికుమార్ ,రమేష్ బాబు,శివకృష్ణ, మన్మథరావు, పార్థసారథి,శ్రీదేవి, ఆశాజ్యోతి, దుర్గేశ్వరి,స్వర్ణలత, మహేష్ ,రోహిత్ ,యం శిరీష,జ్యోష్న, హెప్సిబా,రామలక్ష్మి తదితరులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ముసునూరు బిజెపి ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులు పంపిణీ

**ముసునూరు, సెప్టెంబరు10 ప్రభాతవార్త:** ముసునూరు మండల బిజెపి అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది సంధ్య ఆధ్వర్యంలో బుధవారం కాట్రెనీపాడు గ్రామంలో రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర0 అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది అన్నారు. స్మార్ట్ కార్డుల ద్వారా ప్రజలకు నిత్యవసర వస్తువులు సరఫరా చేయబడతాయని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు, నిరుద్యోగులకు ఉపాధి, అన్ని వర్గాల ప్రజల ఆర్థిక



అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## 12 తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారధ్యం యాత్ర

- భీమవరంలో శోభాయాత్ర
- రాష్ట్ర అధ్యక్షుని పర్యటన నేపథ్యంలో భారీ ఏర్పాట్లు

**భీమవరం సెప్టెంబర్ 10ప్రభాతవార్త :** భీమవరంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ శుక్రవారం నిర్వహించనున్న సారధ్యం యాత్రను విజయవంతం చేయాలని బిజెపి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి కోరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ శుక్రవారం భీమవరంలో సారధ్యం యాత్ర నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్ల పైన జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా శ్రీమతి అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 7.45 గంటలకు డిఎన్ఆర్ గ్రౌండ్ వద్ద చాయ్ పే చర్చ కార్యక్రమం, ఉదయం 9.30 గంటలకు స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొంటారని అన్నారు. ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి వెంకట్రామ థియేటర్ రోడ్డు, ప్రకాశం చౌక్, నటరాజ్ థియేటర్ మీదుగా ఆనంద ఇన్ ఫంక్షన్ హాల్ వరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చే బిజెపి కార్యకర్తలు, నాయకులతో పాదయాత్రగా భారీ శోభాయాత్ర జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం ఆనంద ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు జరిగే భారతీయ జనతా



పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఆమె అన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాధవ్ తొలిసారి జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు సారధ్యం యాత్రను భారీ విజయవంతం చేయటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని మాజీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ తెలిపారు.

## అత్తిలిలో ఆగిన సర్కార్ ఎక్స్ ప్రెస్.

**అత్తిలి- సెప్టెంబర్ 10 (ప్రభాత వార్త ):** ఐదు సంవత్సరాలు అనంతరం అత్తిలిలో సర్కార్ ఎక్స్ ప్రెస్ ఆగడంతో కూటమి నాయకులు అత్తిలి రైల్వే స్టేషన్ వద్ద ఘన స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్ కి చేరుకున్న కూటమి నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రైల్వే వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ కరోనా అనంతరం అత్తిలిలో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగకపోవడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలంటూ చేసిన విజ్ఞప్తి మేరకు రైల్వే అధికారుల స్పందించి మొదటిగా రెండు ఎక్స్ ప్రెస్ రైళ్ళు ఆగేలా ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. అత్తిలి ప్రాంతం ప్రయాణికుల తరఫున మంత్రి శ్రీనివాస్ వర్మకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నాయకుడు కానాల



ఆదినారాయణ రావు మాట్లాడుతూ కరోనా అనంతరం అత్తిలి రైల్వే స్టేషన్ ను ఆధునికరించినప్పటికీ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగకపోవడంతో ఎన్నికల సమయంలో ప్రధాన సమస్యగా భూపతిరాజు శ్రీనివాస వర్మ కు తెలియజేయడంతో సమస్య పరిష్కారానికి చొరవ చూపారని అన్నారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఏ ఏం సి చైర్మన్ దాసం ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యరావు, పోలిశెట్టి చందు, బిజెపి నాయకులు నాగబాబు, రామిశెట్టి అయ్యప్ప స్వామి కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అవాస్తవాలు మాట్లాడితే సహించం -మండల టిడిపి నేత ఇజ్జిగాని

**చాట్రాయి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** : కూటమి ప్రభుత్వం రైతులతో పాటు అందరి సంక్షేమం కోసం కృషి చేస్తుంటే అవాస్త ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు. యూరియా కొరతపై నూజివీడు మాజీ శాసనసభ్యులు మేక ప్రతాప్ అప్పారావు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం ఆరుగొలనుపేటలో ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలుగుదేశం నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవటం లేదని యూరియా సక్రమంగా అందటం లేదంటూ ఆయన నిరసన చేపట్టడం సిగ్గుచేటు అని అన్నారు. వరి సీజన్ ప్రారంభమైనటువంటి రాష్ట్రంలో ఇప్పటివరకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించిన విషయం ఆయన తెలుసుకోవాలని అన్నారు. చాట్రాయి మండలంలో మంత్రి పార్థసారథి సహకారంతో సహకార సంఘాల ద్వారా 930 మెట్రిక్ టన్నులు, ఎరువుల దుకాణాల ద్వారా 665 టన్నులు సరఫరా చేశారని చెప్పారు. నూజివీడు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపేందుకు మంత్రి పార్థసారథి అహర్నిశలు శ్రమిస్తున్నారని ఈ విషయాన్ని అభివృద్ధి గురించి తెలియని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ తెలుసుకోవాలని ఆయన ఆరోపించారు. నూజివీడులో మామిడి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ఏళ్ల తరబడి ఎమ్మెల్యే గా ఉన్న మామిడి రైతులకు ఎటువంటి ప్రయోజనం చేకూర్చ లేదని విమర్శించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో నూజివీడు నియోజకవర్గాన్ని నందనవనంగా తయారు చేసేందుకు మంత్రి భారత సారథి ప్రణాళిక తయారు చేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన



కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరిడి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు నక్కా రాము, కృష్ణారావు పాలెం సర్పంచ్ చిమటబోయిన పుల్లారావు, యర్రా రమేష్, బ్రహ్మయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పురోగతి సూచక పై శిక్షణ - ఎం.పీ.డీ.వో సత్యనారాయణ

**ముసునూరు, సెప్టెంబరు10 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల పురోగతిని సూచించే సూచిక పై అవగాహన కల్పించేందుకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు.సమావేశ మందిరంలో పంచాయతీ పురోగతి సూచిక (1.0) వేర్షన్ నుండి (పి ఎ ఐ) వేర్షన్ 2.0 పరివర్తన వ్యాప్తి పై ఒకరోజు వర్క్ షాపు నిర్వహించడం జరిగినది. సదరు శిక్షణా కార్యక్రమంనకు మండల స్థాయి



అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్లు, యం. పి. టీ. సి మెంబర్లు హాజరైనారు.

## ట్రిపుల్ ఐటీలో 'ఆత్మహత్యా నివారణ దినోత్సవం'

**నూజివీడు, సెప్టెంబరు10 ప్రభాతవార్త:** త్రిబుల్ ఐటీ లో సెప్టెంబర్ 10 వ తేదీ 'ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్స'వాన్ని పురస్కరించుకొని ఆడిటోరియంలో ఉదయం నుంచి ఒంటిగంట వరకు కార్యక్రమం జరిగింది. విద్యాసంస్థల్లో ఆత్మహత్యల్ని నివారించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా మెడికల్, హెల్త్ ఆఫీస్ సిబ్బంది నిర్వహించారు. ఇందులో జే.డీ డా. నరసింహారావు, నూజివీడు డిప్యూటీ డీ.ఎం.హెచ్.వో డా. జగన్మోహనరావు, ఏలూరు డీ.ఎం.హెచ్.వో , నోడల్ ఆఫీసర్ డా. కోమలి, నూజివీడు ఏరియా ఆసుపత్రి ఆర్.ఎం.వో. డా. శ్రీనివాసరావు, సైకాలజిస్ట్ కె. శ్రీనివాసరావు, సోషల్ వర్కర్ ఎల్. తిరుపతిస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ డా. నరసింగరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలనీ, ఎవరి



జీవితమూ వడ్డించిన విస్తరి కాదనీ, చిన్న చిన్న కారణాలకే ఆత్మహత్యలు చేసుకోవడం మంచిది కాదని, ఒక తలుపు మూసుకుపోతే ఇంకో తలుపు మన కోసం తెరిచి ఉంటుందని, చిన్న వయసులోనే నిరాశ నిస్పృహలతో జీవితాన్ని అంతం చేసుకోవడం మంచిది కాదని, ఆ విషయాన్ని విద్యార్థులందరూ గుర్తుంచుకోవాలని తెలియజేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా సర్వే.. అక్రమంగా మార్కింగ్

### - ఎమ్మెల్యే కామినేని తెలిపినా బేఖాతర్ చేసిన రెవెన్యూ అధికారులు

**ముదినేపల్లి. సెప్టెంబర్ 10.(ప్రభాతవార్త ).** ముదినేపల్లి, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా సర్వే చేసి తన భూమి వరకే మార్కింగ్ ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్న ముదినేపల్లి రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నట్లు బొమ్మినంపాడుకు చెందిన యింటి రామదాసునాయుడు తెలిపారు. బుధవారం ఆయన బొమ్మినంపాడులో విలేకరులతో మాట్లాడుతూ. గ్రామంలోని ప్రధాన రహదారి వెంబడి జానకీగూడెం వరకు మురుగుకాలవ వరకు పంటబోదె ఉందన్నారు. అయితే ఆ బోదెను 1974 నుంచి వాడుకలో లేకపోవడంతో ఎవరి ఇంటి ముందు వారు పూడ్చుకున్నారని ఆయన తెలిపారు. అయితే ఆబోదె అంతా విడగొట్టకుండా కేవలం వ్యక్తి గత కక్షతో, ముడుపులతో తన భూమి వరకు మాత్రమే రెవెన్యూ అధికారులు విడగొట్టారని ఆయన వాపోయారు. ఈ విషయాన్ని ఇప్పటికే ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ దృష్టికి సైతం తాను తీసుకువెళ్లగా విడగొడితే మొత్తం బోదె విడగొట్టమని లేకుంటే ఆపమని తెలిపారన్నారు. ఆయన ఆదేశాలు సైతం లెక్కచేయకుండా బుధవారం కనీసం తనకు సమాచారం ఇవ్వకుండా ఎవరూ లేని సమయంలో తన భూమిలో పెగ్ మార్కింగ్ ఇచ్చి విడగొట్టారని వాపోయారు. ఈవిషయంపై తాను న్యాయపోరాటానికి సైతం సిద్దమేనని ఆయన స్పష్టం చేశారు. దీనిపై



ఎమ్మార్వో లతీఫ్ బాషాను వివరణ కోరడానికి సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు. మంగళవారమే మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మార్వో వైఖరికి రసాభాసగా మారి, సమావేశంను బహిష్కరించి ఆందోళన సైతం నిర్వహించారు. అయినా రెవెన్యూ అధికారులు తీరులో మాత్రం మార్పురాకపోవడం గమనార్హం. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గురువును దేవుడిగా కొలిచే ఏకైక దేశం భారతదేశం



**కైకలూరు,సెప్టెంబర్10 (ప్రభాతవార్త)** : గురువును గౌరవించి, దేవుడిగా కొలిచే ఏకైక దేశం భారతదేశం అని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ గుర్తుచేశారు.ఇటీవల జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కైకలూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని దుశ్శాలువాలతో సత్కరించి మోమెంటో లు అందజేశారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్న అజ్ఞాన అంధకారాన్ని తొలగించి, జ్ఞానంతో ప్రకాశింపజేసేటువంటి గురువును మన సంస్కృతిలో దైవస్వరూపంగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. గురువులను గౌరవించాలని, వారి మార్గదర్శకంలో నడవాలని, వారి పట్ల గౌరవ మర్యాదలతో నడుచుకోవాలన్నారు.

## కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలి

**నూజివీడు సెప్టెంబర్10 (ప్రభాతవార్త)** :వ్యవసాయ సీజన్ ప్రారంభమై 2 నెలలు కావస్తున్న కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు, పంట రుణాలు మంజూరులో నిర్లక్ష్యం తగదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నేతలు నూజివీడు సబ్ కలెక్టర్ వారికి, డివిజన్ వ్యవసాయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ సమితి కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ మాట్లాడుతూ 2 నెలల్లో ఖరీఫ్ సీజన్ ముగుస్తున్న కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు, పంట రుణాలు మంజూరులో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.



## 13వ తేదీన జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత గుండె వైద్య శిబిరం

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు వారి కుటుంబాల సభ్యులకు గుండె వైద్య పరీక్షలు చేసేందుకు మండలంలోని వేగవరం వద్ద గల డాక్టర్ వేణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ముందుకు వచ్చారు. జర్నలిస్టు భార్య, తల్లిదండ్రులకు గుండె సంబంధించిన వైద్య పరీక్షలు బి, షుగర్, కన్సల్టెషన్,ఈసీజీ,2డి ఏకో ఉ చితంగా చేసేందుకు డాక్టర్ ఎస్ వేణు అంగీకరించారు. ఈనెల 13వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు డాక్టర్ వేణు హాస్పిటల్ వద్ద జర్నలిస్టుల గుండె వైద్య శిబిరాన్ని డిఎస్పి యు.రవిచంద్ర ప్రారంభిస్తారు. ఈ శిబిరాన్ని జంగారెడ్డిగూడెం కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఐజేయు జంగారెడ్డిగూడెం వారు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

## శర్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రం ఆవిష్కరణ



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెంలో ముత్యాలమ్మ అమ్మవారి షష్టమ శర్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రమును బుధవారం అమ్మవారి ఆలయంలో ఆలయ నిర్మాణ కర్త భవిరిశెట్టి మురళీకృష్ణ,పద్మ కుమారి దంపతులతో కూడిన ఆలయ కమిటీ వారు ఆవిష్కరించారు. వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం ఆధ్యాత్మిక సేవా ప్రతినిధి ఈమని శశి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించి, వివరాలు విడుదల చేశారు. కె ఎల్ ఎన్ ధనకుమార్ మాట్లాడుతూ ఆలయ కమిటీ ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు పెనుమర్తి రామ్ కుమార్ పాల్గొని తొలి ఆహ్వాన పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ అమ్మవారి కమిటీ,విజయదుర్గ అమ్మవారి కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## పని ప్రదేశంలో మహిళలను వేధిస్తే చర్యలు



అత్తిలి- సెప్టెంబర్ 10 (ప్రభాత వార్త) :పని ప్రదేశాల్లో మహిళలను లైంగికంగా వేధిస్తే చర్యలు తీసుకుంటారని ఐసిడిఎస్ తిరుపతిపురం సెక్టర్ పర్యవేక్షకురాలు ఎం శ్రీదేవి అన్నారు. తిరుపతిపురం లో జరిగిన మహిళా శక్తి కార్యక్రమంలో మాట్లాడారు. మెన్ స్ట్రువల్, హైజీన్,బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయం క్యాన్సర్లపై అవగాహన కల్పించారు. ఏఎన్ఎం పి రత్నకుమారి, జిఎం ఎస్.కె దేవి, ఎం ఎల్ హెచ్.పీ.ఎం సుగుణ, అంగన్వాడీ కార్యకర్తలు జి. పార్వతి,బి.లలిత, ఎస్.చంద్రిక, పి. మాధవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధిని సాధించాలి



అత్తిలి- సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): మహిళలు అన్ని రంగాలలో ముందుండి నైపుణ్య అభివృద్ధిని సాధించాలని ఐసిడిఎస్ మంచిలి సెక్టార్ పర్యవేక్షకురాలు వి. కనకమహాలక్ష్మి అన్నారు. లక్ష్మీ నారాయణ పురం గ్రామంలో మహిళా సంకల్ప కార్యక్రమంలో భాగంగా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మహిళా చట్టాలు పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏఎన్ఎం విజయలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రపంచ ఆత్మహత్య నివారణ వారోత్సవాలు



భీమవరం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : సెప్టెంబర్ 10న ప్రపంచ ఆత్మహత్య నివారణ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు కు మానసిక ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని పిలుపు ఇస్తూ భీమవరం డి ఎన్ ఆర్ జూనియర్ కళాశాల లో బుధవారం అవగాహన సదస్సు ను నిర్వహించారు, ఎలాంటి మానసిక వత్తిడి ఉన్న 14416 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేస్తే టెలి కౌన్సెలింగ్ అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది అని వివరణ ఇవ్వడం జరిగింది. డిప్యూటీ డీ . ఏం.ఎచ్.ఓ డా.వి .ప్రసాద్ , ఎస్. సి. డి ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.ఎం. ఆర్. కిశోర్ , జిల్లా ఎపిడెమిలాజిస్ట్ గాతల సుభాష్, బలుసుమూడి మెడికల్ ఆఫీసర్ డా. దుర్గ, సోషల్ వర్కర్ సుమన్, డి. ఎన్. ఆర్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శివాజీ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్వా జోన్స్ పై నివేదిక ఇవ్వండి:కలెక్టర్ నాగరాణి



భీమవరం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :గ్రామ స్థాయిలో ఆక్వా జోనేషన్ విస్తీర్ణం నిర్ధారణ పై మండల స్థాయి అధికారులు తనిఖీ చేసి వెంటనే నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ మండల స్థాయి కమిటీ అధికారులతో ఆక్వా జోనేషన్ ప్రతిపాదనలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మండల స్థాయి కమిటీ అధికారులు రెవిన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్, మత్స్య అభివృద్ధి అధికారులు రెండు రోజులులోపు సమావేశం నిర్వహించి గ్రామ స్థాయి నుంచి ఆక్వాజోనేషన్ విస్తీర్ణాన్ని తనిఖీచేసే జిల్లా స్థాయి కమిటికి పూర్తి స్థాయిలో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. అలాగే జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని సెప్టెంబర్ 17న ఏర్పాటు చేయాలని జిల్లా మత్స్య శాఖ అధికారికి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి అయ్యా నాగరాజ, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఫిషరీస్ ఎ.డి ప్రసాద్, ఎల్ ఎల్ ఎన్ రాజు, రాంబాబు పాల్గొన్నారు.

## స్మార్టు రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలి..

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి..

ఏలూరు, ప్రభాతవార్త : జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, అందరికి ఇళ్లు పరిశీలనా కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం పౌర సరఫరాల శాఖ అధికారులు, తహశీల్దార్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, అందరికి ఇళ్లు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అందరికి ఇళ్లు పథకం ప్రక్రియకు సంబంధించి విచారణ కార్యక్రమాన్ని సోమవారం నాటికల్లా పూర్తిచేయాలని ఆదేశించారు. కేవలం 1390 ఇళ్లకు సంబంధించి విచారణ పూర్తిచేయవల్సివుందని వెంటనే పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. జిల్లాలో 6.14 లక్షల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి గాను ఇంతవరకు 4.54 లక్షల కార్డులు పంపిణీ చేశారన్నారు. మిగిలిన స్మార్ట్ రేషన్ కార్డులను రానున్న రెండు రోజుల్లో యుద్ధప్రాతిపధికన పంపిణీ పూర్తిచేయలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిఎస్ఓ విలియంమ్స్, ఆర్డిఓలు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల న్యాయ సేవల పైన అవగాహన సదస్సు



ఏలూరు, ప్రభాతవార్త : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు మరియు బాలలకు న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించే కార్యకలాపాల పైన బాలల న్యాయ సేవల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజానికి అందిస్తున్న సేవలు విశేష మైనవని ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా పనిచేస్తున్నారని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉ చిత న్యాయ సేవల పై అవగాహన కలిగించడంలో ఎంతో కృషి చేస్తున్నారని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వయో వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు, అనాధలకు, బాలలకు, చట్టంతో విభేదించిన బాలలకు, స్త్రీలకు, విద్యార్థులకు, ఆర్థికంగా వెనుకబడిన పౌరులకు అందించే సేవల పై మరింత చైతన్యాన్ని ప్రజలకు కల్పించాల్సి ఉందని సూచించారు.

## గిరిజన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



వేలేరుపాడు, సెప్టెంబర్ 10,ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం లో ఆది కర్మయోగి కార్య క్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్య దర్శులు తో ప్రజలకు శిక్షణా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని జంగారెడ్డిగూడెం హౌసింగ్ ఈఈ ప్రసాద్ అన్నారు. బొల్లపల్లి, తెల్లపల్లి, నాల్లవరం తదితర గ్రామాలలో ఆది ఖర్మయోగి కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి లో మరియు వారి జీవన స్థితి గతులు మెరుగు పరచాలంటే ఉ ద్యోగులు అందరూ సమన్వయంగా పని చేసుకుంటూ గిరిజన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు ప్రజలకు తెలియజేశారు

## నేటినుండి రెండు ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలుపుదల.

అత్తిలి -సెప్టెంబర్ 10( ప్రభాత వార్త ):అత్తిలి రైల్వే స్టేషన్లో గత ఐదు సంవత్సరాలుగా నిలువుదల చేయకుండా ఉన్న రెండు ఎక్సప్రెస్ రైళ్లను నేటి నుండి అత్తిలిలో నిలుపుదలు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 17 479 పూరి- తిరుపతి ఎక్స్ప్రెస్ అత్తిలిలో ఉదయం 9. 53 నిమిషాలకు ఆగుతుంది. 17 481 నెంబర్ తో బిలాస్ పూర్- తిరుపతి ఎక్సప్రెస్ కూడా అదే సమయంలో ఆగుతుంది. 17 480 తిరుపతి- పూరి ఎక్స్ ప్రెస్ అత్తిలి లో 20.33 నిమిషాలకు ఆగుతుంది. 17 482 తిరుపతి- బిలాస్పూర్ పేరుతో అదే సమయంలో అవుతుంది . 17 643 నెంబర్ తో చెంగల్పట్టు- కాకినాడ ఎక్స్ ప్రెస్ 4. 33 నిమిషాలకు ఆగుతుంది. 17 656 నెంబర్తో పుదుచ్చేరి- కాకినాడ పేరుతో అదే సమయంలో ఆగుతుంది. 17 644 కాకినాడ చెంగల్పట్టు ఎక్స్ ప్రెస్ 16. 43 నిమిషాలకు ఆగుతుంది. 17 655 నెంబర్ తో కాకినాడ - పుదు చ్చేరి ఎక్స్ ప్రెస్ అదే సమయంలో ఆగుతుంది. ఈ ఎక్స్ ప్రెస్ రైళ్లు అత్తిలి లో రెండు నిమిషాలు ఆగుతాయని తెలిపారు కేంద్రమంత్రి భూపతి రాజు వర్మ కృషి ఫలితంగా ఎక్స్ ప్రెస్ రైళ్ల కు హాల్ట్ లభించినట్లు బిజెపి మండల కార్యదర్శి రామిశెట్టి అయ్యప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 4న ఎంపీ శ్రీనివాస్ వర్మను,తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ను కూటమి నాయకులు సత్కరించారు

## కాబి సంయుక్త ఆధ్వర్యంలో ప్లాంట్ వైజ్‌ప్లస్ శిక్షణా కార్యక్రమం



పెనుమంట్ర-ప్రభాతవార్త :మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో కాబి ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో "ప్లాంట్‌వైజ్‌ప్లస్ మొబైల్ అప్లికేషన్"పై శిక్షణా కార్యక్రమం రెండవ రోజు విజయవంతంగా ముగిసిందని పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా అగ్రి-డిజిటల్ కో-ఆర్డినేటర్, కాబి ఇంటర్నేషనల్ మధు మంజరి హాజరయ్యారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు డా.టి.శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఈ డిజిటల్ యుగంలో రైతులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వ్యవసాయాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాబి సంస్థ రూపొందించిన ప్లాంట్‌వైజ్‌ప్లస్ మొబైల్ అప్లికేషన్ లో ఉన్న సమాచారం ఆంగ్రు శాస్త్రవేత్తలచే పరిశీలించబడి ఆమోదించబడిందన్నారు. ఇది రైతులకు ఉపయోగపడే నమ్మకమైన వనరు" అని పేర్కొన్నారు. ముఖ్య అతిధి మధు మంజరి మాట్లాడుతూ, "కాబి లాభాపేక్షలేని సంస్థ. మా సంస్థ రూపొందించిన అప్లికేషన్ లు పూర్తిగా రైతుల అవసరాల కోసం తయారు చేయబడ్డాయి. అందుకే రైతులు వీటిని స్వేచ్ఛగా వినియోగించుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, అభ్యుదయ రైతులు ఇందులో చురుకుగా పాల్గొన్నారు.

## జిల్లా గ్రామీణ నీటి సరఫరా జిల్లా అధికారిగా కె.శ్రీనివాస్ నియామకం



భీమవరం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని గ్రామీణ నీటి సరఫరా విభాగం పశ్చిమగోదావరి జిల్లా అధికారిగా పదోన్నతి పై వచ్చిన కె.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈయన రాష్ట్ర ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తూ పదోన్నతి పై పశ్చిమగోదావరి జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారిగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ టి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## ఎన్డీఏ ప్రభుత్వం పేదవారి ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తోంది ఎమ్మెల్యే బాలరాజు



జంగారెడ్డిగూడెం (కొయ్యలగూడెం), ప్రభాతవార్త : ఎన్డీఏ ప్రభుత్వం పేదవారి ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తోందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. కొయ్యల గూడెం మార్కెట్ యార్డ్ ఆవరణలో బుధవారం గుండె శస్త్ర చికిత్స కోసం బాధితునికి రూ.2.50 లక్షల ఎల్ఓసిని అందజేశారు. అనంతరం కొయ్యలగూడెం మండలానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు రూ.2లక్షలు విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బాలరాజు అందజేశారు. తర్వాత కొయ్యలగూడెం స్టేట్ బ్యాంక్ వీధిలో వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణపతి మండపానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్,కరాటం ఉమా,టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, తోట రవి,దుగ్గిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జీవితం విలువైనది.. ఆత్మహత్యలే శరణ్యం కాదు .. డా రమణరావు



భీమవరం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :ప్రతి మనిషి పరిపూర్ణ జీవితాన్ని ఆనందంగా అనుభవించాలని, సమస్యలు వస్తూనే ఉంటాయని వాటికి పరిష్కారాలు కూడా ఉంటాయని సమస్యలకు ఆత్మహత్యలే శరణ్యమే కాదని ప్రముఖ మానసిక వైద్యులు డా జీవి రమణారావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, ఆంధ్రప్రదేశ్ సైకాటిస్ట్ భీమవరం శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని శాంతి హాస్పటల్లో నిర్వహించారు. రమణారావు మాట్లాడుతూ యువత క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడటం దురదృష్టకరమని, ఆత్మహత్యల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆత్మహత్యలు పిరికిపందల పని, ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడటం చాలా బాధాకరమని అన్నారు. మానసిక వైద్యులు డా సుభాష్, డా శ్రీవిద్య, అరేటి ప్రకాష్ మాట్లాడుతూ సమస్యలకు, బాధలకు, కష్టాలకు నష్టాలకు అపదాలకు అపజయాలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదన్నారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు.

## గిరిజన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



వేలేరుపాడు, సెప్టెంబర్ 10,ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం లో ఆది కర్మయోగి కార్య క్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్య దర్శులు తో ప్రజలకు శిక్షణా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని జంగారెడ్డిగూడెం హౌసింగ్ ఈఈ ప్రసాద్ అన్నారు. బొల్లపల్లి, తెల్లపల్లి,నాల్లవరం తదితర గ్రామాలలో ఆది ఖర్మయోగి కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి లో మరియు వారి జీవన స్థితి గతులు మెరుగు పరచాలంటే ఉద్యోగులు అందరూ సమన్వయంగా పని చేసుకుంటూ గిరిజన చట్టాలపై అవగాహన కలిగి ఉ ండాలని అధికారులు ప్రజలకు తెలియజేశారు.

## ఎన్ఎంఆర్ కార్మికులకు వేతనాలు పెంపు..

ఏలూరు, ప్రభాతవార్త : జిల్లాలో 2025 -26 సంవత్సరమునకు ఎన్ఎంఆర్ కార్మికులకు వేతనాలను పెంపుచేస్తూ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఖరారు చేసినట్లు ఉప కార్మిక కమీషనరు పి. శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈ మేరకు ఎన్ఎంఆర్ కార్మికుల వేతనాలకు సంబంధించి 3 కేటగిరీలలో అనగా స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్ వాళ్ళకి వేతనాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనదన్నారు. ఒక రోజు కి స్కిల్డ్ కార్మికునికి రూ.710-00 నుండి రూ.730-00, సెమీ స్కిల్డ్ కార్మికునికి రూ. 640-00 నుండి రూ.665-00 మరియు అన్ స్కిల్డ్ కార్మికునికి రూ. 595-00 నుండి రూ.615-00 గా ఎన్ఎంఆర్ లకు వేతనాలు పెంపుదల ఖరారు చేయడమైనదన్నారు. ఈ వేతనాలు తేది. 01.04.2025 నుండి అమలు లోకి వచ్చునని ఆయన తెలిపారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా...
ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్:9704502377


## ఏపీటీఎఫ్ "నిరసన వారం"

### బకాయిలు వెంటనే విడుదల చేయాలి



పెనుమంట్ర-ప్రభాతవార్త : ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించుటలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ "నిరసన వారం" ఉ ద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు, పి.ఎన్. వి. ప్రసాద్ రావు బుధవారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఉద్యోగ,ఉ పాధ్యాయుల కు రివర్స్ పీఆర్సీ తో మోసం చేసినట్లే నేటి కూటమి ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు 15నెలలు గడుస్తున్నా బకాయిలు చెల్లింపులలో జాప్యం చేస్తూ గత ప్రభుత్వ బాటే నడుస్తున్నదని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి డోకాలేకుండా చూసే ప్రభుత్వం మాది అంటూనే పెండింగ్ లో ఉన్న నాలుగు(కరువు భత్యం) లు ఎప్పుడు విడుదల చేస్తారో మాట చెప్పటం లేదన్నారు. పనిభారం పెంచే అస్సెస్మెంట్ బుక్లెట్స్ పెట్టడం పుండు మీద కారం చల్లినట్లు ఉ ందన్నారు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వం పై ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు,ఆకాంక్ష లు పెట్టుకున్నారని వాటిని వెంటనే నెరవేర్చాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. ఇప్పటివరకు 15 నెలలు వేచి చూశామని పేరుకుపోయిన అన్ని బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 7 రోజులు రోజుకొక ఉద్యమ కార్యాచరణ"నిరసన వారం" చేపట్టామన్నారు.

## 13వ తేదీ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీ శనివారం రోజు జరగబోయే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలాగా కృషి చేయాలని మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ కిషోర్ కుమార్ కోరారు. ఈరోజున మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీసు అధికారులతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలకు లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కక్షిదారులకు అవగాహన కల్పించాలని,ప్రతి ఒక్కరూ ఈ జాతీయ లోక్ అదాలత్ కు సహకరించాలని కోరారు.

## పాలహస్తీనాలో మానవ హక్కులను నిలుపుదల చేయాలి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : పాలహస్తినలో మానవ హక్కులను నిలుపుదల చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కెవి రమణ డిమాండ్ చేశారు. ఈ నెలలో 8 నుండి మూడు రోజులు భారత పర్యటన చేస్తున్న ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి పర్యటన దర్శిస్తూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు జంగారెడ్డిగూడెం లోని బోసు బొమ్మ సెంటర్ వద్ద బుధవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కె.వి రమణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచిలి రాజు,ఎం. శ్రీను,గంపల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## దానగూడెం ఘటనను నాపై ఆపాదించడం బాధాకరం

కైకలూరు సెప్టెంబర్ 10(ప్రభాతవార్త) :ఇటీవల కైకలూరు పట్టణం దానగూడెం వద్ద జరిగిన ఘటనను పక్కదారి పట్టించేందుకు వైసీపీ పార్టీకి, తనపై,తన కుటుంబ సభ్యులపై ఆపాదించడం బాధాకరమని,కూటమి నాయకులు చేస్తున్న ఆరోపణలు అన్ని అసత్యాలే అని మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం స్తానిక ఏలూరు రోడ్డు లోని వైసిపి కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘర్షణకు గల కారణాలను పక్కదారి పట్టించేలా కూటమి నేతలు ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు.అల్లరి మూకలను వెంటేసుకుని నియోజకవర్గం నందు అరాచకాలు సృష్టిస్తున్న దత్త కుమారుడి ఆగడాలను కామినేని ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారన్నారు.గత ప్రభుత్వ పాలనలో తాను ఎక్కడ అవినీతికి పాల్పడలేదని నిజాయితీగా పాలన చేశానని తనపై, తమ కుటుంబ సభ్యులపై ఏ విచారణైనా జరిపించుకోవచ్చుని, సెప్టెంబర్ 5న జరిగిన ఘటన నందు దానగూడెం ఘర్షణలో పాల్గొన్నవారు వివిధ ప్రాంతాలకు చెందిన వారని, ఇప్పటికే ఘర్షణకు పాల్పడ్డ కొందరు వ్యక్తులను పోలీసు వారు అదుపులోకి తీసుకున్నట్లు తెలియ వచ్చిందని ఇంకొక వ్యక్తి అరెస్టును ఎవరు వెనుక నుండి ఆపుతున్నది స్థానిక ప్రజలకు తెలిసిన విషయమేనని. ఇప్పటికైనా పోలీసు వారు ఘర్షణలో పాల్గొన్న మిగతా వ్యక్తుల పై కూడా చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు ఆ విధంగా ముందుకు వెళ్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా త్వరలోనే సేవ్ కైకలూరు నినాదంతో రిటైర్డ్ ఉద్యోగులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి కైకలూరు నియోజవర్గాన్ని అరాచక శక్తుల నుండి కాపాడే విధంగా ముందుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశం నందు వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# 'కిష్కింధపురి' లాంటి హారర్ సినిమా ఇప్పటివరకూ రాలేదు

## హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్



**బెల్లంకొండ సాయి శ్రీనివాస్** మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఫస్ట్ టై హారర్ సినిమా చేయడం ఎలా అనిపించింది?** నేను ఆడియన్స్‌కి నచ్చే సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. ఆ క్రమంలో చాలా వరకూ మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్స్ వచ్చాయి. అయితే నాకు పర్సనల్‌గా ఇలాంటి డిఫరెంట్ సినిమాలు చాలా ఇష్టం. డైరెక్టర్ కౌశిక్ కలిసినప్పుడు కూడా మేము ఇదే మాట్లాడుకున్నాం. అప్పుడు కిష్కింధపురి కథ చెప్పారు. చాలా నచ్చింది. నిజంగా నాకు బాగా ఇష్టమైన జానర్ ఇది. ఆడియన్స్‌కి చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఉంటుందని చేసాం. నిన్న ఫస్ట్ టైం థియేటర్స్‌లో చూసాం. సినిమా అదిరిపోయింది. ముఖ్యంగా సౌండ్. సలార్, యానిమల్, కాంతారా సినిమాలకు పనిచేసిన సౌండ్ డిజైనర్ రాధాకృష్ణ గారు సౌండ్‌ని అద్భుతంగా డిజైన్ చేశారు. ఈ సినిమాకి అద్భుతమైన సౌండ్ డిజైన్ చేసే స్పేస్ ఉంది. హారర్ మిస్టరీ ఉన్న ఒక కొత్త జానర్ ఇది. టెక్నికల్ అద్భుతంగా ప్రజెంట్ చేశాం. చాలా రోజుల తర్వాత కిష్కింధపురితో ఒక స్ట్రైట్ ఫిల్మ్ చేసే అవకాశం దొరికింది. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గాఉన్నాము. ఖచ్చితంగా కిష్కింధపురి ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ థ్రిల్, సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. **నిర్మాత సాహు గారి గురించి?** దర్శకుడు కౌశిక్‌కు మంచి కథ రెడీ చేసుకున్నాడు. అయితే ఇలాంటి జోనర్స్ సినిమాలకి బడ్జెట్ లిమిటేషన్స్ ఉంటాయి. కానీ సాహుగారు ఆడియన్ కి ద బెస్ట్ ఇవ్వాలని టెక్నికల్‌గా గ్రాఫిక్స్ పరంగా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు. సినిమాకి కావాల్సిన ప్రతిదీ ఇచ్చారు. **సినిమాలో యాక్షన్ ఎలా ఉంటుంది?** ఈ సినిమా కథలోనే యాక్షన్ ఉంది. విజువల్ ఎఫెక్ట్స్ సౌండ్ పరంగా ఆడియన్స్ చాలా థ్రిల్ అవుతారు. హారర్ సినిమాలో ఇంత కథ ఉన్న సినిమా నేను ఎప్పుడూ చూడలేదు. హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా ఇది. అనుపమ పెర్ఫార్మెన్స్ కొత్తగా వుంటుంది. నిజానికి అలాంటి క్యారెక్టర్ చేయడం చాలా టఫ్. నాకు హారర్ సినిమాలంటే ఇష్టం. హారర్ కారణంగా సినిమాకి ఏ సర్టిఫికేట్ వచ్చింది. ఇంత సీరియస్ హారర్ సినిమా చూసి చాలా కాలం అయిందని సెన్సార్ సభ్యులు చెప్పడం ఆనందాన్నిచ్చింది. ఇలాంటి సినిమాలు అందరూ కలిసి ప్యాక్డ్ థియేటర్లో చూస్తున్నప్పుడు ఆ ఎక్స్పీరియన్స్ వేరే లెవెల్ లో ఉంటుంది. **కొత్త సినిమాలు గురించి?** టైసన్ నాయుడు షూటింగ్ అయిపోయింది. పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతుంది. హైందవ షూటింగ్ చివరి దశకు వచ్చింది. సమ్మె కారణంగా బ్రేక్ పడింది కానీ ఈపాటికి షూటింగ్ అయిపోయేది. ఈ రెండు కూడా డిఫరెంట్ సినిమాలు. అలాగే పొలిమేర డైరెక్టర్ అనిల్‌తోఒక సినిమా ఉండబోతుంది.



# హైదరాబాద్‌లో కలిసిన మెగాస్టార్ చిరంజీవి, పూరి, విజయ్ సేతుపతి టీమ్స్

**హైదరాబాద్ ఫిల్మ్ స్టూడియోలో** ఇద్దరు పవర్‌హౌస్ స్టార్‌లు కలుసుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కలుసుకున్న మూమెంట్ రెండు యూనిట్లకూ ఎనర్జీని నింపింది. చిరంజీవి ప్రస్తుతం హైదరాబాద్‌లో అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవర ప్రసాద్ గారు' కోసం ఒక కలర్ ఫుల్ పాట చిత్రీకరణలో ఉన్నారు. మెగాస్టార్, నయనతారలపై ఈ సాంగ్ షూట్ చేస్తున్నారు. అదే కాంప్లెక్స్‌లోని సమీపంలోని విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ కలిసి చేస్తున్న హైఆక్టేన్ మూవీ షూటింగ్ జరుగుతోంది. ఇందులో టబు కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇలా రెండు టీమ్‌లు కలుసుకోవడంతో హార్ట్‌వార్మింగ్ క్రాస్‌ఓవర్‌గా మారిపోయింది. షూటింగ్ మధ్యలో స్టార్స్ కలుసుకోవడంతో సెట్‌లో మరింత ఎనర్జీ పెరిగింది.

విజువల్ కాంట్రాస్ట్ కూడా ఫ్యాన్స్‌కి విజువల్ ఫీస్ట్‌గా మారింది. చిరంజీవి స్టైలిష్ సూట్‌లో చరిస్మాటిక్‌గా కనిపిస్తే, విజయ్ సేతుపతి తన సిగ్నేచర్ స్టైల్‌లో లుంగీ లుక్‌తో కూల్‌గా కనిపించారు. ఫోటోలో చిరంజీవి - విజయ్ సేతుపతితో పాటు డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, పూరి జగన్నాథ్, అలాగే చార్మీ కౌర్, బ్రహ్మాజీ, విటివి గణేష్ కూడా హ్యాపీ స్మైల్స్‌తో కనిపించారు. నయనతార, టబు ప్రెజెన్స్‌కూడా ఆ మూమెంట్‌కి స్టార్ స్టడెడ్ ఆరా యాడ్ చేసింది.'మన శంకర వర ప్రసాద్ గారు' 2026 సంక్రాంతికి గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అవుతుంటే, విజయ్ సేతుపతి - పూరి జగన్నాథ్ యాక్షన్ ఎంటర్టైనర్ 2026 ఆరంభంలో థియేటర్లలోకి రావడానికి ప్లాన్ చేస్తున్నారు.



తమన్న

# 'మిరాయ్'లో స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశా

## - హీరోయిన్ రితికా నాయక్



**సూపర్ హీరో** తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రా నికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్‌గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రితికా నాయక్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు లోకి ఎలా వచ్చారు?** నా తొలి చిత్రం అశోకవనంలో అర్జున కళ్యాణం తర్వాత ఒక మంచి క్యారెక్టర్ కోసం చూస్తున్నప్పుడు మిరాయ్ అవకాశం వచ్చింది. అద్భుతంమైన కథ. నా క్యారెక్టర్ చాలా నచ్చింది. ఈ సినిమా కోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఉన్నాను. చాలా హార్డ్ వర్క్ చేసి సినిమా చేశాం.ఫైనల్ గా సినిమా ఆడియన్స్‌కి ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది. **ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?** చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను. హిమాలయాల్లో ఉండే ఒక మాంక్ క్యారెక్టర్. తనలో గ్రేట్ ఎనర్జీ ఉంటుంది. ఇందులో నా క్యారెక్టర్ గురించి అప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు. మిరాయ్‌లో యాక్షన్ అడ్వంచర్ ఆడియన్స్ గొప్ప అనుభూతిని ఇస్తుంది. **తేజసజ్జాతో కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?** తేజ చాలా ప్రొఫెషనల్. వెరీ స్వీట్. డెడికేటెడ్‌గా వర్క్ చేస్తారు. ఈ సినిమా షూటింగ్లో చాలా గాయాలు అయ్యాయి. కొన్నిసార్లు అనారోగ్యం కూడా చేసింది. అయినప్పటికీ ఆయన కరెక్ట్ టైంకి సెట్‌లో ఉండేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. మనోజ్ గారు చాలా పవర్ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఆఫ్ స్క్రీన్ ఆయన చాలా ఫన్ ఫుల్‌గా ఉంటారు. చాలా స్వీట్ పర్సన్. ఈ సినిమాలో జగపతిబాబు గారితో కలిసి వర్క్ చేయడం కూడా చాలా ఆనందాన్ని ఇచ్చింది. శ్రీయా గారితో కలిసి స్క్రీన్స్ షేర్ చేసుకోవడం మంచి ఎక్స్పీరియన్స్. చాలా అద్భుతమైన నటీనటులు ఈ సినిమాలో పనిచేశారు. వాళ్ళ అందరితో కలిసి నటించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. **ఈ జర్నీ చాలెంజింగ్ గా అనిపించిందా?** ఈ సినిమాలో దాదాపు 80 లైవ్ లొకేషన్స్‌లో షూట్ చేశాం. ప్రతి రియల్ టైమ్ లొకేషన్స్‌లోకి వెళ్లడం వెరీ ఛాలెంజింగ్. అయితే మా టీమ్ అందరూ చాలా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ తో జర్నీ చాలా అద్భుతంగా జరిగింది. **డైరెక్టర్ కార్తీక్ గారి గురించి?** కార్తీక్ గారు చాలా విజన్ ఉన్న డైరెక్టర్. ఆయన సెట్‌లో చాలా క్లారిటీగా ఉంటారు. సినిమాని చాలా అద్భుతంగా తీశారు. ఆయనతో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. **మీకు ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?** కథలో ప్రాధాన్యత ఉన్న అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ వుండే అన్ని రకాల పాత్రలు చేయ డానికి సిద్ధంగా ఉన్నాను. అలాగే నాకు సూపర్ హీరో మూవీస్ అంటే చాలా ఇష్టం. హనుమాన్ నాకు చాలా ఇష్టమైన సినిమా. **పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడ్యూసర్స్ గురించి?** చాలా పాషన్ ఉన్న నిర్మాతలు. చాలాసపోర్ట్ చేశారు. ఇలాంటి ప్రొడక్షన్ హౌస్‌లో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. సినిమాని ఎక్కడాకాంప్రమైజ్ అవ్వకుండా చాలా గ్రాండ్‌గా తీశారు. **కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి ?** వరుణ్ తేజ్‌గారితో ఒక సినిమా చేస్తున్నాను. అలాగే ఇంకొన్ని ప్రాజెక్ట్స్ కూడా రెడీగా ఉన్నాయి.

# 'కె-ర్యాంప్' సినిమా నుంచి మెలోడీ సాంగ్ విడుదల



**సక్సెస్ ఫుల్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'కె-ర్యాంప్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. 'కె-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ రాబోతోంది.

ఈ రోజు 'కె-ర్యాంప్" సినిమా నుంచి మ్యూజికల్ లవ్ సాంగ్ 'కలలే కలలే' రిలీజ్ చేశారు. ఈ పాటను చైతన్య భరద్వాజ్ క్లాసీ ట్యూన్‌తో కంపోజ్ చేయగా, కపిల్ కపిలన్ అందంగా పాడారు, భాస్కరభట్ల క్యాచీ లిరిక్స్ అందించారు. 'కలలే కలలే' పాట ఎలా ఉందో చూస్తే ' కలలే కలలే కనులకు నువు కనబడి కలలే, కథలే మొదలే వివరములే తెలియాలే, నా గుండెకేదో కబురే నీ వల్లే అందిందే, నీ చుట్టు చుట్టు తిరిగేలా చేసిందే, నాతోటి ఉండే మనసే నా మాటే వినకుందే, నీతోటి జట్టే కడుతోందే కడుతోందే, అందాల మాయ కళ్లే కాదా, ఊసులేవో నాలో పూసగుచ్చేలా నన్నే అద్దంలో చూస్తుంటే నిన్నే చూపిస్తోందే, రోజంతా అద్దంతో ఇబ్బందే, యే నీ గుండే నాలోనే అందంగా దాక్కుందే, నాక్కొంచెం చోటైనా లేకుందే..' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. నటీనటులు కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా, నరేష్,సాయి కుమార్,వెన్నెల కిషోర్ తదితరులుటెక్నికల్ టీమ్: ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి, యాక్షన్: పృథ్వీ, ఎడిటర్ : ఛోటా కె ప్రసాద్,డీవోపీ: సతీష్ రెడ్డి మాసం, మ్యూజిక్ చేతన్ భరద్వాజ్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా(సురేష్ శ్రీనివాస్), వంశీ శేఖర్, కోప్రొడ్యూసర్బాలాజీ గుట్ట,ప్రొడ్యూసర్ రాజేష్ దండాశివ బొమ్మకు, రచన, దర్శకత్వం జైన్స్ నాని



# 'ది లక్' సామాన్యుడి గేమ్ షో

## 10 లక్షల రూపాయల కారు బహుమానం

**రియాలిటీ షోలపై** ప్రస్తుతం ప్రజలకు ఎంతో మక్కువ కలుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రజా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ ద్వారా ప్రస్తుత పరిస్థితులను ఆధారంగా ఒక రియాలిటీ షో ప్రారంభం చేయనుంది. ఇప్పటికీ దేశంలోని పలు ప్రాంతాల నుండి పలు భాషల్లో రియాలిటీ షోలు ఉండగా అవి అన్ని ఎంతోకొంత సినీ సెలెబ్రిటీలను, అలాగే ఇతర రంగాలలో ప్రముఖులను షోలో భాగంగా చేసుకుని ముందుకు వెళ్తున్నాయి. కాని దేశంలోనే తొలిసారిగా కేవలం సామాన్యులు మాత్రమే తమ గేమ్‌లో ఉండేవిధంగా 'ది లక్' అనే రియాలిటీ షో ఉండబోతుంది అని ఈ షో నిర్వాహక బృందం వారు తెలిపారు. కాగా నేడు మీడియా సమక్షంలో ప్రజా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బృందం 'ది లక్' పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ఆర్ట్స్ బృందం ఈ గేమ్ షోకు సంబంధించిన కొన్ని అంశాలను మీడియాతో పంచుకున్నారు.

**'ది లక్' ముఖ్యాంశాలు :** స్థైర్యం, వ్యూహం, ఓర్పుఆధారంగా ఉండే సులభమైన సవాళ్లు. ప్రత్యేక ప్రతిభ అవసరం లేదు - కేవలం కృషి, దృష్టి, కొంచెం అదృష్టం. ప్రతి విజేతకు రూ.10 లక్షల బహుమతి. విశ్వసనీయ సబ్స్క్రైబర్లలోనుంచి యాదృచ్ఛికంగా ఎంపిక.జీరో రిజిస్ట్రేషన్ ఫీజు-పూర్తిగా ఉచితంగా పాల్గొనవచ్చు. నూతనత, వినూత్నతతో యువతను ఆకట్టుకునే కంటెంట్‌ను సృష్టించడంలో పేరుపొందిన ప్రజా ఆర్ట్స్ నిర్మించింది. **ఎందుకు 'ది లక్'?**ఇది కొత్తతరహా రియాలిటీ వినోదం-పట్టుదల, సహనం, మరియు అవకాశాలను పరీక్షించే వేదిక. అంతేకాక ఈ షోలో పార్టిసిపేట్ చేసిన ప్రతిఒక్కరికి ఖచ్చితమైన ఒక గిఫ్ట్ ఉంటుందని తెలిపారు. ఈ ఆటలో పాల్గొనాలి అంటే ఈ వెబ్సైట్ లో రిజిస్టర్ అవ్వండి www.theluck.world

# 'ఆహా'లో 'తెలుగు ఇండియన్ ఐడల్' షో చేస్తుండటం గర్వంగా ఉంది

## సీజన్ 4 స్క్రీనింగ్, గ్రాండ్ ప్రెస్ మీట్ లో నిర్మాత అల్లు అరవింద్..



**తెలుగులో అతి పెద్ద** సింగింగ్ షో ఆహా ఓటిటి తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 సక్సెస్ ఫుల్ గా ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఈ సీజన్‌లో టాప్ 12 కంటెస్టెంట్స్ టాలెంట్‌ను ఈ నెల 12వ తేదీ నుంచి ప్రతి శుక్రవారం, శనివారం సాయంత్రం 7 గంటల నుంచి ఆహాలో చూడొచ్చు. ఈ సంగీత కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు తమన్, గాయకులు కార్తీక్ మరియు గీతా మాధురి జడ్జెస్‌గా అలాగే శ్రీరామచంద్ర హోస్ట్‌గా, సమీరా భరద్వాజ్ కో హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ఈ రోజు తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 స్పెషల్ స్క్రీనింగ్ చేశారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో సింగర్ సమీరా భరద్వాజ్ మాట్లాడుతూ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 వంటి ప్రెస్టీజియస్ షోలో హోస్ట్‌గా చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ అవకాశాన్ని గౌరవంగా భావిస్తున్నా. ఈ షో గురించి మాట్లాడే ప్రతి మాటా నా మనసులో నుంచే వస్తోంది. అల్లు అరవింద్ గారికి, తమన్ గారికి థ్యాంక్స్. చెప్పాల్సినవి ఎన్నో ఉన్నాయి, అవన్నీ షోలోనే మాట్లాడుతాను. అన్నారు. సింగర్ గీతా మాధురి మాట్లాడుతూ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4కు జడ్జ్‌గా వ్యవహరించే అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్. ఇది మూడోసారి వరుసగా నేను ఈ కార్యక్రమానికి జడ్జ్‌గా చేస్తున్నాను. నేను కూడా రియాల్టీ షోస్‌లో పాడే సింగర్‌గా ఎదిగాను. ఇప్పుడు ఈ కంటెస్టెంట్స్‌ను చూస్తుంటే నన్ను నేను చూసుకున్నట్లు ఉంటోంది. తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 పెద్ద సక్సెస్ కావాలి, కంటెస్టెంట్స్ అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నా. అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 చేసే అవకాశాన్ని నాకు కల్పించింది అల్లు అరవింద్ గారు, త్రివిక్రమ్‌గారు. వారికి థ్యాంక్స్ చెబుతున్నా. నీలో ఓ కవి ఉన్నాడు అని త్రివిక్రమ్‌గారు అనేవారు.

ఈ షో మాలో ఒక కొత్త మార్పు తీసుకొచ్చింది. దాదాపు 6 వేల మంది కంటెస్టెంట్స్ నుంచి 12 మందిని సెలెక్ట్ చేయడం అంటే ఎంత టాలెంట్ పోటీ పడిందో అర్థం చేసుకోవచ్చు. ఈ షో తర్వాత మేము మ్యూజిక్ కన్సర్ట్స్‌కు వెళ్తే ఇండియన్ ఐడల్‌లో బాగా మాట్లాడుతున్నారు అని అంటున్నారు. మా కన్సర్ట్స్‌కు హాజరయ్యే ప్రేక్షకుల సంఖ్య రెట్టింపు అవుతోంది. అలాంటి గుర్తింపు మాకు తెలుగు ఇండియన్ ఐడల్ తీసుకొచ్చింది. నేను చేసిన సినిమాలు వాళ్ల ఇంటిదాకా తీసుకెళ్తే, ఈ షో నన్ను ప్రేక్షకుల ఇంటిలోపలికి తీసుకెళ్లింది. తెలుగు ఇండియన్ ఐడల్ కు పనిచేయడం ఒక బాధ్యతగా, గౌరవంగా భావిస్తున్నాం. ఈ షోలో డల్లాస్ నుంచి కూడా కంటెస్టెంట్స్ పాల్గొన్నారు. అమెరికాలో, ఆస్ట్రేలియాలో ఈ షోను ఆర్గనైజ్ చేయబోతున్నాం.

అందుకే గల్లీ టు గ్లోబల్ అనే క్యాప్షన్ పెట్టాం. కంటెస్టెంట్స్ పాడటం ఒక్కటే కాదు వారి కుటుంబ సభ్యుల భావోద్వేగాలు, ఇక్కడ గెలుపు కోసం ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు అనేవి అన్నీ క్యాప్చర్ చేస్తున్నాం. ఈ షోకు వస్తే మాకు హాలీడేకు వచ్చిన ఫీల్ కలుగుతుంటుంది. తెలుగు ఇండియన్ ఐడల్ ను ఒక ఆస్తిలా భావిస్తున్నాం. అన్నారు.

నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ ఈ రోజు వేరే మీటింగ్ ఉండి ఈ కార్యక్రమానికి రాలేకపోతానేమో అనుకున్నాను కానీ రాకపోయి ఉంటే ఇంత మంచి కొత్త టాలెంట్‌ను నేరుగా చూసే అవకాశం మిస్ అయ్యేది. తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 అద్భుతంగా వచ్చింది. అంత బాగా మీరు చేస్తానంటేనే సీజన్ 4కు ఇన్వెస్ట్‌మెంట్ పెడదాం అని అన్నాను. ఇండియన్ ఐడల్ వారికి ప్రతి సీజన్‌కు డబ్బు ఇచ్చి రైట్స్ తీసుకోవాల్సిఉంటుంది. గత సీజన్ కంటే ఈ సీజన్ 4 బాగా చేస్తున్నారు. ఇందుకు తమన్‌కు థ్యాంక్స్ చెప్పాలి. ఈ షోకు తమన్ లైఫ్ తీసుకొచ్చాడు. స్కూల్ లో చదువుతున్న పిల్లలు కూడా వచ్చి బాగా పాడుతున్నారు. ఇతర రాష్ట్రాల పిల్లలు తెలుగు నేర్చుకుని పాడుతున్నారు. తెలుగు ఇండియన్ ఐడల్ క్రేజ్ ఎంతలా ఉందంటే అమెరికాలో ఈ కార్యక్రమాన్ని చూస్తూ అక్కడి నుంచి కంటెస్ట్ చేసేందుకు వచ్చారు. మనం గల్లీ టు ఢిల్లీ అంటాం, కానీ ఇది గల్లీ టు గ్లోబల్ అయ్యింది. ఆహా నుంచి తెలుగు ఇండియన్ ఐడల్ షో చేస్తున్నందుకు గర్వంగా ఉంది. అన్నారు.

# నిర్మాతగా డబుల్ సెంచరీ సాధించడం నా జీవితాశయం


## వరల్డ్ రికార్డ్ హోల్డింగ్ ప్రొడ్యూసర్ తుమ్మలపల్లి రామసత్యనారాయణ..



**అత్యధిక భాషల్లో** సినిమాలు నిర్మించిన వ్యక్తిగా డా: డి.రామానాయుడు చరిత్రకెక్కితే... ఒకేరోజు 15 చిత్రాలు ప్రారంభించిన నిర్మాతగా ప్రపంచ రికార్డు సాధించారు భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ. అంతేకాదు ఈ 15 సినిమాలు ఏడాది వ్యవధిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే స్థిర సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ శతాధిక చిత్ర నిర్మాత తన పుట్టిన రోజు (సెప్టెంబర్ 10) సందర్భంగా మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు!!తన వల్ల తెలుగు సినిమాకి ఓ గొప్ప గౌరవం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని తుమ్మలపల్లి పేర్కొన్నారు. అయితే ఈ ఘనత తన ఒక్కడిదే కాదని, తన వెన్నంటి ఉన్న వందలాది మందికి కూడా చెందుతుందని తెలిపారు. 15 సినిమాల్లో 'యండమూరి కథలు, కెపిహెచ్‌బి కాలనీలో, మా నాన్న హీర, మహానాగ' చిత్రాల రెగ్యులర్ షూటింగ్ మొదలైందని, మిగతా చిత్రాలు ప్రిప్రొడక్షన్ జరుపుకుంటున్నాయని రామసత్యనారాయణ వివరించారు. ఇదే ఏడాదిలో ఒక ప్రముఖ దర్శకుడితో ఓ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించేందుకు సైతం సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పిన ఈ బహుముఖ ప్రతిభాశాలి... ఇండస్ట్రీకి వచ్చి ఇరవై ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుపుకుంటున్న ఈ పుట్టినరోజు తనకు చాలా ప్రత్యేకమని పేర్కొన్నారు!! నిర్మాతగా 200 చిత్రాలు పూర్తి చేయాలన్నదే తన జీవితాశయమని ఈ సందర్భంగా తుమ్మలపల్లి రామసత్యనారాయణ ప్రకటించారు!!

# దసరాకు వస్తున్న 'వాయుపుత్ర'

మన చరిత్ర



మరియు ఇతిహాసాలలో వాయుపుత్రుడు హనుమంతుడు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాడు. సప్త చిరంజీవులలో ఒకరైన హనుమంతుడు.. తన బలం, భక్తితో కాలాన్ని అధిగమించిన శాశ్వత యోధుడు. అలాంటి గొప్ప యోధుడి కథతో 'వాయుపుత్ర' చిత్రం రూపొందుతోంది. ఇది పర్వతాలను కదిలించిన భక్తి కథ కూడా. ఇది తరాలను తీర్చిదిద్దిన మరియు ప్రేరేపించిన హనుమంతుడి అచంచల విశ్వాసాన్ని సంగ్రహిస్తుంది. చందూ మొండేటి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సంస్థలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకర ప్రొడక్షన్స్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, శ్రీమతి సాయి సౌజన్య నిర్మాతలు. ఈ చిత్రం.. చరిత్ర, భక్తి, ఆధునిక దృశ్యాల యొక్క ఉత్కంఠభరితమైన కలయికను హామీ ఇస్తుంది. భారీస్థాయిలో 3డీ యానిమేషన్ చిత్రంగా రూపుదిద్దుకుం టున్న 'వాయుపుత్ర', హనుమంతుని కాలాతీత కథను గొప్ప దృశ్యకావ్యంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. 2026 దసరాకు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం మరియు కన్నడ భాషలలో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. హనుమంతుడు కొండపై నిలబడి, దహనమవుతున్న లంకను చూస్తున్న శక్తివంతమైన పోస్టర్.. ఇది కేవలం సినిమా కాదు, థియేటర్లను దేవాలయాలుగా మార్చే పవిత్ర దృశ్యం. 'వాయుపుత్ర' ఒక సినిమాటిక్ మైలురాయిగా మారనుంది. హృదయపూర్వక కథనాన్ని అద్భుతమైన 3డీయానిమేషన్ విజువల్స్‌తో మిళితంచేసి, మన అత్యంత గౌరవనీయమైన సాంస్కృతిక చిహ్నాలలో ఒకటైన ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లనుంది.



అపజయాలకు కుంగిపోని వారుండరంటే అతిశయోక్తి కాదేమో. కానీ శ్రీదేవి మాలప్ప పోల్ వీటన్నింటికీ అతీతం. ఎన్ని వైఫల్యాలు ఎదురైనా... తన లక్ష్యాన్ని సాధించడం కోసం అహర్నిశలూ శ్రమించింది. ఇటీవల విడుదలైన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్(ఐఎఫ్ఎస్) ఫలితాల్లో ఆలిండియా 73వ ర్యాంకును దక్కించుకుంది.

**ఆమె ఎవరో తెలియాలంటే...**

మాది కర్ణాటకలోని బెళగావి జిల్లా కిత్తూరు. అమ్మానాన్నలు మాలప్ప పోల్, భారతి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నేను బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశాను. ప్రకృతిలో మమేకమై, జీవజాతుల్ని దగ్గరనుంచి చూడటం అంటే నాకు చాలా ఇష్టం. కానీ వ్యాపారం, స్వలాభాల కోసం అడవులను నాశనం చేస్తున్నాం. అందుకే పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేయాలి అనుకున్నా. నా సీనియర్‌లు ఐఎఫ్ఎస్‌లో ఉన్నారు. వాళ్ల ప్రేరణతో యూపీఎస్సీ రాయాలనుకున్నా. అలా 2019 నుంచి

## వైఫల్యాల్ని అధిగమించి లక్ష్యం దిశగా..

పరీక్షలకు చదవడం మొదలు పెట్టాను. ఎలాంటి శిక్షణ లేకుండా, స్వతహాగా నోట్స్ సిద్ధం చేసుకునే దాన్ని. ఇలా నాలుగుసార్లు పరీక్ష రాశాను. అన్నీ విఫలయత్నాలే. అలా అని నిరాశ పడలేదు, ప్రయత్నించడమూ మానలేదు. కానీ ఐదోసారి ప్రయత్నించే ముందు ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడాలి అని నిశ్చయించుకున్నా. ఆర్థికంగా నిలదొక్కుకుని నా లక్ష్యం మీద దృష్టి పెడదాం అనుకున్నా. వేరే పనులు చేస్తూ... యూపీఎస్సీ రాయడం అంటే కష్టమే. ఎలానో ఇన్ని సంవత్సరాలు కేటాయించావు... ఒక్క సంవత్సరం ఆగి చూడొచ్చుగా అన్నారంతా. కానీ ఏ పని లేకుండా ఇంట్లోనే ఉండటం ఇష్టం లేదు నాకందుకే ప్రభుత్వ ఉద్యోగాలకి రాస్తూ ఉండేదాన్ని. ఈ క్రమంలోనే 2023లో ఎఫ్‌సిఐ (ఫుడ్ కార్పొరేషన్ ఇండియా) క్వాలిటీ కంట్రోల్ విభాగంలో గ్రేడ్-3 అసిస్టెంట్‌గా కొలువు సాధించాను.

నల్గొండ జిల్లాలోని మిర్యాల గూడలో పోస్టింగ్ వచ్చింది. రెండున్నరేళ్లుగా ఇక్కడే పనిచేస్తున్నా. నా లక్ష్యాన్ని మాత్రం వదలాలి అనుకోలేదు. ఈ ఉద్యోగం నాకు తాత్కాలిక విజయం మాత్రమే. గమ్యాన్ని చేరుకోవ డానికి ఉత్తేజం నింపేదిగా దీన్ని భావించా. ఎఫ్‌సీఐలో విధులు నిర్వర్తిస్తూనే యూపీఎస్సీకి సన్నద్ధమయ్యా. పనివేళలు పూర్తయ్యాక చదువుకునేదాన్ని, సెలవు రోజుల్లో ప్రభుత్వ గ్రంథాలయంలో ఎక్కువగా గడిపేదాన్ని. ఈ శ్రమకు ఫలితంగానే... ఐఎఫ్ఎస్ ఉద్యోగాన్ని సొంతం చేసుకున్నా. ఈ ప్రయాణంలో అమ్మానాన్నలు, నా సహోద్యోగులు అందించిన సహాయం మరచిపోలేనిది. మనం అనుకున్నది జరగకపోతే కొన్నిసార్లు డీలా పడిపోతాం. ప్రయత్నాలు ఆపేస్తాం, రూటు మార్చుకుని వేరేవి సాధించాలి అనుకుంటాం. అలాకాకుండా, తాత్కాలికంగా ధ్యాస మళ్లించుకున్నా... లక్ష్యాన్ని మరచిపోకుండా ప్రయత్నిస్తే విజయం తప్పక వరిస్తుంది. ఇందుకు నా జీవితమే ఉదాహరణ.

## పేదరికాన్ని నిర్మూలించడానికి..



రాజకుమారి

**దట్టమైన ప్రాంతం అది. కనీస సౌకర్యాల ఊసే లేదు. ఏళ్ల తరబడి వాళ్లది అదే పరిస్థితి. అది చూసి కదిలిపోయారు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా. తాండవిస్తోన్న పేదరికాన్ని నిర్మూలించడానికీ, అభివృద్ధిబాట లో నడిపించడానికీ 30 కుటుంబాలను దత్తత తీసుకున్నారు.**

తన మనోగతాన్ని చెప్పుకొచ్చారిలా.... అభివృద్ధి అవసరం... అట్టడుగు స్థాయిలో, పేదరికం, సమస్యలతో సతమతం అయ్యే వారికే తెలుస్తుంది. నేనూ అలాంటి చోటు నుంచే వచ్చాను. మాది శ్రీకాకుళం జిల్లా టెక్కలి వాటి కొల్లివలస చుట్టూ కొండలు, గుట్టలతో... రోడ్డు సదుపాయం కూడా సరిగ్గా లేని ప్రాంతం. నాన్న గణియా మాధవరావు, రైతు. అమ్మ దమయంతి. చిన్నప్పట్నుంచి చదువంటే ఇష్టం. కానీ దగ్గర్లో స్కూళ్లు లేవు. టెక్కలి వెళ్లి చదువుకోవాల్సిందే. బస్సుల రాకపోకలూ తక్కువే అందుకే రోజూ దాదాపు 8 కి.మీ నడిచేదాన్ని, చీకటి, భయంతో ఎన్ని అవస్థలో చదువు మీద నాకున్న ఆసక్తి చూసి, అమ్మానాన్నలూ ప్రోత్సహించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా చదువాపకూడదని నేనూ పట్టుదలగా ఉండేదాన్ని. అలా ఏడోతరగతి పూర్తిచేశా. తర్వాత గురుకుల పాఠశాలలో సీటు వచ్చింది. ఇంటర్ కూడా గురుకుల కళాశాలలోనే చదువుకున్నా. విశాఖపట్నంలోని బీవీకే కాలేజీలో డిగ్రీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీజీ పూర్తిచేశాను. .

**ఆయన ప్రోత్సాహంతోనే...** నా భర్త శ్రీహరి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించేవారు. చక్కగా చదువుతావు, ప్రభుత్వం ఉద్యోగాలకు ప్రయత్నించు అని ఆయనే నన్ను ప్రోత్సహించారు. దానితో పోటీ పరీక్షలకు సిద్ధం కావడం మొదలు పెట్టాను. పలు ఉద్యోగాలకు దరఖాస్తు చేసి, పరీక్షలు రాసేదాన్ని. అలా కోని సహకారశాఖలో ఉద్యోగం వచ్చింది. శిక్షణలో ఉండగానే గ్రూప్1 ఫలితాలు వచ్చాయి. దాంతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి, డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించాను. తర్వాత విజయవాడ, కాకినాడ, గుంటూరు, తూర్పు గోదావరి జిల్లాల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించాను ఎక్కడున్నా నాదైన ప్రణాళికలతో విధులు నిర్వర్తించేదాన్ని. 2016లో ఐఏఎస్‌గా పదోన్నతి పొందాను. గత సంవత్సరం నంద్యాల జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టాను. కెరియర్‌లో రాణించడానికి మా అమ్మానాన్నలు, నా భర్తే కారణం. ఇంటి బాధ్యతలన్నీ వాళ్లే చూసుకున్నా డీలా పడినప్పుడల్లా నాన్న వెన్నుతట్టేవారు. ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నా అని సంతోష పడేలోపే... అమ్మానాన్నలు దూరమయ్యారు.

**నెమిళ్లకుంట అభివృద్ధి లక్ష్యంగా...**

కలెక్టరుగా పోస్టింగ్ వచ్చాక.. నా దృష్టి చెంచు గూడెల మీదకు మళ్లింది. ఇక్కడి వాళ్ల పోషకాహార లోపంతో



అనారోగ్యాల బారిన పడటం గమనించాను. వసతుల లేమితో వీళ్ల పడుతున్న కష్టాలు.. చిన్నప్పటి నా గ్రామాన్ని తలపించాయి. అందుకే ఈ ప్రాంతాభివృద్ధికి కృషిచేయాలనుకున్నా. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తీసుకువచ్చిన పి4 కార్యక్రమం నన్ను ఆకర్షించింది. దాంతో నెమిళ్లకుంటలోని 30 బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకున్నా. ప్రతి కుటుంబానికి మౌలిక వసతులు సమకూర్చడంతోపాటూ, ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ఉపాధి కూడా చూపించాలనుకున్నా. ఇప్పుడు అదే పనిలో ఉన్నా. స్థానిక కమ్యూనిటీ హాల్‌కు మరమ్మతులు చేయించి.. దాన్ని యువత, మహిళలకు నైపుణ్యాలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ఉన్నా. ఒక గూడేన్ని అభివృద్ధి చేస్తే.. మిగతా వాటికి ఇదో నమూనాగా మారుతుందని నా అభిప్రాయం. దాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నా.







ఫ్యాషన్ ఫ్యాషన్


## చూడముచ్చటగా మినీ హారం





అమ్మాయిలకు ఆభరణాలంటే ఎంతష్టమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎన్న రకాలున్నా కొత్త రకం నగ కోసం వెతుకుతూనే ఉంటారు. అందుకే, తయారీదారులు కూడా ఎప్పటికప్పుడు నయా డిజైన్లతో మార్కెట్‌లోకి వస్తుంటారు. సరికొత్త ట్రెండ్‌లను సృష్టిస్తుంటారు. అలా ఇప్పుడు మినీ హారాలు సందడి చేస్తున్నాయి. ఎన్నో రకాలు ఉండగా.. ఈ మినీ హారమేంటనేగా మీ సందేహం. చోకర్‌లూ, కంటెలు, నెక్లెస్‌లు, కాలర్‌బోన్ పై వరకూ ఉంటే, హారం కాస్త పొడవుగా ఉంటుంది. దాంతో వీటిని ఒకదానికొకటి జతగా ఎంచుకోవడం అలవాటైపోయింది. కానీ, ఇప్పుడు ఈ స్టైల్‌కి భిన్నంగా మినీహారం ఉంటోంది. నెక్లెస్ కంటే పొడవుగా, హారం కంటే పొట్టిగా.. ఈ రెండింటి అవసరాలనూ తీర్చేటట్లుగా డిజైన్ చేస్తున్నారు. ఇవి చీరల మీదకే కాదు, లెహెంగాలు, పట్టు కుర్తీలు.. ఇలా అన్నింటి మీదకూ నప్పేస్తున్నాయి. మీరూ వాటినోసారి చూడండి.









## అల్పాహారంతోనే ఆనందమట !



పిల్లలు పొద్దున్నే కడుపునిండా తిని బడికెళ్లాలని అందరం కోరుకుంటాం. కానీ ఆలస్యంగా నిద్రలేవడమో, సమయానికి వంట పూర్తికాకపోవడమో.. ఇలా పలు కారణాల వల్ల అది అన్ని రోజులూ సాధ్యంకాకపోవచ్చు. పిల్లలు తినలేదని యువదంపతులు బాధపడుతుంటే కొందరు పెద్దవాళ్లు మా చిన్నప్పుడు టిఫిన్ తినే అలవాట్లు లేవు. సూర్యుడు నడినెత్తికొచ్చాకే ఓ ముద్ద తినేవాళ్లం అంటారు. ఇంకొందరేమో అసలు చాలా దేశాల్లో టిఫిన్ తినే అలవాటే లేదు. తెలుసా! అనేస్తారు. ఇలాంటి అపోహలపైనే సరికొత్త పరిశోధన చేశారు ఇంగ్లండు ఆంగ్లియా రస్కిన్ యూనివర్సిటీ, మెక్సికో యూనివర్సిదాద్ ది లాస్ అమెరికాస్ సంస్థల శాస్త్రవేత్తలు, ఇందుకోసం 42 దేశాల్లోని, లక్షన్నర మంది 10-17 ఏళ్ల మధ్య ఉన్న విద్యార్థుల ఆహారపుటలవాట్లనీ వాళ్ల మానసికస్థితుల్నీ పరిశీలించారు. అందర్నీ చూశాక బ్రేక్‌ఫాస్ట్ తినకున్నా అన్ని పనులూ చురుగ్గా చేసే పిల్లలున్నారు. కానీ వాళ్లలో మానసికానందం లేదు. సదా చిరునవ్వు చిందించే తత్వం కనిపించదు. అదే అల్పాహారం తినేవాళ్లలో ఆ ఆనందంపాలు ఎక్కువ. సహనం కూడా మెండుగా ఉంటోంది. బ్రేక్‌ఫాస్ట్ తిననివాళ్లతో పోలిస్తే వీళ్లు మానవ సంబంధాల్లోనూ రాణిస్తున్నారు అని తేల్చారు శాస్త్రవేత్తలు. కాబట్టి, పక్కవాళ్ల మాటలు పట్టించుకోకుండా పిల్లలు అల్పాహారం తినడం తప్పనిసరి చేయమంటున్నారు.

**చెలి చిట్కా**


**పసి పిల్లలకు అజీర్తిచేసి కడుపు ఉబ్బరంగ బాధపడుతుంటే తమల పాకులను (1 నుంచి 10) వెచ్చచేసి ఉదరం మీద వేస్తే సాఫీగా విరోచనం అవుతుంది.**



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న :** మా అమ్మాయిని కొందరు వేధిస్తున్నారు. లండన్‌లో ఉద్యోగం చేస్తున్న ఆమెను అప్రతిష్ట పాలు చేయడానికి ఒక అదృశ్య యువకుడు కుట్రపన్నుతున్నాడు. మా అమ్మాయిపై మేనేజ్‌మెంటుకు లేని పోని ఫిర్యాదులు చేసి ప్రమోషన్ రాకుండా అడ్డుకున్నాడు. ఆమె మరొక సంస్థలో ఉద్యోగం కోసంప్రయత్నం చేస్తే అక్కడికి వెళ్ళి చాడీలు చెప్పాడు. ఏడాది నుంచి ఈ సమస్యతో సతమతమైన ఆమె సెలవు పెట్టి వారం క్రితం మా ఇంఇకి వచ్చేసింది. అయినా ఆ యువకుడు మా ఇరుకు పొరుగు వారికి మా అమ్మయిపై లేని పోనివి చెపుతున్నట్లు తెలిసింది అయితే ఆ అబ్బాయి ఇప్పటి వరకు మా అమ్మాయి ఎదురు పడలేదు. కనీసం కనిపించడంలేదు. అతను ఎందుకు ఆమెపై కక్ష కట్టాడో అర్థం కావడం లేదు. ఆమె ఇక్కడికి వచ్చినా మనశ్శాంతితో ఉండలేక

## వ్యథ అవి అర్థం లేని మాటలు



పోతున్నది. తన బాధలు చెప్పు కుని ఏడుస్తోంది. బయటికి రావడానికి భయపడి తన గదిలోనే ఉంటోంది. ఆమె పేరున్న కాలేజీలో బి.టెక్ చదివిన తరువాత ఎంబిఎ పూర్తి చేసింది. రాత్రి పగలు కష్ట పడి చదివి ర్యాంకు తెచ్చుకున్నది. విదేశాలలో అయితే మరింత ఉన్నత స్థితికి వెళ్ళవచ్చు. అన్న ఉద్దేశ్యంతో లండన్ వెళ్ళి ఉద్యోగం చేస్తోంది. వయస్సు 30 ఏళ్ళు పూర్తయినందున పెళ్ళి చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ దశలో ఆమె పరిస్థితి దయనీయంగా మారింది. ఈ సమస్య నుంచి బయటపడే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, విజయవాడ**

**జవాబు :** అమ్మా, మీ అమ్మాయికి ఎవరూ వేధించడం లేదు. సాధింపులు, కుట్రపన్నడాలు అసలేకాదు. ఆమె తీవ్రమైన మానసిక సమస్యతో బాధపడుతోంది. అనుమానం, భ్రమ, భ్రాంతులకు గురవుతుననది. లేనివి ఉన్నట్టు ఊహించుకుని భయ పడు తోంది. ఇలాంటి సమస్యలకు దీర్ఘకాళిక మానసిక ఒత్తిడి, నిద్రలేమి, హార్మోన్ల అసమతుల్యత లాంటి పలు అంశాలు కారణాలుగా పరిణమిస్తుంటాయి. తనకు ఎవరో హాని చేస్తున్నారని ఆమె భ్రమపడుతోంది. తనకు తెలియ కుండా, ఎదురుపడకుండా కనిపించకుండా ఉన్నాడని భ్రాంతికి గురవుతున్నది. ఆమె చెపుతున్నవన్నీ అర్థంలేని మాటలని గుర్తించండి. వెంటనే మీ ఊరిలోని సైకియాట్రిస్టును సంప్రదించండి. సమస్య తీవ్రంగా ఉంటే కన్నాళ్ళ ఆసుపత్రిలో ఉంచండి. ఈ సమస్య నుంచి బయట పడటానికి దీర్ఘ కాలం మందులు వాడాల్సి ఉంటుంది. డాక్టరు సలహా మేరకు క్రమంగా మందులు వాడండి. ఆరోగ్యం కుదుట పడిన తరువాత డాక్టరు సలహా తీసుకుని పెళ్ళి ప్రయత్నాలు చేయండి. మందులు వాడుతూ రోజు వాకింగ్, వ్యాయామాలు చేయించండి. సమతుల ఆహారం, సరైన నిద్ర పట్లశ్రద్ధ చూపండి. అవసరంఅయితే కౌన్సిలింగ్ చేయించండి.

## పాస్తా రుచిగా..



**కావలసిన పదార్థాలు:** పాస్తా ఒకటిన్నర కప్పు, చిన్నగా తరిగిన అల్లం, వెల్లుల్లి ముక్కలు అర టీస్పూన్ చొప్పున, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చిరెండు చొప్పున, క్యారెట్, క్యాప్సికం ముక్కలు టేబుల్స్పూన్ చొప్పున, ఉప్పు రుచికి సరిపడా, చిన్నగా తరిగిన టొమాటోలురెండు, మిరియాలపొడిపావు టీస్పూన్ పావు, అర టీస్పూన్ చొప్పున, చొప్పున, టొమాటోసాస్ టేబుల్స్పూన్, రెడ్ చిల్లీసాస్ టీస్పూన్, కొత్తమీర తురుము గుప్పెడు.

**తయారీ విధానం:** గిన్నెలోకి ఐదు కప్పుల నీళ్ల తీసుకుని వేడిచేయాలి. కొద్దిగా ఉప్పు, కాస్త నూనె వేయాలి. ఇలా వేయడం వల్ల పాస్తా అతుక్కోకుండా పొడిపొడిగా ఉంటుంది. నీళ్ల మరుగుతున్నప్పుడు గోధుమ పాస్తా వేసి మెత్తగా ఉడికించాలి. నీళ్ల లేకుండా వడకట్టుకుని ప్లేటులో వేసుకోవాలి. కడాయిలో నూనె పోసి అల్లం, వెల్లుల్లి తరుగు, తర్వాత, పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్, క్యాప్సికం, టొమాటో ముక్కలు వేసుకుని వేయించాలి. మూడు వంతులు వేగిన తర్వాత మిరియాలపొడి, కారం, గరం మసాలా, ధనియాల పొడులను వేయాలి.. తర్వాత టొమాటో సాస్, రెడ్ చిల్లీసాస్, తగినంత ఉప్పు కలపాలి. తక్కువ మంట మీద మరికాసేపు వేయించి పాస్తా వేయాలి. ఇప్పుడు మంట పెంచి పాస్తాను కలుపుతూ ఉడికించాలి. చివరగా కొత్తిమీర తురుము చల్లి దించేస్తే వేడివేడి మసాలా పాస్తా సిద్ధం.

## భక్తుని కోరిక

ఆధ్యాత్మికం

**సాయిబాబా మహా సమాధి** చెందక పూర్వము తనకును, నాందేడ్ మౌలానాకును అభేదమని నాందేడ్‌కు చెందిన తరంజీ వాడియాకు నిదర్శన పూర్వకముగా తెలిపారు. సాయిమహా సమాధి చెందారు. అయితే సాయికి ఇతర సత్పురుషులకును అభేదము అట్లేయుండునా? భిన్నముగా ఉండునా? అన్న ప్రశ్న ఉదయించును. దీనిని తనకు జరిగిన అనుభవ పూర్వకముగా రేగే జూన్ 11, 1936న వెల్లడించాడు. ఈ సంఘటన 1928వ సంవత్సరములో రేగేకు జరిగినది.

రేగే తీర్థ యాత్రలు చేయుచూ దక్షిణేశ్వరమునకు వెళ్లాడు. అది రామకృష్ణ ధ్యాస భూమి. ఆయన పరమహంసగా రూపొందిన స్థలము. రేగేకు అక్కడున్న రాంలాలా విగ్రహాన్ని చూద్దామని కోరిక మిక్కుటముగా నున్నది. రాంలాలా లేదా బాల రామచంద్రుడు అనేది ముద్దులొలుకు నొక చిన్న లోహ మిగ్రహము. జటాధారి అనువారు రాంలాలాను పసిబిడ్డ వలె సాకుతూ రామ దర్శనాన్ని పొందిన భాగ్యశాలి. ఆ జటాధారి ఆ రాంలాలాను రామకృష్ణులకు అప్పగించారు. ఇక రామకృష్ణులకు రాంలాలా తోటే లోకము. ఉపాసనా దైవమును. ఒక రోజు రూంలాలా ఏదో తినాలని మొండికేశాడు. రామకృష్ణులు పొట్టుతీయని అటుకులను ఇచ్చాడు. ఆ అటుకులు తిని రాంలాలా నాలుక గీరుకు పోయింది. అది చూసి



రామకృష్ణులు పడిన బాధ వర్ణనాతీతం. అయో! తల్లి కౌసల్య వెన్న, మీగడలను పెట్టే నీ నోటిలోనికి మోటు పదార్థాన్ని పెట్టాను గదా! తండ్రీ ! అని రామకృష్ణులు విల విలలాడి పోయాడు. రాంలాలా ఒక చిన్న లోహ విగ్రహమా? చూచు వారలకదియే. కాని సజీవ చిన్ని రాముడే రామకృష్ణులకు, అట్టి రాంలాలాను తనివితీరా చూద్దామని రేగే కోరిక. రాంలాలా విగ్రహమును చూపమని గైడును కోరగా ఒక పెద్ద విగ్రహమును చూపి అదే రాంలాలా అని వాదించెను. రేగే మనస్సు బాధ పడెను. అంతలోని ఒక పూజారి వచ్చి దక్కను ప్రాంతము నుండి వచ్చినది ఎవరు? అని అడిగి రేగేకు రాంలాలాను చూపెను. తనకు అంతకు ముందు రాత్రి స్వప్నములో దక్కను ప్రాంతము నుండి వచ్చినతనికి అన్నీ దగ్గర ఉండి చూపమని ఆదేశము వచ్చినదని తెలిపి రేగేకు అన్నీ దగ్గర ఉండి చూపించెను. స్వప్నములో ఆదేశించినది రామకృష్ణ పరమహంసా? కావచ్చును. సాయిబాబానా?కావచ్చును. ఎవరైనను ఒకటియే గదా! భక్తుని కోరిక మహనీయులకు సంతసము గదా!

**- యం.పి.సాయినాథ్**

# పాక్‌కు ఘోర అవమానాలు

## మూడింటిలో దారుణ ఓటమి

### భారత్, పాక్ మధ్య ఓల్టేజ్ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** ఈ నెల 14న 2025 ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. క్రికెట్ చరిత్రలో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్రమైన పోటీ కొన్ని ఉత్తేజకరమైన మ్యాచ్‌లను అందించింది. అయితే, కొన్నిసార్లు పాకిస్థాన్ తమ చిరకాల ప్రత్యర్థితో ఆడినప్పుడు దారుణమైన ఓటములను ఎదుర్కొంది. ఈ ఓటములు కేవలం మ్యాచ్‌లు ఓడిపోవడం మాత్రమే కాదు. అవి దేశానికి అవమానకరమైన సందర్భాలుగా మిగిలిపోయాయి. ఈ పరాజయాలు భారీ ఓటములుగా, ఊహించని షాక్‌లుగా గుర్తుండిపోయాయి. 1980లలో పాకిస్తాన్ జట్టు చాలా బలంగా ఉండేది. 1985లో షార్జాలో భారత్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో వారి బౌలింగ్ అద్భుతంగా కనిపించింది. రవి శాస్త్రి, సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు పెద్దగా రాణించకపోయినప్పటికీ, అప్పటి కెప్టెన్ కపిల్ దేవ్, మొహమ్మద్ అజారుద్దీన్ జట్టును 125 పరుగుల గౌరవప్రదమైన స్కోర్‌కు చేర్చారు. ఈ లక్ష్యం పాకిస్తాన్‌కు చాలా సులభం అని అందరూ అనుకున్నారు. కానీ, పాకిస్తాన్ బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కేవలం 87 పరుగులకే ఆలౌట్ అయ్యి, భారీ ఓటమిని చవిచూశారు. అలాగే గత ఏషియా కప్‌లో కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్ పాకిస్తాన్ అభిమానులకు పీడకలగా మిగిలిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ అద్భుతమైన సెంచరీల సాయంతో 356 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఈ లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ కేవలం 32 ఓవర్లలో 128 పరుగులకే ఆలౌట్ అయ్యింది. భారత్ చేతిలో 228 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇది పాకిస్తాన్‌కు భారత్ చేతిలో ఎదురైన అతి పెద్ద పరాజయాల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఇక భారత్ చేతిలో పాకిస్తాన్‌కు ఎదురైన మరో అవమానకరమైన ఓటమి ఇది. కరాచీలో పాకిస్తాన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ముందుగా బ్యాటింగ్ చేసి 286 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. సొంత గడ్డపై విజయం సాధిస్తారని ఆశించినా కానీ, భారత్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి, 46.5 ఓవర్లలో 287 పరుగులు చేసి సులభంగా విజయం సాధించింది. ఇది కూడా పాకిస్తాన్‌కు పెద్ద అవమానంగా మిగిలిపోయింది.







# సత్తా చాటిన భారత్

కొరియా 4-2 తేడాతో ఓటమి

ఆట

**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025, తొలి సూపర్ 4 పోరులో కొరియాను ఓడించి భారత్ సత్తా చాటింది. హాంగ్జౌలో బుధవారం జరిగిన తొలి సూపర్ 4 మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు దకిణ కొరియాను 4-2 తేడాతో ఓడించింది. భారత్ తరపున వైష్ణవి ఫాల్కే, సంగీతా కుమారి, లాల్రెమ్సియామి, రుతుజా పిసల్ గోల్స్ చేయగా, కిమ్ యుజిన్ కొరియా తరపున రెండు గోల్స్ పెనాల్టీ కార్నర్ల ద్వారా సాధించారు. మ్యాచ్ ప్రారంభమైన రెండు నిమిషాల్లోనే పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుని భారత్ శుభారంభం చేసింది. ఉదిత కొట్టిన స్టింగ్ స్ట్రైక్‌ను కొరియా గోల్ కీపర్ సియోయోన్ లీ అడ్డుకున్న తర్వాత సెట్‌పీస్ నుండి ఇంజెక్టర్ వైష్ణవి విఠల్ ఫాల్కే (2వ నిముషం) రీబౌండ్‌లో బంతిని గోల్‌గా చేసి భారత్‌కు తొలి ఆధిక్యాన్ని అందించింది. రెండవ క్వార్టర్‌లో భారత్ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. నాలుగు నిమిషాల కంటే తక్కువ సమయంలో పెనాల్టీ కార్నర్‌ను సంపాదించింది. కానీ భారత గోల్ కీపర్ బిచు దేవి ఖరీబమ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సేవ్‌ను చేయడంతో మొదటి అర్ధభాగం ముగిసే సమయానికి 1-0 ఆధిక్యంలో ఉంది. రుతుజా దాదాసో పిసల్ డీ ఏరియా లోపల ముగ్గురు డిఫెండర్లను డ్రిబుల్ చేసి సంగీతా కుమారి (33)కి పాస్ ఇచ్చారు. అయితే, యుజిన్ కిమ్ (33) పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడంతో కొరియా ఒకదాన్ని వెనక్కి తీసుకుంది. అయినా భారత్ దాడి కొనసాగించి 40వ నిమిషంలో లాల్రెమ్సియామి క్లినికల్ చేసిన ప్రయత్నంతో 3వ క్వార్టర్ ముగిసే సమయానికి భారత్3-1తో నియంత్రణలో ఉంది. నాల్గవ క్వార్టర్‌లో యుజిన్ కిమ్ (53) ఆటలో తనరెండవ గోల్‌ను కొట్టి, మరోసారి పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చింది. రుతుజా మొదటి సూపర్ 4పూల్ ఎన్‌కౌంటర్‌లో 4-2తేడాతో ఆధిక్య విజయాన్ని సాధించింది.

## వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్:

# కాంస్య పతక పోరులో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025, మహిళల రికర్వ్ జట్టులో భారత్ ఓటమిని ఎదుర్కొంది. కాంస్య పతక పోరులో ఒలింపిక్ ఛాంపియన్ దక్షిణ కొరియాతో భారత్ పోరాడినా ఫలితం లేకుండా పోయింది. బుధవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల రికర్వ్ జట్టు దీపికా కుమారి, అంకితా భకత్, గాథా ఖడ్కే దక్షిణ కొరియా చేతిలో 3-5 తేడాతో ఓడిపోయారు, చివరి సిరీస్‌లో షూటాఫ్‌కు 58 పరుగులు అవసరమైనప్పుడు 56 పరుగులు చేశారు. తన తొలి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో గాథా తన తొలి రెండు షాట్‌లలో 6, 8 పరుగులు చేయడంతో భారత్ మ్యాచ్‌ను పేలవంగా ప్రారంభించింది. ఈ స్కోర్‌లను కొరియా సద్వినియోగం చేసుకుని తొలి సెట్‌ను 54-51తో గెలుచుకుంది. కానీ, తరువాతి రెండు సెట్లలో భారత్ బలంగా పుంజుకుని వరుసగా రెండు సెట్లను 57 పరుగులు సాధించి, ఒక సెట్‌ను గెలిచి, మరొక సెట్‌ను సమం చేయడం ద్వారా మ్యాచ్ స్కోరును 3-3తో సమం చేసింది. చివరి సెట్‌లో, కొరియా తన ప్రతిభను ప్రదర్శించింది, మ్యాచ్‌లో అత్యధిక స్కోరు అయిన 58ని నమోదు చేసింది. చివరికి 2 పాయింట్ల తేడాతో భారత్ ఓడిపోయింది. దీనితో, భారత్ రికర్వ్ జట్టు 4వ స్థానంలో నిలిచింది. మరియు 2015 ఎడిషన్‌లో రజతం తర్వాత భారత్ ఆర్చర్ల తొలి రికర్వ్ మహిళల జట్టు పతకాన్ని జోడించడంలో విఫలమైంది.



## ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో

# భారత్ గెలుపు

### అర్హత రేసు నుంచి 6-0తో బ్రూనై నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి అండర్ 23 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో 6-0 తేడాతో బ్రూనైను భారత్ ఓడించింది. తదుపరి అర్హత రేసు నుంచి నిష్క్రమించింది. ఖతార్‌లోని దోహాలోని సుహీమ్ బిన్ హమద్ స్టేడియంలో జరిగిన క్వాలిఫయర్స్‌లో గ్రూప్ బీలో భారత అండర్ 23 పురుషుల జాతీయ జట్టు తమ చివరి మ్యాచ్‌లో 6-0 తేడాతో బ్రూనై దారుస్సలామ్‌ను ఓడించింది. బ్లూ కోల్ట్స్ బహ్రెయిన్‌ను 2-0తో ఓడించి, ఆతిథ్య ఖతార్ చేతిలో 1-2తో ఓడిపోయి, బ్రూనై దారుస్సలాంపై విజయం సాధించింది. గ్రూప్ దశలో రెండవ స్థానాన్ని దక్కించుకున్నా కానీ తొలి ఎఎఫ్‌సి అండర్ 23 ఆసియా కప్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. మిడ్‌ఫీల్డర్ విబిన్ మోహనన్ (5వ నిముషం, 7, 62) హ్యాట్రిక్ సాధించగా, మహమ్మద్ ఐమెన్ (87, 90+7) రెండు గోల్స్, ఆయుష్ ఛెత్రి (41) ఒక గోల్ చేశాడు. భారత్ తన తొలి గోల్‌తో శుభారంభం చేసింది. ఐదవ నిమిషంలోనే విబిన్ టాకిల్ కొట్టి తన జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. రెండు నిమిషాల తర్వాత మిడ్‌ఫీల్డర్ మళ్ళీ గోల్ చేశాడు. మూసా 32వ నిమిషంలోనే సెంటర్ ఫార్వర్డ్ పార్థిబ్ గొగోయ్‌ను పోటీలోకి ప్రవేశపెట్టడంతో మరింత దాడి చేసే అవకాశం లభించింది. తొమ్మిది నిమిషాల తర్వాత, ఆయుష్ మూడవ గోల్ చేశాడు. నాల్గవ గోల్ చేయడానికి 15 నిమిషాల కంటే కొంచెం ఎక్కువ సమయం పట్టింది. ఐమెన్ కూడా బ్రూనై గోల్‌మోత్‌ను ఢీకొట్టి 83వ నిమిషంలో గోల్‌లోకి దూసుకెళ్లాడు. ఐమెన్ మరో రెండు అద్భుతమైన గోల్స్ చేసి జట్టును ఆరు గోల్స్‌గా మార్చాడు. ఈ రెండూ ఆటలో చివరి దశలో ఉన్న లాంగ్ రేంజర్లే, బ్లూ కోల్ట్స్ ఆధిక్యాన్ని 6-0 గా నిలిపాయి.



## హాంకాంగ్ ఓపెన్‌లో..

# లక్ష్యసేన్ ముందుకు



### పివి సింధు, ధ్రువ్-తనీషా ఓటమి

న్యూఢిల్లీ: హాంకాంగ్ ఓపెన్ 2025లో లక్ష్య సేన్ ముందుకు దూసుకుపోగా, పివి సింధు, ధ్రువ్‌తనీషా ఓటమితో ముందస్తుగానే టోర్నీనుండ్బి నిష్క్రమించారు. బుధవారం జరిగిన హాంకాంగ్ ఓపెన్‌లో భారత్‌కు చెందిన లక్ష్య సేన్ 22-20, 16-21, 21-15 తేడాతో వాంగ్ త్జు వీని ఓడించి ఆర్16 కి చేరుకున్నాడు. అయితే, పివి సింధు తొలి రౌండ్‌లోనే ఘోర పరాజయంతో నిష్క్రమించింది. డెన్మార్క్‌కు చెందిన లైన్ క్రిస్టోఫర్‌సన్ చేతిలో గట్టి పోటీని ఎదుర్కొని ఓడిపోయింది. సింధు తొలి గేమ్‌ను 21-15తో కైవసం చేసుకుని, తదుపరి గంటలోపు 16-21, 19-21 తేడాతో ఓడిపోయింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కు మరింత నిరాశ ఎదురైంది, ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో తొలి మ్యాచ్‌లో తైవాన్‌కు చెందిన చెన్ చెంగ్‌కువాన్-హ్సు యా చింగ్ చేతిలో 16-21, 11-21 తేడాతో ఓడిపోయారు. ఇక క్వాలిఫయర్స్‌లో కిరణ్ జార్జ్ 21-18, 21-14 తేడాతో ఎస్. శంకర్ ముత్తుసామి సుబ్రమణియన్‌ను ఓడించి ప్రధాన డ్రాలో స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఇక తరుణ్ మన్నెపల్లి తన తొలి క్వాలిఫయర్‌లో సంచలనం సృష్టించాడు, మాజీ ప్రపంచ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్‌ను 28-26, 21-13 తేడాతో ఓడించాడు, ఆ తర్వాత మూడు గేమ్‌లలో మలేషియాకు చెందిన జస్టిన్ హో చేతిలో ఓడిపోయాడు. దీంతో శ్రీకాంత్, మన్నెపల్లి క్వాలిఫయర్స్‌లో నిష్క్రమించారు.

# ఇక ఐఫోన్17 తయారీ భారత్‌లోనే!

**ముంబయి, సెప్టెంబరు 10:** టెక్ దిగ్గజం యాపిల్ ఐఫోన్ 17 సిరీస్‌ను పూర్తిగా భారత్‌లోనే తయారు చేయాలని నిర్ణయించింది. ఈ పరిణామం కేంద్ర ప్రభుత్వ మేక్ ఇన్ ఇండియాకు ఊతమివ్వడమే ప్రీమియం పరికరాల తయారీ కేంద్రంగా భారత్‌ను నిలబెడుతుంది. భారత్‌లో ఐఫోన్ల తయారీని విస్తరించడం ద్వారా యాపిల్ అనేక ప్రయోజనాలు పొందనుంది. పూర్తిగా తయారైన ఫోన్లను దిగుమతి చేసుకుంటే విధించే 20 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీ భారం నుంచి కంపెనీ తప్పించుకోగలుగుతుంది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని తన భాగస్వాములైన ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ ద్వారా ఈ ఉత్పత్తి ప్రక్రియను చేపట్టనుంది. గ్రాంట్ థార్న్‌టన్ భరత్ సంస్థకు చెందిన నిపుణుడు క్రిషన్ అరోరా మాట్లాడుతూ భారత్‌లో ఉద్యోగ అవకాశాలు భారీగా పెరుగుతాయి. హైటెక్ తయారీ రంగంలో మన దేశ విశ్వసనీయత మరింత బలపడుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం కూడా యాపిల్‌కు కలిసివస్తోంది. ఈ పథకం కింద, భారత్‌లో తయారు చేసి విక్రయించే ఫోన్లపై 5 ఏళ్లపాటు 4 నుంచి 6 శాతం నగదు ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఈ ప్రోత్సాహకాలతో యాపిల్ కాంట్రాక్ట్ తయారీదారులు 2024-25 ఆర్థిక సంవత్సరంలో 10 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను ఎగుమతి చేశారు. 2025 ప్రథమార్థంలో ఎగుమతులు గత సంవత్సరంతో పోలిస్తే 53 శాతం పెరిగి 2.39 కోట్ల యూనిట్లకు చేరాయి. ఈ నిర్ణయం వల్ల భారతీయ వినియోగదారులకు ఐఫోన్ల ధరలు వెంటనే తగ్గే అవకాశం లేకపోవచ్చని క్రిషన్ అరోరా స్పష్టం చేశారు.

## వాణిజ్యం




# అనిల్ అంబానీపై మరో చీటింగ్‌కేసు

**ముంబయి, సెప్టెంబరు 10:** ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. ఆయనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. రూ.2,929 కోట్ల మోసం కేసులో అనిల్ అంబానీపై ఈడీ కొత్త మనీలాండరింగ్ కేసు దాఖలు చేసింది. రూ.2,929.05 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఇటీవలే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. అనిల్ అంబానీపై కేసు కూడా నమోదు చేసింది. ఈ కేసులో అంబానీకి చెందిన సంస్థలపై సీబీఐ ఇటీవలే సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. సీబీఐ దాఖలు చేసిన ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ఆధారంగా తాజాగా ఈడీ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రూ.3 వేల కోట్ల రుణ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అనిల్ అంబానీని ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే.



# సెన్సెక్స్, నిఫ్టీలకు ఐటి, ఆర్థికరంగ షేర్ల మద్దతు

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, సెప్టెంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. ఐటీ, ఫైనాన్సియల్, రియాలిటీ షేర్లు రాణించాయి. ఆటో, మీడియా స్టాక్స్ లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,504.36 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,235.42 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 81,643.88 పాయింట్ల వరకు చేరింది. చివరకు 323.83 పాయింట్ల లాభంతో 81,425.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 104.5 పాయింట్లు పెరిగి 24,973.10 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం వరకు పెరిగాయి. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ లాభాలను ఆర్జించాయి. అయితే, ఎంఅండ్ఎం, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకీ, టాటా మోటార్స్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే ఆటో ఇండెక్స్ ఒకశాతం, ఐటీ ఇండెక్స్ 2.6శాతం వృద్ధిని నమోదు చేసింది. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 2.2శాతం, రియాలిటీ ఇండెక్స్ ఒకశాతం దాకా పెరిగింది. అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ షేర్లు 16శాతం ర్యాలీ చేశాయి. అవంతి ఫీడ్స్ 15శాతం, కోస్టల్ కార్పొరేషన్ షేర్లు 20శాతం, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ 4శాతం పెరిగాయి. వెల్స్పన్ లివింగ్ 8, అరవింద్ షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 88.10గా ఉంది. ఆసియా మార్కెట్లు లాభాల్లోనే ముగిస్తే యూరోపియన్ సూచీలుకూడా లాభాల్లోనే ట్రేడ్ అయ్యాయి.

# హుండై, ఫోర్డ్ వాహనాల భారీ రీకాల్

**ముంబయి, సెప్టెంబరు 10:** ప్రముఖ ఆటోమొబైల్ కంపె నీలు హ్యుందాయ్ మోటార్, ఫోర్డ్‌సహా మరో3 సంస్థ లు భారీ రీకాల్‌ను ప్రకటించాయి. వాహనాల్లో భద్రతా పరమైన లోపాలున్నట్లు గుర్తించిన కంపెనీలు, మొత్తం 40,000కు పైగా వాహనాలను వెనక్కి పిలిపిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ రీకాల్‌లో హ్యుందాయ్, ఫోర్డ్, డీఎన్ఏ మోటార్స్, మెర్సిడెస్ బెంజ్ కొరియా, స్టెల్లాంటిస్ కొరియా (జీప్ మాతృ సంస్థ) కంపెనీలు ఉన్నాయి. ఈ ఐదు కంపెనీలకు చెందిన 16 వేర్వేరు మోడళ్లలో మొత్తం 40,380 యూనిట్లను రీకాల్ చేస్తున్నట్లు కంపెనీలు వెల్లడించాయి. యోన్‌హాప్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం, వాహనాల్లో పలు కీలకమైన సమస్యలను అధికారులు గుర్తించారు. హ్యుందాయ్ వారి పాలిసేడ్ ఎస్‌యూవీలో హుడ్ లాచ్ బలహీనంగా ఉండటం, ఫోర్డ్ ఎక్స్‌ప్లోరర్ ఎస్‌యూవీలో సీట్ బెల్ట్ బకిల్ బోల్టులలో లోపం ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

అదేవిధంగా మెర్సిడెస్ బెంజ్ జీఎల్‌సీ 300 4మ్యాటిక్ మోడల్‌లో స్టీరిం గ్ సిస్టమ్‌కు సంబంధించిన భాగాలు వదులుగా ఉండటం, జీప్ వ్రాంగ్లర్ వాహనాల్లో యాంటెన్నా కేబుల్స్‌లో సమస్యలు ఉన్నట్లు తెలిపారు. డీఎన్ఏ మోటార్స్‌కు చెందిన యూహెచ్‌ఆర్125 మోటార్‌సైకిల్‌లో సెన్సార్ లోపం ఉన్నట్లు కూడా తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో వాహనాల్లో లోపాల కారణంగా రీకాల్స్ జరగడం ఇదే మొదటిసారి కాదు. జూన్‌లో జాగ్వార్ ల్యాండ్ రోవర్, జనరల్ మోటార్స్ వంటి సంస్థలు 14,000 లకు పైగా వాహనాలను భద్రతా కారణాలతో వెనక్కి పిలిపించాయి. అంతకుముందు మే నెలలో కూడా కియా, బీఎండబ్ల్యూ, హ్యుందాయ్ కంపెనీలు 16,000 లకు పైగా వాహనాలను రీకాల్ చేయడం గమనార్హం.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.